RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

17 ఏప్రిల్ 2025 గురువారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:20 | సంచిక:272



## టోక్యోకు చేరుకున్న రేవంత్, శ్రీధర్ బాబు



హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16,తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి పెట్టబడులను ఆహ్వానించేందుకు జపాన్‌లో పర్యటిస్తున్నారు. రేవంత్ నేతృత్వంలోని తెలంగాణ ప్రతినిధుల బృందం జపాన్‌లోని టోక్యో, మౌంట్ ఫ్యూజీ, ఒసాకా, హిరోషిమా తదితర నగరాల్లో పర్యటించనుంది. ఏప్రిల్ 16 నుంచి 22 వ తేదీ వరకు ఈ పర్యటన కొనసాగుతుంది. రేవంత్ వెంట పరిశ్రమలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, స్పెషల్ సెక్రటరీ జయేశ్ రంజన్ ఉన్నారు. గతంలో దావోస్ ఆర్థిక సదస్సులో పాల్గొని రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు తెలంగాణకు పెట్టుబడులు తీసుకొచ్చారు.

తెలంగాణకు పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక సాంకేతిక రంగాల్లో సహకారం కోరడం ప్రధాన ఉద్దేశంగా రేవంత్ రెడ్డి టీం జపాన్ పర్యటనకు వెళ్లనుంది. సీఎం నేతృత్వంలోని ప్రతినిధి బృందం వారం రోజులపాటు జపాన్ లోని ప్రముఖ సంస్థల సీఈవోలు, ప్రతినిధులతో చర్చలు జరుపుతుంది. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి 'ఒసాకా వరల్డ్ ఎక్స్‌పో -2025' లో తెలంగాణ పెవిలియన్‌ను ప్రారంభిస్తారని అధికారులు తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్, ఆయన టీమ్ బుధవారం నాడు టోక్యో చేరుకుంటారు. సీఎం రేవంత్ రెడ్డి టీం బుధవారం నాడు టోక్యో చేరుకోనుంది. అక్కడ భారత రాయబారి ఆతిథ్య సమావేశంలో రేవంత్ పాల్గొనున్నారు. ఏప్రిల్ 17న ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు జపాన్ ఇంటర్నేషనల్ కోఆపరేషన్ ఏజెన్సీ, సోనీ గ్రూప్, జపాన్ ఎక్స్‌టర్నల్ ట్రేడ్ కార్పొరేషన్, జపాన్ బయో ఇండస్ట్రీ అసోసియేషన్ సంస్థల అధినేతలు, ప్రతినిధులుతో సమావేశం కానున్నారు. గురువారం సాయంత్రం సీఎం రేవంత్ తోషిబా ఫ్యాక్టరీని సందర్శిస్తారు. వారితో మాట్లాడి కంపెనీ తీరు, లాభాలు, మార్కెటింగ్ వివరాలు అడిగి తెలుసుకోనున్నారు. ఈ 18న టోక్యోలో గాంధీ విగ్రహానికి సీఎం రేవంత్‌రెడ్డి పుష్పాంజలి ఘటిస్తారు. టోక్యో గవర్నర్‌తో సమావేశం అవుతారు. అనంతరం భారత ఎంబసీ ఆధ్వర్యంలో పారిశ్రామికవేత్తలతో నిర్వహించే భేటీలో రేవంత్ రెడ్డి, టీం పాల్గొంటుంది. ప్రముఖ కంపెనీలైన టొయోటా, తోషిబా, ఐసిన్, ఎన్టీటీల సీఈవోలతో వేర్వేరుగా సమావేశం కానున్నారు. జపాన్ ఓవర్సీస్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ కార్పొ రేషన్ ప్రతినిధులతో సమావేశమై చర్చలు జరుపుతారు.జపాన్ పర్యటనలో భాగంగా సుమిదా రివర్ ఫ్రంట్‌ను రేవంత్ రెడ్డి సందర్శిస్తారు. ఏప్రిల్ 19న టోక్యో నుంచి మౌంట్ ఫుజి, అరకురయామా పార్క్‌ల సందర్శనకు వెళ్లనున్నారు. ఏప్రిల్ 20వ తేదీన కిటాక్యూషు సిటీకి వెళ్లి అక్కడి మేయర్‌తో భేటీ అయి ఎకో టౌన్ ప్రాజెక్టుపై చర్చిస్తారు. ఎన్విరాన్‌మెంట్ మ్యూజియం, మురసాకి రివర్ మ్యూజియం, ఎకో టౌన్ సెంటర్‌ను ఆయన సందర్శిస్తారు. ఏప్రిల్ 21న సీఎం రేవంత్ రెడ్డి టీం ఒసాకా చేరుకుంటుంది. యుమెషిమాలో వరల్డ్ ఎక్స్‌పోలో తెలంగాణ పెవి లియన్‌ను రేవంత్ రెడ్డి ప్రారంభించి బిజినెస్ రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొంటారని అధికారులు తెలిపారు. ఒసాకా రివర్ ఫ్రంట్‌ను సైతం సందర్శించనున్నారు. అక్కడి నుంచి ఏప్రిల్ 22న హిరోషిమా చేరుకుని పీస్ మెమోరియల్‌ను సందర్శించి గాంధీ విగ్రహానికి రేవంత్ రెడ్డి పుష్పాంజలి ఘటిస్తారు. హిరోషిమా వైస్ గవర్నర్, అసెంబ్లీ చైర్మన్, తదితర నేతలు వరుసగా భేటీలలో పాల్గొనున్నారు. హిరోషిమా జపాన్, ఇండియా చాప్టర్‌తో బిజినెస్ లంచ్‌లో తెలంగాణ ప్రతినిధుల బృందం పాల్గొంటుంది. హిరోషిమా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీతో పాటు మజ్దా మోటార్స్ ఫ్యాక్టరీని సీఎం రేవంత్ రెడ్డి సందర్శిస్తారు. జపాన్ పర్యటన ముగించుకుని ఒసాకా నుంచి భారత్‌కు బయలుదేరనున్నారు. ఏప్రిల్ 23న ఉదయం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌కు చేరుకుంటారని షెడ్యూల్ చేశారు.

## సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ నియామకం



న్యూఢిల్లీ ఏప్రిల్ 16 సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ బిఆర్ గవాయ్ నియమితులయ్యారు. ప్రస్తుత ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా పదవి కాలం మే 13వ తేదీతో ముగియనుంది. ఆయన స్థానంలో ప్రధాన న్యాయమూర్తిగా గవాయ్ పేరును సంజీవ్ ప్రతిపాదించారు. దీంతో మే 14వ తేదీన గవాయ్‌తో రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ప్రమాణ స్వీకారం చేయించనున్నారు.బిఆర్ గవాయ్ పూర్తి పేరు భూషణ్ రామకృష్ణ గవాయ్. ఆయన నవంబర్ 24, 1960లో అమ్రావతిలో జన్మించారు. మార్చి 16, 1985లో బార్‌లో చేరారు. నవంబర్ 12, 2005న ఆయన హైకోర్టులో శాశ్వత న్యాయమూర్తిగా నియమితులయ్యారు. మే 24, 2019న సుప్రీం కోర్టుకు పదోన్నతి పొందారు. ఆయన కీలక తీర్పులు ఇచ్చిన బెంచ్‌లో సభ్యులుగా ఉన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేసిన ఐదుగురు న్యాయమూర్తుల బెంచ్‌లో గవాయ్ కూడా ఒకరు. మే 14వ తేదీన ప్రధాన న్యాయమూర్తిగా పదవీ బాధ్యతలు చేపట్టనున్న గవాయ్.. నవంబర్ 24, 2025 వరకూ ఆ పదవిలో కొనసాగనున్నారు.

## గ్రీన్ ఎనర్జీ పాలసీతో రాష్ట్రానికి భారీగా పెట్టబడులు

**ఉప ముఖ్యమంత్రి భట్టి సమక్షంలో 29 వేల కోట్ల పెట్టుబడులకు ఎంవోయూ**

**రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకొస్తున్న జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు**

**2034-35 నాటికి 31 809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ అంచనాకు అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళికలు**

**2035 నాటికి 40 వేల మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా ముందుకు వెళుతున్న ప్రభుత్వం**

**కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధితో రైతులకు ఆర్థికంగా మేలు జరగాలి**

**గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తికి రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారికి ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుంది**

**౧-టీజీ రెడ్కోతో జరిగిన ఎంఓయు కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క వెల్లడి**

వార్తా 2 లో






**అంబర్‌పేట్ ప్రజాబలం ప్రతినిధి:** సికింద్రాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు అనిల్‌కూమార్ యాదవ్ ఆధ్వర్యంలో సోనియాగాంధీ రాహుల్ గాంధీ లను ఈడీ వేదించాడానికి వ్యతిరేఖంగా ధర్నా కార్యక్రమం నిర్వహిండం జరిగినది. ఈ కార్యక్రమంలో తెలంగాణా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్‌కూమార్ గౌడ్ సికింద్రాబాద్ మాజీ ఎంపీ అంజన్‌కూమార్ యాదవ్ ఖైరతాబాద్ జిల్లా ఉపాధ్యాక్షులు ఎస్.ధన్‌రాజ్ తదితరులు పాల్గోన్నారు.

## కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే

### అక్కడే జైలు కట్టి అందులోనే వేస్తాం: సుప్రీంకోర్టు ధ్వజం



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** కంచ గచ్చిబౌలి భూముల అంశంపై సుప్రీంకోర్టులో కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎదురుదెబ్బ తగిలింది. చెట్ల నరికివేతపై రేవంత్ సర్కార్‌పై సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్లు కొట్టేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి నిలదీశారు. సీఎస్‌ను కాపాడాలని అనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక సిద్ధం చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటి వరకు స్టేటస్ కోను విధించారు.కంచ గచ్చిబౌలి భూముల అంశంపై జస్టిస్ బీఆర్ గవాయి నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా చెట్లు కొట్టివేసే ముందు అనుమతులు తీసుకున్నారో లేదో స్పష్టంగా చెప్పాలని జస్టిస్ బీఆర్ గవాయి ప్రశ్నించారు. దీనికి ప్రభుత్వ తరఫున లాయర్ స్పందిస్తూ జామాయిల్ తరహా చెట్లు, పొదలను అనుమతి తీసుకునే తొలగించామని తెలిపారు. అందుకు చెట్ల నరికివేతపై సమర్థించుకోవద్దని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. 1996లో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం అనుమతులు తీసుకున్నారో లేదో చెప్పాలన్నారు. వారంతపు సెలవుల్లో మూడు రోజుల్లో చెట్లు కొట్టాల్సిన తొందర ఎందుకొచ్చిందని ప్రశ్నించారు. మీరు చెట్లు కొట్టడం వల్ల అక్కడ జంతువుల మీద కుక్కలు దాడి చేస్తున్నాయని.. ఆ వీడియోలను చూసి ఆందోళనకు గురయ్యామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో రాజీపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. అవసరమైతే 2400 ఎకరాల్లో ఒక్క చెట్టు కూడా కొట్టకుండా ఆదేశాలివ్వాల్సి వస్తుందని తెలిపారు. సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరిస్తే ఊరుకోమని జస్టిస్ గవాయి హెచ్చరించారు. భూముల మార్టిగేజ్‌తో తమకు సంబంధం లేదని.. చెట్ల నరికివేత గురించే తాము మాట్లాడుతున్నామని చెప్పారు. కంచ గచ్చిబౌలిలో అడవులు లేవని వాదిస్తే.. అదే ప్రాంతంలో జైలు కట్టి అందులోనే అధికారులను పెట్టాల్సి ఉంటుందని జస్టిస్ బీఆర్ గవాయి ఆగ్రహం వ్యక్తం చేశారు. చెట్లు కొట్టేసే ముందు అనుమతి ఉందా లేదా అన్నదే ముఖ్యమని తెలిపారు. అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసినందుకు సీఎస్ సహా అధికారులు జైలుకు వెళ్లాల్సి ఉంటుందని హెచ్చరించారు. సీఎస్‌ను కాపాడాలనుకుంటే.. వంద ఎకరాలను ఎలా పునరుద్ధిస్తారో చెప్పాలన్నారు. పునరుద్ధరణ ఎలా చేస్తారు? ఎంతకాలంలో చేస్తారు? జంతు జాలాన్ని ఎలా సంరక్షిస్తారో స్పష్టంగా చెప్పాలని ఆదేశించారు. దీనిపై నాలుగు వారాల్లో ప్రణాళిక ఫైల్ చేయాలని మధ్యంతర ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి విచారణను మే 15వ తేదీకి వాయిదా వేశారు. అప్పటివరకు స్టేటస్ కో విధించారు.

## ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం చేసిన దాసోజు శ్రవణ్ కుమార్



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి** హైదరాబాద్ ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత డా. దాసోజు శ్రవణ్ కుమార్ బుధవారం ఇవాళ ప్రమాణ స్వీకారం చేశారు. అసెంబ్లీ ప్రాంగణంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ఆయనతో ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమానికి మండలి ప్రతిపక్ష నేత మధుసూదనా చారి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, మహమూద్ అలీ, పద్మారావు గౌడ్, మల్లారెడ్డి మరియు తదితర బీఆర్ఎస్ నాయకులు హాజరయ్యారు.

# ప్రజాబలం

# దొంగల ముఠా అరెస్ట్...

17 ఏప్రిల్ 2025 గురువారం

## ఆ రెండు పార్టీల్లో నాయకత్వ సంక్షోభం

డొనాల్డ్ ట్రంప్ తన సుంకాలను ప్రకటించినప్పటి నుండి ప్రపంచం గందరగోళ పరిస్థితులు ఎదుర్కొంటోంది. భయంకరమైన అనిశ్చితిలో మునిగిపోయింది.మెక్సికో వంటి చిన్నదేశాలు సైతం ట్రంప్ ధోరణులను ఎండగడుతూ ఎదురు దాడులకు దిగుతున్నారు. కానీ, ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా చెప్పుకునే భారత దేశ నాయకులు మాత్రం నిస్తేజంగా కనిపిస్తున్నారు. తమ రాజకీయ మనుగడ కోసం దగ్గరిదారులు వెతుకుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గత వారం తన నియోజక వర్గాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఎక్కువగా ఆధ్యాత్మిక పోస్టులను సోషల్ మీడియాలో చేశారు. మహావీర్ జయంతి నాడు, 'భగవాన్ మహావీర్ ఆదర్శాలు నాతో సహా లెక్కలేనన్ని మందికి ఎంతో స్ఫూర్తినిచ్చాయి' అని పోస్ట్ చేశారు. వారణాసి నుండి, ప్రధానమంత్రి హనుమంతుడి జన్మదినం నాడు సంకట్ మోచన్ మందిరాన్ని సందర్శించగలిగినందుకు సంతోషం వ్యక్తం చేస్తూ విశ్వనాథుని ఆశీర్వాదాలు తన నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేయడానికి తనను ఎలా ప్రేరేపించాయో చెప్పారు. కొత్త వక్ఫ్ చట్టం, ప్రభుత్వం సాధించిన విజయాలు వంటి అంతర్గత అంశాలపై కొన్ని రాజకీయ అంశాలను కూడా ప్రస్తావించినా ప్రపంచాన్ని ఆర్థిక గందరగోళానికి నెట్టివేస్తున్న తన 'మిత్రుడు' ట్రంప్ గురించి ఒక్క మాట కూడా మాట్లాడలేకపోతున్నారు. ట్రంప్ సుంకాల ప్రభావం గురించి ప్రతిపక్షాలు కోరినా పార్లమెంట్‌లో చర్చకు ప్రభుత్వం సాహసించలేదు. ఈ గందరగోళం నుండి భారతదేశ ప్రజలకు తగు రక్షణ కల్పిస్తానని ఒక్కసారి కూడా భరోసా ఇచ్చే ప్రయత్నం చేయలేదు. మరోవంక, ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ అహ్మదాబాద్‌లో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ 84వ సమావేశంలో పాల్గొంటూ సుదీర్ఘమైన, ఉద్వేగభరితమైన ప్రసంగం చేశారు గాని అందులో కూడా ఈ సుంకాల గురించి ప్రస్తావించలేదు. కులజనాభా గణన, 50 శాతం పరిమితికి మించి దిగువ కులాలకు రిజర్వేషన్లు, దళితులు, ఒబిసిలు, గిరిజనులు నరేంద్ర మోడీ ఆశ్రిత పెట్టుబడిదారీ విధానం కారణంగా ఆర్థికంగా ఎదగలేకపోవడం వంటి అంశాలకు పరిమితమయ్యారు. సుంకాలను ప్రస్తావించినా ట్రంప్ తన స్నేహితుడు మోడీని ఎలా నిరాశపరిచాడో ఎగతాళి చేయడానికి పరిమితమయ్యారు. తన సమక్షంలోనే డొనాల్డ్ ట్రంప్ సుంకాలను పెంచే తన ప్రణాళికల గురించి చెబుతున్నా ప్రధాని నిశ్శబ్దంగా కుర్చున్నారంటూ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో అటు బిజెపిలో మోడ, ఇటు కాంగ్రెస్‌లో రాహుల్ గాంధీ నాయకత్వాల పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. మరో నాయకత్వం వైపు ఆయా పార్టీ శ్రేణులు చూస్తున్నారు. దానితో వారిద్దరూ దేశం ఎదుర్కొంటున్న కీలక సమస్యల పట్ల దృష్టి సారించే పరిస్థితులలో లేరని చెప్పవచ్చు. అంతకు ముందే ప్రధాని మోడీ నాగ్‌పూర్ పర్యటన సందర్భంగా ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లి, ఆ సంస్థ నాయకత్వంతో ఏర్పడిన అగాధాన్ని పూడ్చుకునే ప్రయత్నం చేశారనే వార్తలు వచ్చాయి. గత ఏడాది లోక్‌సభ ఎన్నికల సందర్భంగా బిజెపి సంస్థాగతంగా బలం పుంజుకుందని, గతంలో మాదిరిగా తమకు ఆర్ఎస్ఎస్ అండదండలు అవసరం లేదని, తమ వ్యవహారాలను తామే చూసుకోగలమని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా ఒక ఇంటర్వ్యూలో పేర్కొనడం సంఘ్‌పరివార్‌లో కలకలం రేపింది. దాని ప్రభావంతోనే 400 సీట్లతో గెలుస్తామని 'మోడీ గ్యారంటీ'గా చెప్పుకొంటూ ఎంతగా ప్రచారం చేసుకున్నా, 240 సీట్లకు పరిమితం కావాల్సి వచ్చింది. ప్రభుత్వం ఏర్పాటుకు టిడిపి, జెడి(యు) వంటి పక్షాలపై ఆధార పడాల్సివచ్చింది. ఇక మోడీ సారథ్యంలో బిజెపికి భవిష్యత్ లేదనే అభిప్రాయాలు బలం పుంజుకొని వస్తున్నాయి. ఆ తర్వాత జరిగిన హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో అసంభవం అనుకున్న విజయాలను బిజెపి సాధించడం వెనుక ఆర్ఎస్ఎస్ కార్యకర్తల వ్యూహాత్మక పనితీరే కారణం అని స్పష్టం కావడంతో ఇప్పుడు తమ భవిష్యత్ గురించి బిజెపి నేతలు ఆ సంస్థ వైపు చూడటం ప్రారంభించారు. గతంలో ప్రధాన మంత్రిగా పలు సందర్భాలలో నాగ్‌పూర్ సందర్శించిన మోడీ ఏనాడూ ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం సందర్శించే ప్రయత్నం చేయలేదు. అందుకనే 12 ఏళ్ళ తర్వాత ఇపుడు సందర్శించడం, ఈ సందర్భంగా తమ పరిపాలన తీరుపై పలు ప్రశ్నలను ఎదుర్కోవాల్సి రావడంతో ఆత్మరక్షణలో పడినట్లు కనిపిస్తున్నది. కొన్ని అంశాలపై గతంలో సైతం ఆర్ఎస్ఎస్- బిజెపిల మధ్య అంతరాలు ఏర్పడినప్పటికీ వాజపేయి హయాంలో పరస్పరం చర్చల ద్వారా అపరిష్కరించుకొనే వారు. నాటి ఆర్ఎస్ఎస్ అధినేత సుదర్శన్ నేరుగా వాజపేయిని కలిసి పరిష్కారం కనుగొనేవారు. ఏనాడూ సుదర్శన్ సూచనలను వాజపేయి పక్కనపెట్టిన ఉదంతాలు లేవు. వాజపేయి తన మంత్రివర్గంలో జస్వంత్ సింగ్‌ను ఆర్థిక మంత్రిగా తీసుకోవాలని రాష్ట్రపతి భవన్ మంత్రుల జాబితాను పంపిన అనంతరం సుదర్శన్ కలిసి ఎన్నికల్లో ఓటమి చెందిన వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటే తప్పుడు సంకేతాలు వెడతాయని వారిస్తే, వంటనే ఆ పేరు మార్చారు. కానీ మోడీ తన మొదటి మంత్రివర్గంలో ఎన్నికల్లో ఓటమి చెందిన అరుణ్ జైట్లీ వంటి వారిని ఏకపక్షంగా తీసుకున్నారు. గత 11 ఏళ్ళల్లో ఏనాడూ వ్యక్తిగతంగా ఆర్ఎస్ఎస్ అధినేత డా. మోహన్ భగవత్‌తో కలిసి విధానపర అంశాలపై మోడీ సమాలోచనలు జరిపిన ఉదంతాలు లేవు. అందుకనే నేడు తమ మధ్య అగాధం ఏర్పడినట్లు గ్రహించినట్లు కనిపిస్తున్నది. దేశంలో అన్నిరాజకీయ పార్టీలు కుటుంబ పార్టీలుగా మారాయని భావిస్తున్న సమయంలో ఏకైక ప్రజాస్వామ్య పార్టీగా భావిస్తున్న బిజెపిలో సంస్థాగత ఎన్నికలలో ఏర్పడిన ప్రతిష్టంభన ఈ సందర్భంగా మోడీ నాయకత్వంపై నీలినీడలు ప్రసరింపచేస్తున్నాయి. బిజెపి అధ్యక్ష పదవి కాలపరిమితి మూడేళ్లు మాత్రమే. కానీ గత 11 ఏళ్ళల్లో ఇద్దరు మాత్రమే అధ్యక్షులుగా ఉన్నారు. ప్రస్తుత అధ్యక్షుడి కాలపరిమితి గత ఏడాది ప్రారంభంలోనే పూర్తయినా కొత్త అధ్యక్షుడిని ఎన్నుకొనే సాహసం చేయలేక పోతున్నారు. 75 సంవత్సరాలకు పదవులను త్యజించాలనే వరవడిని ఏర్పాటు చేసిన మోడీ ఇప్పుడు తానే ఆ పరిస్థితి ఎదుర్కోవాల్సి రావడం ఈ ప్రతిష్టంభనకు మూల కారణంగా కనిపిస్తోంది. కొత్త ప్రధాని విషయం తేలితే గాని, కొత్త అధ్యక్షుడి విషయం తేలదని చెబుతున్నారు. గతంలో బిజెపిలో సంస్థాగత కార్యక్రమాలు నియమబద్ధంగా జరుగుతూ ఉండెడివి. ప్రతి ఏడాది రెండు సార్లు జాతీయ మండలి, మరో రెండు సార్లు జాతీయ కార్యవర్గ సమావేశాలు జరుగుతూ ఉండెడివి. కానీ ఇప్పుడు మొక్కుబడిగా మాత్రమే జరుగుతున్నాయి. 2024 లోక్‌సభ ఎన్నికల అనంతరం ఇప్పటివరకు బిజెపి పార్లమెంటరీ సమావేశం జరగకపోవడం గమనార్హం. సభ నాయకుడిని ఓ పార్టీ ఎంపిలు ఎన్నుకొని, ప్రభుత్వం ఏర్పాటుకు ఇతర పార్టీల మద్దతు తీసుకోవడం ప్రజాస్వామ్యంలో ఆనవాయితీ. కానీ మొదటిసారిగా, గత ఏడాది మోడీని ఎన్నికల అనంతరం తమ నాయకుడిగా బిజెపి ఎంపిలు కాకుండా ఎన్‌డిఎ ఎంపిలు ఉమ్మడిగా ఎన్నుకున్నారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ప్రతి బుధవారం జరిగే బిజెపి ఎంపిల సమావేశానికి బదులుగా ఇప్పుడు ఎన్‌డిఎ ఎంపిల సమావేశాలు జరుగుతున్నాయి. బిజెపి ఎంపిల సమావేశాలు జరిపితే ప్రభుత్వ విధానాలపై ప్రశ్నలు కురిపించేందుకు సిద్ధంగా కొందరు పార్టీ ఎంపిలు ఉన్నారనే భయంతోనే ఈ విధంగా చేస్తున్నారనే ప్రచారం జరుగుతోంది.మోడీ బలమైన నాయకుడిగా అంతర్జాతీయంగా ప్రచారం పొందారు. రాజకీయంగా ఆయన ప్రభుత్వానికి అడ్డు అంటూ లేదు. అయినప్పటికీ కీలకమైన సమస్యలపై ఈ ప్రభుత్వం చురుకుగా వ్యవహరించడం లేదనే విమర్శలు చెలరేగుతున్నాయి. మణిపూర్‌లో రెండేళ్లుగా రావణకాష్ఠంగా చెలరేగుతున్న హింసాయుత సంఘటనల విషయంలో, ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్‌లో మొత్తం పాలనా యంత్రాంగం కేంద్రం కనుసన్నలలో నడుస్తున్నా దాదాపు ప్రతిరోజూ ఉగ్రవాదులతో కాల్పులు జరుగుతూ ఉండటం, ఎప్పుడో సమాధి అయినా ఖలిస్థాన్ తీవ్రవాదం తిరిగి పడగ విప్పడం, ఉత్తరాదిన రైతులలో అసంతృప్తి కొనసాగుతూ ఉండడం.. సమస్యల పరిష్కారంలో ఈ ప్రభుత్వ సామర్థ్యంపై ప్రశ్నలను తలెత్తే విధంగా చేస్తున్నది. మరోవంక, కాంగ్రెస్‌లో బాధ్యత లేకుండా పెత్తనం చెలాయింప చూస్తే రాహుల్ గాంధీ నాయకత్వం పట్ల విశ్వాసం సన్నగిల్లుతుంది. హర్యానా, మహారాష్ట్ర, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పరాజయానికి బిజెపి అనుసరించిన ఎత్తుగడల ప్రభావం ఒక కారణమైతే, రాహుల్ బృందం అనుసరించిన అసమర్థ విధానాలు మరో కారణంగా ఆ పార్టీ నేతలు గుర్తిస్తున్నారు.

### సదాశివపేట, సిసియస్ పోలీసుల సంయుక్త ఆపరేషన్లో 11-కేసులు గుర్తింపు,దొంగతనానికి గురైన సుమారు 2.2 లక్షల విలువగల 778 కిలోల అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ స్వాధీనం. నేరానికి ఉపయోగించిన ట్రాలీ ఆటో సీజ్, పోలీసుల అదుపులో 9-మంది నేరస్తులను, 9-సెల్ ఫోన్లు స్వాధీనం.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/జిల్లాలో గత కొన్ని రోజులుగా కొత్తగా నిర్మించబడుతున్న వెంచర్లలో అల్యూమినియం ఎలక్ట్రిక్ వైర్ దొంగతనానికి పాల్పడుతున్న ముటపై సంగారెడ్డి జిల్లా పోలీసుల అరెస్టు చేశారు, జిల్లా పోలీసు కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కే.సంతోష్ కుమార్, వృత్తి: డాక్టర్,నివాసము: కూకట్ పల్లి, హైదరాబాద్ పిర్యాదు మేరకు అంకెనపల్లి గ్రామంలో ఉన్న వెంచర్ లో గల ఎలక్ట్రికల్ పోల్స్ కలిగిఉన్న సుమారు 6000 మీటర్ ఎలక్ట్రికల్ వైర్లను ఎవరో గుర్తు తెలియని దొంగలు దొంగతనం చేసినారని ఫిర్యాదు చేయగా సదాశివపేట పోలీస్ స్టేషన్ నందు క్రైమ్ నెంబర్ 171/20205 సెక్షన్ 303(2)నమోదు చేయడం జరిగింది.ఇదేవిధంగా సదాశివపేట మండలంలోని నందికంది మరియు ఆత్మకూర్ గ్రామ శివారులో గల వెంచర్ల నుండి అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ దొంగతనం చేయబడిందని ఫిర్యాదులు రాగా సదాశివపేట పోలీసులు దర్యాప్తు చేపట్టారు,నేరస్తులందరూ ఒరిస్సా, బీహార్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు చెందినవారు గత కొన్ని సంవత్సరాలుగా సుభాష్ నగర్, జీడిమెట్ల, హైదరాబాద్ లో స్థిరపడ్డారు. వీరికి మద్యం సేవించడం, గంజాయి తాగడం, వంటి చెడు అలవాట్లు ఉన్నాయి, ఇతర జల్సలకు అలవాటుపడి, పని చేయగా వస్తున్న డబ్బులు వారి జల్సాలకు సరిపోనందున ఏదైనా దొంగతనం చేసి, తప్పుడు మార్గంలో అధిక డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్నారు.అందుకు ఒరిస్సాకు చెందిన హరి! ఇంతకుముందు రెండుసార్లు ఉత్తర్ ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన గ్యాంగ్ తో కలిసి కరెంటు సప్లై లేని వెంచర్లలో స్తంభాలకు ఉన్న అల్యూమినియం ఎలక్ట్రిక్ వైర్ దొంగతనం చేసి స్క్రాప్ షాపులో అమ్మగా చాలా డబ్బులు వచ్చాయని, అదేవిధంగా హైదరాబాద్ సమీప ప్రాంతాలలో చాలా వెంచర్లు ఉన్నాయని, ఇక్కడ ఎవరు సెక్యూరిటీ కూడా ఉండరు మనం ఒక గ్యాంగ్ గా ఏర్పడి, రాత్రి సమయాలలో నా దగ్గర ఉన్న ట్రాలీ ఆటో లో వెళ్ళి వెంచర్ల నుండి అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ దొంగతనం చేసి,అమ్మగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేసుకుందాం అని చెప్పగా పై నేరస్తులు దానికి అంగీకరించి, పైన తెలిపిన నేరాలకు పాల్పడినారు.జిల్లా ఎస్పీ ఇట్టి నేరస్తులను పట్టుకోవడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసినారు. ఎస్పీ గారి ఆదేశాల మేరకు సదాశివపేట్ మరియు సిసిఎస్ పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి టెక్నికల్ సాక్షాదారాల సహాయంతో నేరస్తులను గుర్తించి, ఈ రోజు తేది: 16.04.2025 నాడు తెల్లవారుజామున మద్దిపాడు చౌరస్తాలో నేరస్థులను పట్టుకొని, దొంగతనానికి గురైన సుమారు రూ:2.2 లక్షల విలువ గల 778 కిలోల అల్యూమినియం ఎలక్ట్రికల్ వైర్ ను, నేరానికి వినియోగించిన ట్రాలీ ఆటో మరియు వైర్ కట్ చేయడానికి ఉపయోగించిన కట్టర్స్ లను నేరస్తుల నుండి స్వాధీన పరుచుకోవడం జరిగింది. మిగతా నేరస్తులను త్వరలో అరెస్ట్ చేసి, రిమాండ్ కు పంపడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ కేసును ఛేదించడంలో చాకచక్యంగా వ్యవహరించిన సంగారెడ్డి డియస్పీ సత్తయ్య గౌడ్, సదాశివపేట ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సిసిఎస్ ఇన్స్పెక్టర్-1 వి.శివకుమార్ ఇన్స్పెక్టర్, సిసిఎస్ ఇన్స్పెక్టర్%-%2 పి. రాము నాయుడు, కె. శ్రీకాంత్ ఎస్ఐ, సిసిఎస్ సంగారెడ్డి, యం. నగేష్ ఇన్వెస్టిగేషన్ అధికారి, ఎస్ఐ సదాశివపేట, భారత్ కుమార్ రెడ్డి, ఎస్ఐ కొండాపూర్, రామకృష్ణ,, కానిస్టేబుల్ గణపతి రావు, వెంకటేశం, అమానుల్లా, మల్లేష్ పిసి, శివకుమార్ హెచ్ జి, సిద్దార్థ్ పిసి, భాస్కర్,బి రమేష్ , వీరేశం మరియు సిసిఎస్ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రెక్య, కానిస్టేబుళ్లు మతిన్, శశి, అన్వర్, సలీం,ప్రశాంత్, ఉదయ్ కిరణ్, మోహన్, సతీష్, ఆసిఫ్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.

## నిర్మల్ జిల్లాలో పలు రెస్టారెంట్లు, కన్ఫెక్షనరీ డ్రై ఫ్రూట్స్, మిఠాయి తయారీ కేంద్రాలపై రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక దాడులు.





**ప్రజాబలం ప్రతినిధి నిర్మల్ జిల్లా..** బుధవారం నిర్మల్ జిల్లా కేంద్రంలోని పలు రెస్టారెంట్లు, తినుబండారాల తయారీ కేంద్రాలు, మిఠాయిల డ్రై ఫ్రూట్స్ దుకాణాలలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్కోర్స్ బృందం ఆకస్మిక సోదాలు నిర్వహించింది.ఈ ఫుడ్ సేఫ్టీ సోదాల్లో భాగంగా పట్టణంలోని మయూరి హొటల్, బంధన్ స్వీట్ షాప్, దత్తాత్రేయనగర్ లోని డ్రై ఫ్రూట్ హౌస్, ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. తనిఖీలు నిర్వహించిన రెస్టారెంట్లలో వంట గది,రిఫ్రిజిరేటర్ లు పూర్తిగా అపరిశుభ్రంగా ఉండడం జరిగిందని ఫుడ్ సేఫ్టీ అధికారులు తెలిపారు.సుమారు పదివేల రూపాయల విలువ కలిగిన నిలువ చేసిన కుళ్ళిన మాంసపు ఉత్పత్తులను, హానికర, ప్రమాదకరమైన రంగులను కలిపిన చికెన్,కాలం చెల్లిన సాస్,లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన పన్నీర్, పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో నిల్వ ఉంచిన కూరగాయలను గుర్తించామన్నారు. పట్టణంలోని ఐఎఫ్ సి రెస్టారెంట్ నందు స్టోర్ రూమ్ లో పూర్తిగా అపరిశుభ్ర వాతావరణంలో ఎలుకల విసర్జితాలతో కూడిన సుమారు 5000 రూపాయల విలువగల ముడి సరుకులను గుర్తించి హొటల్ యాజమాన్యంపై తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేసినట్లు తెలిపారు.ఆ వస్తువులను ధ్వంసం చేసి,ఎఫ్ఎస్ఎస్ చట్టం 2006 ను పాటించనందుకు నోటీసులను జారీ చేశామన్నారు. దత్తాత్రేయనగర్ లో గల డ్రై ఫ్రూట్ హౌస్ లో తనిఖీ చేయగా నిర్వాహకులు ఎటువంటి పరిశుభ్రత ప్రమాణాలు,వ్యక్తిగత పరిశుభ్రత పాటించకపోవడం, అధిక మోతాదులో రంగులు కలిపినటువంటి ఆహార పదార్థాలను,

లేబుల్ డిఫెక్ట్స్ కలిగిన రెడీ టు ఈట్ సేవరిస్ అయినటువంటి కార మురుకులు పచ్చి బటాని ఇతర అనుమానిత ఆహార పదార్థాల శాంపిళ్లను పరీక్ష నిమిత్తం హైదరాబాదులో గల ల్యాబ్ కు పంపించడం జరిగిందన్నారు.ప్రజల ప్రాణాలకు నష్టం కలిగించే విధంగా హానికర ఆహార పదార్థాలను విక్రయించవద్దని, నాణ్యతా ప్రమాణాలను పాటించని వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు.

ఈ ఆహార నాణ్యత తనిఖీల్లో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ టాస్క్ ఫోర్స్ టీం హెడ్, జోనల్ అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ వి.జ్యోతిర్మయి,టాస్క్ ఫోర్స్ ఫుడ్ ఇన్స్పెక్టర్స్ రోహిత్ రెడ్డి,స్వాతి, శ్రీషిక,జగన్నాధం, తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ ఎనర్జీ పాలసీతో రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు

ప్రజా ప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ న్యూ ఎనర్జీ పాలసీకి ఆకర్షితులై జాతీయ, అంతర్జాతీయ కంపెనీలు రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వస్తున్నాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్, రాజేందర్ నగర్ లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ రూరల్ డెవలప్మెంట్ సంస్థలో గౌరవ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు సమక్షంలో 29 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి %+ =జుణజూ% తో ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, జిపిఆర్ఎస్ ఆర్య ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ప్రతినిధులు ఎంవోయూ చేసుకున్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట్లాడారు.న్యూ ఎనర్జీ పాలసీ తీసుకురావడం వల్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులు దావోస్ వెళ్ళినప్పుడు సన్ పెట్రో కంపెనీ 3400 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్తు ఉత్పత్తి చేయడానికి 20వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయు చేసుకున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అదే విధంగా మెగా కంపెనీ 1500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ విద్యుత్ ఉత్పత్తి చేయడానికి 7500 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చిందన్నారు. ఈ రెండు కంపెనీలు డిపిఆర్ తయారు చేసే పనిలో ఉన్నాయని తెలిపారు. మరి కొద్ది రోజుల్లోనే ఈ రెండు కంపెనీలకు చెందిన కొత్త ప్రాజెక్టులు రాష్ట్రంలో మొదలవుతాయని చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ వల్ల రాష్ట్రంలో 27 వేల కోట్ల పెట్టుబడులతో 5600 మెగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందుకొచ్చి ఈరోజు రాష్ట్ర ప్రభుత్వంతో ఎం ఓ యు చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం రాష్ట్రంలో వస్తున్న పెట్టుబడులతో రాష్ట్ర ప్రజల విద్యుత్ అవసరాలు అధిగమించడానికి త్వరితగతిన ముందుకెళ్లే అవకాశం ఉందన్నారు. 2023 సంవత్సరంలో 15,623 మెగావాట్ల గరిష్ట పిక్ డిమాండ్ రాగా, ఈ సంవత్సరం మార్చి 20న 17,162 మెగావాట్ల గరిష్ఠ పీక్ డిమాండ్ చేరుకున్నప్పటికీ పకడ్బందీ వ్యూహంతో ఎలాంటి ఇంట్రప్షన్ లేకుండా నాణ్యమైన విద్యుత్తును వినియోగదారులకు సరఫరా చేశామని చెప్పారు. హైదరాబాద్ మహానగరం రోజు రోజుకి అభివృద్ధి చెందడంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా చేపడుతున్న రీజినల్ రింగ్ రోడ్, మూసి పునర్జీవం, ఫ్యూచర్ సిటీ ఇలా అనేక రకాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని భవిష్యత్తులో విద్యుత్ అవసరాలు పెరుగుతాయని కొన్ని సంస్థలు అధ్యయనం చేసి కేంద్రానికి పంపిన నివేదికల ఆధారంగా 2029-30 నాటికి 24,215 మెగావాట్ల గరిష్ట డిమాండ్, 2034- 35 నాటికి 31 809 మెగావాట్ల గరిష్ట డిమాండ్ పెరుగుతుందని అంచనా వేసుకొని దీనికి అనుగుణంగా విద్యుత్ ఉత్పత్తికి, క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీకి ప్రణాళికలు తయారు చేసుకొని ప్రభుత్వం ముందుకెళ్తున్నదని వివరించారు

2030 నాటికి 20వేల మెగావాట్లు, 2035 నాటికి మరో 20వేల మెగావాట్లు మొత్తం 40 వేల మెగావాట్లు గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసుకొని యాక్షన్ ప్లాన్ తో ముందుకుపోతున్నదని వివరించారు.రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన న్యూ ఎనర్జీ పాలసీ పెట్టుబడులను ఆకర్షించే విధంగా ఉండటంతో చాలామంది రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టి గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేయడానికి ముందుకు వస్తున్నారని వెల్లడించారు.టీజీ రెడ్కో తో ఎంఓయూ చేసుకున్న ఎకోరేస్ ఎనర్జీ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు యాక్షన్ ప్లాన్ రూపొందించుకొని, క్యాలెండర్ ఫిక్స్ చేసుకొని నిర్దిష్ట గడువులోగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తిని అందుబాటులోకి తీసుకురావాలని, ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని వెల్లడించారు. 15 జిల్లాల్లో కంప్రెస్డ్ బయో-గ్యాస్ ప్రాజెక్టుల అభివృద్ధి కోసం ౧+ =జుణజూ తో 2 వేల కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టడానికి ఎంఓయూ చేసుకున్నజిపిఆర్ఎస్ ఆర్య ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందుకు రావడం పట్ల అభినందించారు. రాష్ట్రంలో అత్యధికంగా వరి సాగు అవుతున్న నేపథ్యంలో వరి గడ్డితో తయారు చేసే కంప్రెస్డ్ బయోగ్యాస్ వల్ల రైతులకు ఆర్థికంగా ఉపయోగం జరుగాలన్నారు.

# పడకేసిన పారిశుద్ధ్యం

## ఎక్కడి చెత్త అక్కడే, చెత్తపై చిత్తశుద్ధి ఏది.?



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ 16 (ప్రజాబలం ప్రతినిధి)పట్టణంలో పారిశుద్ధ్యం పడకేసింది.

ఎక్కడి చెత్త అక్కడే అన్న చందంగా మారింది. పూడిక నిండిన మురికి కాలువలతో దుర్గంధం వెదజల్లు తోంది. అధికారుల నిర్లక్ష్యం ప్రజలకు ప్రాణసంకటంగా మారింది.స్వచ్ఛ సర్వేక్షణ్ లో జాతీయ స్థాయి గుర్తింపు తెచ్చుకున్న సిరిసిల్ల మున్సిపాల్టీలో పారిశుద్ధ్యం అస్తవ్యస్తంగా మారింది. ప్రధాన రహదారులను పట్టించుకునుడే తప్ప మారుమూల వార్డులపై శ్రద్ధ పెట్టడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.పాలకవర్గం గడువు ముగిసి, ప్రత్యేక అధికారి పాలనలో పారిశుద్ధ్యం పడకేయడం పట్ల ప్రజలు, మండి పడుతున్నారు. మోర్లలో పూడిక పేరుకు పోయి మురికి నీరు రోడ్లపైన ప్రవహించినా సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఫోన్ చేసి పలు మార్లు ఫిర్యాదులు చేస్తే తప్ప సిబ్బంది రారంటూ ఆయా వార్డుల్లోని ప్రజలు ప్రజాబలంతో ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక క్షేత్రంలోని పాతబస్టాండ్, సుందరయ్యనగర్, వెంకంపేట, పద్మనగర్, బివైనగర్, కొత్తబస్టాండ్, చేపలమార్కెట్, గాంధీనగర్, నెహ్రూనగర్లతో పాటు పలు వార్డుల్లో చెత్త రోడ్లపైన కనిపిస్తోంది. ఇక మోర్ల సంగతి చెప్పనక్కర్లేదు. వారం పదిరోజులైనా సిబ్బంది శుభ్రం చేయరంటూ వార్డుల ప్రజలు మున్సిపాల్టీ అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.దోమల బెడద.. అనారోగ్యాలకు గురవుతున్న ప్రజలు పారిశుద్ధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు ఇచ్చిన అధికారులు బేఖాతర్ చేస్తున్నారు. ఇటీవల మార్నింగ్ వాక్ చేసిన కలెక్టర్ రోడ్లపై, బతుకమ్మఘాట్, కొత్తచెరువు, ప్రాంతాలలో పర్యటించి చెత్తను వెంట వెంట తొలగించాలంటూ అధికారులను ఆదేశించారు. అయినప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి.. కాగా సంజీవయ్యనగర్ వార్డులోని మురికి కాలువలు వెంట వెంట శుభ్రం చేయక పోవడం వల్ల మురికి నీరు రోడ్లపైన పారుతోంది. తీవ్ర దుర్గంధం వెదజల్లే నీటిలోనుంచే ప్రజలు నడిచి వెళ్లాల్సిన దుస్థితి. చెత్త చెదారం తొలగించక పోవడం, మురికి కాలువలు శుభ్రం చేయనందున దోమలు వ్యాప్తి చెంది ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు. చెత్తపై చిత్తశుద్ధి లేని అధికారులు దోమల నివారణకు ఏమాత్రం చర్యలు తీసుకోవడం లేదన్న విమర్శలు వ్యక్త మవుతున్నాయి. కనీసం వారానికోసారైనా దోమలను నివారించేందుకు పాగింగ్ చేయడం లేదు. గతంలో దోమల నివారణకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మురికి గుంతలు, కాలువల్లో గంబూషియా చేపలను వదిలేవారు. కిరోసిన్ బాల్స్ వేసే వారు. ప్రస్థుతం అలాంటి చర్యలేవి తీసుకోవడం లేదు. దీంతో దోమలు విపరీతంగా పెరిగి ప్రజలు మలేరియా, డెంగ్యూ జ్వరాలు వచ్చే ప్రమాదం ఉన్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

### ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నాం మున్సిపల్ కమిషనర్‌బీ సమ్మయ్య

పట్టణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం సిబ్బందితో ఎప్పటికప్పుడు చెత్తను తరలించడంలో చర్యలు తీసుకుంటున్నాం ప్రజలు కూడా సహకరించాలి రోడ్ల పైన మురికి8 కాల్వలలో చెత్తను వేయకుండా ఇంటి ముందుకు వచ్చిన చెత్త ట్రాక్టర్ సిబ్బందికి చెత్తను ఇచ్చి సహకరించగలరు.



### దోమల బెడద తగ్గించాలి

సిరిసిల్లలోని నెహ్రూ నగర్ లో మురుగు కాలువలను శుభ్రం చేయడం లేదు. విధుల చెత్తను తొలగించడం లేదని. దోమల బెడద అధికంగా ఉంది. దోమకాటు వల్ల ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా



చేపట్టాలి. - చిలగాని శ్రీనివాస్, నెహ్రూ నగర్

# అగ్నిప్రమాదాలపట్ల అప్రమత్తత ఏదీ?

అగ్ని వలన జరిగే ప్రమాదాలను అగ్నిప్రమాదాలు అంటారు. ఇవి వేడి ఎక్కువగా ఉండే వేసవికాలంలో ఎక్కువగా జరుగుతాయి. ఈ ప్రమాదాల వలన ఎంతో ప్రాణ నష్టం, ఆస్తి నష్టం సంభవిస్తుంది. పాదచారులు, గుర్తు తెలియని వ్యక్తులు బీడీలు, సిగరెట్లు తాగి వాటిని ఆర్పకుండా అలాగే పారేస్తుండటంతో అవి అంటుకొని మంటలు పాకి ప్రమాద ఘటనలు తరచుగా జరుగుతున్నాయి. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో ఏటా ఏప్రిల్ మూడవ వారంలో వారం రోజులపాటు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. జనం రద్దీగా ఉండే ప్రాంతాలు, ఆస్పత్రులు, కంపెనీల్లో అవగాహన కార్యక్రమాలు చేపడతారు. ఆర్టీసీ బస్టాండ్లు, పెట్రోల్ బంకులు, మార్టు, అపార్ట్మెంట్లు, పాఠశాలలు, ఫ్యాక్టరీల, గ్యాస్ సరఫరా కేంద్రాల వద్ద డెమో నిర్వహిస్తారు. అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిస్తారు. అగ్నిమాపక శాఖను కేవలం అగ్నిప్రమాదాలకే పరిమితం కాకుండా ప్రకృతి వైపరీత్యాలు, రోడ్డు, రైలు ప్రమాదాలు, వానలు, వరదలు, భూకంపాలు... ఇతర ప్రాణాపాయ పరిస్థితులు ప్రజలకు ఏర్పడినప్పుడు విపత్తుల శాఖ అధికారులు వెంటనే రంగంలోకి దిగుతారు. బాధితులు, ఆర్తులకు అవసరమైన సేవలు అందించడం ద్వారా ప్రాణ, ఆస్తి నష్టాన్ని సాధ్యమైనంత తగ్గించడానికి ప్రయత్నిస్తారు. 101 నెంబరుకు ఫోన్ చేస్తే శాఖాపరంగా బాధితులకు అవసరమైన సేవలు అందిస్తారు. అగ్ని ప్రమాదం సమయంలో ప్రతి క్షణం విలువైనది. వీలైనంత మేరకు అగ్నిమాపక శాఖకు సమాచారం అందించ గలిగితే, ఎక్కువ నష్టం కలుగకుండా నివారించ వచ్చు. ఆస్తి, ప్రాణనష్టం లేకుండా చూడవచ్చు. అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే 101కు ఫోన్ చేసి వివరాలను తెలియచేయాలి. ప్రమాద సంఘటన గురించి వివరించాలి. విద్యుదాఘాతం, ఎండ వేడిమి ప్రమాదాలకు కారణాలవుతున్నా, ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే బీభత్సాలను పక్కన పెడితే మనిషి అజాగ్రత్త వల్ల జరిగే అగ్నిప్రమాదాలే ఎక్కువ జరుగుతున్నాయి. ఎండా కాలంలో ఏమాత్రం అజాగ్రత్తగా వ్యవహరించినా పెద్దపెద్ద అగ్నిప్రమాదాలు జరిగే ఆస్కారముంది.ముందు జాగ్రత్తగా కొన్ని నియమాలను పాటిస్తే వాటిని అరికట్ట వచ్చు. రద్దీ ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు కంగారు, అయోమయానికి గురికాకుండ ఉండాలి. గందరగోళం తొక్కిసలాటకు దారితీసి, అగ్ని ప్రమాదం కన్నా పెద్ద దుర్ఘటనకు కారణం కావొచ్చు.ఆసుపత్రులు, హోటళ్ళు, షాపింగ్ కాంప్లెక్సుల చుట్టు ఫైర్ ఇంజన్ తిరిగేందుకు వీలుగా అవసరమైన ఖాళీ స్థలం ఉండాలి. భవనాలు చుట్టూ, ముందు భాగంలో గాలి వెలుతురు వచ్చే కిటికీలు ఏర్పాటు చేయాలి. భవనాలు ముందు పెద్ద సైజ్ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయకూడదు. అధిక నీటి సామర్థ్యం గల ట్యాంకులను అమర్చుకోవాలి. నీళ్ళు తోడటానికి అనువుగా మోటార్‌ను అమర్చాలి. భవనాలకు ఒకే స్టెయిర్ కేసు కాకుండా అత్యవసర సందర్భాల్లో ఉపయోగించటానికి మరో స్టెయిర్‌కేస్ సమకూర్చు కోవాలి. ఎమర్జెన్సీలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా సర్క్యూట్ బ్రేకర్లు అమర్చుకోవాలి. విద్యా సంస్థలు, ఫ్యాక్టరీలు, ఆసుపత్రులు, సినిమా హాళ్లు తదితర వాటిల్లో కచ్చితంగా అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలి.ఇళ్లల్లో వంట గ్యాస్‌కనెక్షన్లు, వాటి ఫిట్టింగులు సరిగ్గా ఉన్నాయా లేదా ఎప్పటికప్పుడు సరిచూసు కోవాలి. స్టౌ మండుతున్న సమయంలో జాగ్రత్త అవసరం. మండుతున్న పొయ్యికి దూరంగా ఉండి వస్తువులను ఉపయో గించాలి. అగ్గిపెట్టెలు, లైటర్లు, కిరోసిన దీపాలను దూరంగా ఉంచాలి. కాగితం వంటి మండే పదార్థం , వస్త్రం, కలప, పెయింట్స్, ఎల్పిజి సిలిండర్లు, ప్లాస్టిక్ సాధారణంగా భవనాలలో నిల్వ చేయ బడతాయి. ఇది ఎక్కువ ప్రమాదాన్ని కలిగిస్తుంది. ప్రధానంగా దీపావళి సందర్భంగా బాణాసంచా కాల్చడం వల్ల సామాన్యంగా అగ్ని ప్రమాదాలు జరుగుతాయి. వీటి పట్ల పిల్లలకు అవగాహన కల్పించాలి. అగ్ని ప్రమాదం సంభించినపుడు ఇంటి తలుపులు మూసి పొరుగు వారిని పిలవాలి. ప్రమాదం జరగగానే అగ్నిమాపక కేంద్రానికి సమాచారమందించాలి.అగ్ని ప్రమాదం జరిగినపుడు కంగారు పడక, జాగ్రత్తగా వ్యవహరించాలి. దుస్తులకు నిప్పంటుకున్నప్పుడు పరుగెత్తడానికి ప్రయత్నించక, నేలమీద పడుకుని దుప్పటి లేదా రగ్గు శరీరం మొత్తం చుట్టుకుని పొర్లటం వల్ల మంటలను అర్పు కోవాలి. ఒళ్లు కాలి గాయమైతే వదులుగా ఉండే దుస్తులను ధరించి వైద్యుడి దగ్గరకెళ్లి చికిత్స చేయించుకోవాలి.

# బహుముఖ ప్రజ్ఞాశాలి బెంజమిన్ ఫ్రాంక్లిన్

బెంజమిన్ ఫ్రాంక్లిన్ (జనవరి 17, 1706 – ఏప్రిల్ 17, 1790) అమెరికా విప్లవంలో పాల్గొని అమెరికా దేశాన్ని, రాజ్యాంగాన్ని స్థాపించిన విప్లవకారుల్లో ఒకడు. ఆయన బహుకళా ప్రావీణ్యుడు, గొప్ప రచయిత, చిత్రకారుడు, రాజకీయ నాయకుడు, శాస్త్రవేత్త, మేధావి. ఆయన కనిపెట్టిన వాటిలో "ఛత్వారపు కళ్ళద్దాలు", "ఓడోమీటర్ (ప్రయాణించిన దూరాన్ని సూచించేది)" మొదలగునవి చాలనే ఉన్నాయి. అగ్నిమాపక విభాగం, తపాలా సేవ, ఆసుపత్రి, లైబ్రరీ, అకాడమీ స్థాపనలో ఫ్రాంక్లిన్ ప్రధాన పాత్ర పోషించాడు. ఫ్రాంక్లిన్ "మొదటి అమెరికన్" అనే బిరుదుని కూడా పొందాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ 1706 జనవరి 17 ఆదివారం మసాచుసెట్స్‌లోని బోస్టన్‌లో జన్మించాడు. పిడుగులు పడి ఎన్నో విలువైన కట్టడాలు కూలిపోతూ ఉండడాన్ని చూసిన ఆయన, పిడుగుల బారి నుండి కట్టడాలను కాపాడటం కోసం "లైట్నింగ్ కండక్టర్" లను తొలిసారిగా 1752లో రూపొందించాడు. సముద్రం మీద కూడా ఎన్నో రకాల పరిశోధనలు చేసి సముద్రంలో చమురు వేస్తే దాని అలజడి తగ్గుతుందని కనుగొన్నాడు. ఆయన రూపొందించిన స్టౌవ్ లు, బై ఫోకల్ కంటి అద్దాలు ఇప్పటికీ వాడబడుతూ ఉన్నాయి. ఆమ్లీకృతంగా ఉన్న భూములలో సున్నం కలిపి తటస్థం చేయవచ్చని సూచించాడు. గాలి, వెలుతురు లేని చోట్ల అంటువ్యాధులు త్వరగా ప్రబలుతాయని కూడా హెచ్చరించాడు.బెంజమిన్ ఫ్రాంక్లిన్ తండ్రి బెన్ బోధకుడిగా మారాలని కోరుకున్నాడు. ఎనిమిదేళ్ళ వయసులో అతన్ని వ్యాకరణ పాఠశాలకు పంపాడు. పది సంవత్సరాల వయస్సు వరకు కొత్త పాఠశాలలోనే ఉన్నాడు. తన పాఠశాల రోజుల నుండి, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఒక నావికుడు కావాలను కున్నాడు. అతని తండ్రి అంగీకరించ లేదు. బెన్‌ను తన అన్నయ్య ప్రింటింగ్ షాపులో నేర్చుకోవడానికి పంపాడు. బెన్ ఫిలడెల్ఫియా, తర్వాత ఇంగ్లాండ్‌లో ఈ అభ్యాసాన్ని కొనసాగించాడు. చివరికి ఫిలడెల్ఫియాలో తన సొంత ముద్రణ వ్యాపారాన్ని స్థాపించాడు. రాజకీయాలతో సంబంధం పెట్టుకునే ముందు, బెంజమిన్ ఫ్రాంక్లిన్ ఫిలడెల్ఫియాలో ఒక ప్రింటింగ్ షాపును కలిగి, 1747 లో ప్రింటింగ్ నుండి రిటైర్ అయ్యాక, ఫిలడెల్ఫియా యొక్క పోస్ట్ మాస్టర్, బ్రిటిష్ నార్త్ అమెరికా కో–డిప్యూటీ పోస్ట్ మాస్టర్ గా కూడా పనిచేశాడు. 1775 లో, అతను యునైటెడ్ స్టేట్స్ యొక్క మొదటి పోస్ట్ మాస్టర్ జనరల్ అయ్యాడు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ సుదీర్ఘ ఆవిష్కరణల జాబితాలో బైఫోకల్స్, మెరుపు రాడ్, గ్లాస్ అర్మోనికా, ఒక లైబ్రరీ కుర్చీ, ఈత రెక్కలు, దీర్ఘకాల పరికరం, ఫ్రాంక్లిన్ స్టవ్, కాథెటర్ తదితరులు ఉన్నాయి. 1741 లో, బెన్ ఫ్రాంక్లిన్ స్టవ్ అనే ఇనుప కొలిమిని కనుగొన్నాడు. బెన్ వయసు పెరిగేకొద్దీ అతని దృష్టి క్షీణించింది. అతను చదవడానికి ఇష్టపడ్డాడు. రెండు జతల గ్లాసుల మధ్య మారడం అలసి పోయాడు. ఒకటి విషయాలు దగ్గరగా చూడటానికి అతనికి సహాయ పడింది, మరొకటి దూరంగా చూడటానికి. అందువల్ల అతను రెండు జతల నుండి కటకములను సగానికి కట్ చేసి, ఆపై ప్రతి లెన్స్‌లో సగం ఒకే చట్రంలో ఉంచి, బైఫోకాల్స్‌ను కనుగొన్నాడు.తన జీవిత కాలంలో, బెంజమిన్ ఫ్రాంక్లిన్ అనేక రచనలు చేశాడు. బాగా తెలిసిన వాటిలో పూర్ రిచర్డ్ యొక్క అల్మానాక్ , రిచర్డ్ సాండర్స్ అనే మారుపేరుతో రాసిన వార్షిక ప్రచురణ తదితరాలు.బెంజమిన్ ఫ్రాంక్లిన్ పెన్సిల్వేనియా విశ్వవిద్యాలయం, అమెరికన్ ఫిలాసఫికల్ సొసైటీ, పెన్సిల్వేనియా హాస్పిటల్ మరియు ఫ్రాంక్లిన్ మరియు మార్షల్ కాలేజీని స్థాపించారు. బెంజమిన్ ఫ్రాంక్లిన్ తన జీవిత కాలంలో అనేక అంతర్జాతీయ ప్రయాణాలు చేశాడు. 1776–84: ఫ్రాన్స్‌కు అమెరికన్ కమిషనర్‌గా పనిచేస్తూ, ఫ్రాన్స్‌తో కూటమి ఒప్పందంపై చర్చలు జరిపారు. ఫ్రాంక్లిన్ సుభాషితాలలో....మరణానంతరం కూడా గుర్తుండాలంటే చదవదగిన పుస్తకాలు వ్రాయి లేదా వ్రాయదగిన పనులు చెయ్యి. తృప్తి పేదవాడ్ని ధనవంతుడిగా చేస్తుంది. అసంతృప్తి గొప్పవాణ్ణి పేదవాడిగా మారుస్తుంది.కోపంతో మొదలుపెట్టిన పని తప్పనిసరిగా అవమానాల పాలౌతుంది. ఖాళీ సమయం కావాలనుకుంటే సమయాన్ని సరిగ్గా వినియోగించు కోవాలి. కారణం లేకుండా ఎవరికి కోపం రాదు. అయితే ఎప్పుడో గాని సరైన కారణం ఉండదు. సహనం కలవాడు ఏదైనా సాధించగలడు. మంచి యుద్ధం, చెడ్డ శాంతి అనేది ఎప్పుడూ ఉండదు... ఆయనకు జీవిత కాలంలో ఎన్నో గౌరవ పురస్కారాలు లభించాయి. రాయల్ సొసైటీ ఆఫ్ లండన్ లో అతను సభ్యుడిగా ఎన్నుకోబడ్డాడు. అమెరికా స్వాతంత్ర్యం కోసం కృషి చేసి, 1766 జులై 4న స్వాతంత్ర్య ప్రకటన చేస్తూ సంతకాలు చేసిన వారిలో ఫ్రాంక్లిన్ కూడా ఉన్నాడు. 1777 లో రాజ్యాంగాన్ని రూపొందించేటప్పుడు ఇతను కూడా ఎంతగానో సహకరించాడు. శాస్త్రవేత్తగా, రాజకీయవేత్తగా పరిణితి చెందిన ఆయన 1770 ఏప్రిల్ 17న మరణించాడు.

# 1500 ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

విజయవాడ, ఏప్రిల్ 16, దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు–పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది.మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు–వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు.ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు.అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది.అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017–18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

# తూలి కిందపడ్డ సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ

## స్వల్ప గాయాలు

శ్రీకాళహస్తి సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ తూలి కిందపడ్డారు. ఘటనలో ఆమెకు స్వల్ప గాయాలు అయ్యాయి. శ్రీకాళహస్తి ఎమ్మెల్యే ఇంట్లో ఘటన జరిగింది. మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి జయంతి వేడుకల్లో పాల్గొనేందుకు విజయశ్రీ వెళ్లారు. కారుదిగి ఇంట్లోకి వెళ్తున్న క్రమంలో ప్రధాన గడప వద్ద తూలి కింద పడిపోయారు. ముఖం నేలకు కొట్టుకుని స్వల్ప గాయాలయ్యాయి.

# ఉచ్చులో చిక్కిన చిరుత

## చిరుతను చూసేందుకు ఎగబడ్డ జనం

మదనపల్లె అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం, పొన్నూటి పాలెం వద్ద రైతులు వన్య ప్రాణుల నుంచి పంట రక్షణకు పొలాల చుట్టూ అమర్చిన ఉచ్చులో మంగళవారం రాత్రి ఓ చిరుత పులి చిక్కుకుంది. ఉదయాన్నే గమనించిన రైతులు వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. గ్రామానికి సమీపంలోకి చిరుత అడవి పందుల ఉచ్చులో చిక్కుకోవడంతో చూడడానికి చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున ఎగబడ్డారు. చిరుత కాపాడేందుకు అధికారులు ఘటన స్థలానికి చేరారు

# విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

విశాఖపట్టణం, ఏప్రిల్ 16, రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు..భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి. మధురవాడ.. ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది. యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది. పెందుర్తి, సబ్బవరం.. ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు పెరుగుతున్నాయి. ఫలితంగా భూములకు డిమాండ్ ఏర్పడింది. కొత్తవలస.. ఇది కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ డీటీసీపీ, వుడా ఆమోదిత లేఅవుట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి భూములు భవిష్యత్తులో మంచి రాబడినిచ్చే అవకాశం ఉంది. విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టే ముందు.. ఆ ప్రాంతంలోని మౌలిక సదుపాయాలు (రోడ్లు, నీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు మొదలైనవి) పరిశీలించడం ముఖ్యం.ప్రభుత్వ విధానాలు, నగర విస్తరణ ప్రణాళికలు కూడా భూముల రేట్లపై ప్రభావం చూపుతాయి. నిపుణుల సలహా తీసుకోవడం, ప్రాపర్టీ చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా అవసరం.

# ప్రశ్నించడం మానేశారా...

ఏలూరు, ఏప్రిల్ 16, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. 2014లో నాడు బీజేపీ, టీడీపీ కూటమికి పరోక్షంగా మద్దతిచ్చిన పవన్ కల్యాణ్ 2019 ఎన్నికలకు వచ్చేసరికి విభేదించారు. సొంతంగా పోటీ చేసిచేతులు కాల్చుకున్నారు. నాడు అమరావతి రాజధాని రైతుల నుంచి 32 వేల ఎకరాల మూడు పంటల భూమిని సేకరించడాన్ని పవన్ కల్యాణ్ తప్పుపట్టారు. రాజధానికి అంత భూములు అవసరమా? అని ప్రశ్నించారు.అంతేకాదు నాడు ఒకడుగు ముందుకేసి రాజధాని ప్రాంతంలో పర్యటించి భూములు తీసుకున్న రైతులకు అండగా నిలబడతానని భరోసా కూడా ఇచ్చి వచ్చారు. అయితే 2024 ఎన్నికల నాటికి ఆయన వాయిస్ మారింది. రాజధాని రైతుల విషయంలో ఆయన తన స్టాండ్ ను మార్చుకున్నారు. అసలు నాడు ప్రశ్నించిన దానిని మర్చిపోయారనిపిస్తుంది. రహదారుల కోసం ఇళ్లను కూల్చివేస్తే ఇప్పటంలో హడావిడి చేసిన పవన్ కల్యాణ్ ఇప్పుడు మౌనంగా ఉండటమేంటని పలువురు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం రాజధాని అమరావతి కోసం మరో నలభై వేల ఎకరాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. రాజధాని కోర్ కాపిటల్ బయట నలభై ఎకరాలు సేకరించి భవిష్యత్ అవసరాల కోసం ఉంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కానీ పవన్ కల్యాణ్ దీనిపై ఎలాంటి కామెంట్స్ చేయకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అధికారంలో లేనప్పుడు ఒకలా, ఉన్నప్పుడు మరొకలా వ్యవహరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే రాజధాని రైతులు తమ సమ్మతితోనే భూములు ఇస్తుండటంతో పవన్ కల్యాణ్ మౌనంగా ఉంటున్నారని జనసేననేతలు చెబుతున్నారు. గతంలో రాజధాని భూముల విషయంపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ నేడు మౌనంగా ఉండటాన్ని ఆయన సర్దుకుపోయే మనస్తత్వానికి నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రైతులు అంగీకరించినా అంత పెద్ద స్థాయిలో అంటే ఒక్క రాజధాని నిర్మాణం కోసం 77 వేల ఎకరాలను సేకరించడాన్ని ప్రశ్నించకపోతే ప్రజల తరుపున ఏమి చేస్తారంటూ నిలదీస్తున్నారు. కనీసం అభ్యంతరం కూడా చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత పవన్ కల్యాణ్ పూర్తిగా ఛేంజ్ అయినట్లు కనపడుతుంది. మిత్ర ధర్మంతో చంద్రబాబు నాయుడు కు మద్దతు ఇవ్వడంలో తప్పులేదు. అదే సమయంలో ఆయన పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకోవడాన్ని కూడా ఎవరూ ఆక్షేపించరు. కానీ ప్రజాసమస్యలపై పోరాడతానని పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు మూగనోము పట్టడం పైనే సర్వత్రా ఆయన వైఖరిపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అందరి రాజకీయ నేతల్లాగే పవన్ కల్యాణ్ కూడా అధికారానికి దాసోహం అని అంటున్నారని, ప్రశ్నించడమే మానేశారన్న కామెంట్స్ నెట్టింట బలంగా వినిపిస్తున్నాయి. ఇలాగే వ్యవహరిస్తూ ఈ నాలుగేళ్లలో ఉన్న ఇమేజ్ కోల్పోయే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి.

# చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

## ముక్కు సూటితనమే మైనస్సా

విజయవాడ, ఏప్రిల్ 16, ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు.ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసొడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది.పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు.సీఎస్ కంటే సీనియార్టీలో శ్రీలక్ష్మి ముందు ఉన్నారు. శ్రీలక్ష్మిపై పలు అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వం పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్నా శ్రీలక్ష్మిని పక్కన పెట్టారు. ఆమె తర్వాత సీనియార్టీలో అనంతరాము, సాయిప్రసాద్; అజయ్ జైన్ ఉన్నారు. సాయిప్రసాద్ 2026 మే నెలలో, అజయ్ జైన్ 2026 జులైలో పదవీ విరమణ చేస్తారు. వారి తర్వాత సీనియర్‌గా 1991 బ్యాచ్‌కు చెందిన ఆర్పీ సిసోడియా ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల మధ్య నెలకొన్న విభేదాలతో సిసోడియా బలయ్యారని ప్రచారం జరుగుతోంది.అధికారుల పనితీరుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా వర్గాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ క్రమంలో కీలక శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారుల పని తీరుపై నెలన్నర క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో సిఎంఓలో పనిచేసే అధికారుల పనితీరుపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారాన్ని సేకరించాయి. పలువురు అధికారుల వ్యవహార శైలిపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించినా కొందరు అధికారులు ప్రత్యేకంగా ఆర్పీ సిసోడియా పనితీరును ప్రభుత్వ పెద్దలకు చేరవేసినట్టు తెలుస్తోంది. దీని వెనుక జరిగిన పరిణామాలపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది.రెవిన్యూ శాఖ బాధ్యుడిగా జిల్లా కలెక్టర్ల పనితీరుకు స్పెషల్ సీఎస్‌ను బాధ్యుడిని చేసినట్టు ఐఏఎస్‌లలో ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాకపోవడానికి సిసోడియాను బాధ్యుడిని చేసి కొద్ది రోజులుగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు కీలకమైన రెవిన్యూ శాఖను తమకు నచ్చిన వారికి అప్పగించే క్రమంలోనే సిసోడియాను పదవి నుంచి తప్పించారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో సిసోడియాపై ఇచ్చిన నివేదికలో పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడం, భూ కేటాయింపులు, అనుమతులను మంజూరు చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు తెరపైకి వచ్చాయి.రెవిన్యూశాఖలో పనిచేస్తోన్నఓ రిటైర్డ్ ఉద్యోగిపై పలు ఆరోపణలు రావడంతో కొద్ది రోజుల క్రితం అతడిని పదవి నుంచి తప్పించారు. 73ఏళ్ల సదరు ఉద్యోగి.. రిటైర్మెంట్ తర్వాత కూడా రెవిన్యూ శాఖలో పని చేస్తున్నారు. అనుభవం పేరుతో రెవిన్యూ శాఖలో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో చేసిన భూ కేటాయింపులు వివాదాస్పంగా మారాయి. జిల్లాల్లో భూముల వ్యవహారాల్లో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారి పేరుతో పైరవీలు చేస్తున్నట్టు తెలియడంతో అతడిని తొలగించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారికి మాజీ ఉద్యోగికి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగినట్టు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి.తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగిని తొలగించడంతో కొన్ని కుల సంఘాలు రెవిన్యూ శాఖ కార్యదర్శిపై సీఎంఓలో ముఖ్యమైన అధికారులకు ఫిర్యాదులు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టుకు ఆర్పీ సిసోడియా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియడంతో ఆయన్ని కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది.

ఇందులో భాగంగా వ్యక్తిగత ఆరోపణలతో నివేదికలు ఇచ్చినట్టు తెలుస్తోంది.గుంటూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడితో ఐఏఎస్ అధికారి సన్నిహితంగా ఉంటున్నాడని నిఘా వర్గాల ద్వారా గుర్తించాయి. సీఎస్ రేసులో ఉన్న ఇతర ఐఏఎస్‌లు అప్రమత్తం కావడం, సిసోడియాను కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది.ఆర్పీ సిసోడియా రెవిన్యూ శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో “కవి” పేరుతో ఓ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయించినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖ మంత్రి తాలుకా అంటూ గత పది నెలలుగా రెవిన్యూ శాఖలో చక్రం తిప్పాడని ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడు కావడంతో ఆ శాఖ కార్యదర్శి చూసి చూడనట్టు వదిలేశారు. ప్రైవేట్ సంభాషణల్లో ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలను రికార్డు చేసి సిఎంఓకు చేరవేయడంతో తాజా బదిలీ జరిగినట్టు తెలుస్తోంది.ఈ క్రమంలో రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల నిర్వాకంపై కొందరు రెవిన్యూ శాఖ కార్యదర్శిని అప్రమత్తం చేసినా మంత్రి తాలుకాగా ప్రచారం కావడంతో సిసోడియా తేలిగ్గా తీసుకోవడం ఆయన కొంప ముంచినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ శాఖ బాధ్యులు సురక్షితంగా ఉంటే ఐఏఎస్ అధికారి మాత్రం బలయ్యారు. మొత్తంగా ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లలో నెలకొన్న విభేదాలు తాజా బదిలీలు అద్దం పడుతున్నాయి

## ఆ నాలుగు జిల్లాలు.. మహర్దశ

గుంటూరు, ఏప్రిల్ 16, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది.. రాష్ట్రంలో మెగా సిటీ మాస్టర్ ప్లాన్ చేస్తోంది. భవిష్యత్తులో అమరావతి, గుంటూరు, విజయవాడ నగరాలతో పాటుగా మంగళగిరి, తాడేపల్లిని కలిపి మెగాసిటీగా సీఎం చంద్రబాబు మాస్టర్ ప్లాన్ రూపొందించినట్లుమంత్రి నారాయణ తెలిపారు. ఈ మెగాసిటీకి అమరావతిలో ఒక అంతర్జాతీయ విమానాశ్రయం అవసరం ఉందన్నారు.. అందుకే 5వేల ఎకరాలు అవసరం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ భూమిని పరిశీలించాలని ఆదేశించారన్నారు. మంత్రి నారాయణ రాజధాని నిర్మాణ పనులకు కావాల్సిన గ్రావెల్ కోసం అమరావతి ప్రాంతంలోని అనంతవరంలోని కొండలను పరిశీలించారు.అమరావతకి రెండో దశలో భూమిని సేకరించాలా?.. భూమిని సమీకరించాలా అనే అంశంపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు మంత్రి నారాయణ. భూమిని సేకరణ ద్వారా తీసుకుంటే రిజిస్ట్రేషన్ ధర కంటే రెండున్నర రెట్లు ఎక్కువ వస్తుందని.. అదే సమీకరణ ద్వారా అయితే రైతలకు ప్రయోజనం కలుగుతుందన్నారు. అందుకే రైతులు సమీకరణ కోరుకుంటున్నారని.. వారికి రోడ్లు, రైతులకు రిటర్నబుల్ ప్లాట్లకు లేఅవుట్లు వేసి, డ్రెయిన్లు కట్టాల్సి ఉంటుంది అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు హైదరాబాద్‌లో విమానాశ్రయం నిర్మించినప్పుడు భారీగా భూములు తీసుకున్న సమయంలో కూడా విమర్శలు వచ్చాయని.. ఇప్పుడు హైదరాబాద్ బెస్ట్ ఎయిర్‌పోర్టుల్లో ఒకటిగా నిలిచిందన్నారు. చంద్రబాబు రాబోయే వందేళ్ల గురించి ఆలోచిస్తారని.. అందుకే అమరావతిలో ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు, ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ, దేశంలోనే అతిపెద్ద అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంని నిర్మించాలనే ఆలోచనలు ఉన్నారన్నారు. ఇలా అమరావతిలో ఒక్కొక్కటిగా మౌలిక సదుపాయాల్ని కల్పిస్తే ఆర్థిక కార్యాకలాపాలు అభివృద్ధి చెందుతాయన్నారు. నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని.. అందుకే ఆ దిశగా పని చేస్తున్నామన్నారు.అమరావతి నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు ఎలాంటి అపోహలు అవసరం లేదన్నారు మంత్రి నారాయణ. మూడేళ్లలోనే మాస్టర్ ప్లాన్‌తో అమరావతి నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఏడాదిలోపు అధికారుల కోసం నిర్మించిన ప్రభుత్వ భవనాలను పూర్తి చేస్తామన్నారు. అమరావతిలో సుమారు 360 కి.మీ. ట్రంక్ రోడ్లు ఏడాదిన్నరలో నిర్మిస్తామన్నారు. రైతుల రిటర్నబుల్ ప్లాట్ల లేఅవుట్లలోని రోడ్లు రెండున్నరేళ్లలో.. ఐకానిక్ టవర్లు మూడేళ్లలో నిర్మిస్తామని చెప్పారు.

# నెలకు మద్యం దందా 60 కోట్లపైనే

నెల్లూరు, ఏప్రిల్ 16, మద్యం కుంభకోణంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు రాజ్ కసిరెడ్డి. ఈ మొత్తం ఎపిసోడ్లో ఆయనే కర్త,కర్మ,క్రియ. ఈ కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ముమ్మరంగా వేటాడుతోంది. విచారణ కోసం పిలిచినా ఆయన లెక్క చేయలేదు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు ఆయన ఇల్లు, కార్యాలయాలు, సన్నిహితులు, స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న 50 మంది ఏపీ పోలీసులు తెలంగాణ పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టారు. లిక్కర్ కింగ్ పిన్ గా ఉన్న రాజ్ కసిరెడ్డి అరెస్టు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు.అయితే ఈ దర్యాప్తు బృందానికి నేతృత్వం వహిస్తున్నారు ఏఎస్పీ భూషణం . అయితే ఈ దర్యాప్తులో నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయి. రాజ్ కసిరెడ్డి సినిమా వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేందుకు బినామీ పేర్లతో ఈడి క్రియేషన్స్ అనే సంస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే పలు సినిమాల నిర్మాణంలో భాగస్వామిగా కూడా ఉన్నారని గుర్తించారు దర్యాప్తు బృందం అధికారులు. మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు ఒప్పందాలు చేసుకుంటున్న తరుణంలోనే మద్యం స్కాం బయటపడినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రియల్ ఎస్టేట్, పవర్ ప్లాంట్స్ లోను వాటాలు పెట్టారని చెబుతున్నారు. కసిరెడ్డి కూతురు ఇషాని పేరుతో ఓ(న్నా) సమస్తను సైతం నెలకొల్పారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాదులోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వాటాలు పెట్టారని? బ్లాక్ మనీని వైట్ గా మార్చేశారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది.వాస్తవానికి రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుడు. ఆయనకు మద్యం కుంభకోణంతో సంబంధం ఎలా అన్నది ఇప్పుడు ప్రశ్న. పేరుకే ఐటి సలహాదారుడు కానీ.. ఆయన ఎక్కువగా మద్యం వ్యాపారాన్ని పర్యవేక్షించాలని ఫిర్యాదులు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా మరోవైసీపీ నేతతో కలిసి ఆయన ఈ దందా నడిపినట్లు సమాచారం. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఏ రోజు ఏ బ్రాండ్ అమ్మాలనేది రాజ్ కసిరెడ్డి డిసైడ్ చేసేవారని.. తమకు ముడుపులు ఇచ్చిన కంపెనీలకి ఆర్డర్లు ఇచ్చేవారని.. ఇందుకోసం కేసుకు 150. ఇలా ప్రతినెల కమీషన్ల రూపంలో 60 కోట్ల రూపాయలు వసూలు చేసేవారని పోలీస్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. వైసిపి పాలనలో నాలుగేళ్ల ఎనిమిది నెలల పాటు ఈ దందా కొనసాగిందని.. వేల కోట్ల రూపాయలు అక్రమంగా కూడేసారని రాజ్ కసిరెడ్డి పై ఆరోపణలు వినిపిస్తున్నాయి.ప్రస్తుతం రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం హైదరాబాదులో జల్లెడ పడుతోంది. ఆయన అవినీతిపరుడు అంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన రాజ్ కసిరెడ్డి ఎంతవరకు స్పందించలేదు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోనే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. కొద్దిరోజుల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి మద్యం స్కాం విషయంలో సంచలన ఆరోపణలు చేశారు. రాజ్ కసిరెడ్డి సూత్రధారి అని తేల్చేశారు. ఇప్పుడు రాజ్ కసిరెడ్డి దందాలు ఒక్కొక్కటి బయటకు వెలుగులోకి వస్తుండడం గమనార్హం.

# ఏపీకి గేమ్ ఛేంజర్ గా టీసీఎస్

విశాఖపట్టణం, ఏప్రిల్ 16, ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.విశాఖపట్నం త్వరలో ఐటీ హబ్‌గా మారబోతుంది. దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం ప్రస్తుతం సంచలనం రేపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందా అనే చర్చలు మొదలయ్యాయి.ఇది నిజంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ చర్యతో ఏపీ ఐటీ రంగంలో గేమ్ చేంజర్ అవుతుందా అనే చర్చలు మొదలయ్యాయివిశాఖపట్నంని ప్రధాన సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే టీసీఎస్ కు భూమిని కేటాయించింది. ఐటీ మంత్రి నారా లోకేష్ 2024 అక్టోబర్‌లో ముంబైలోని టాటా ప్రధాన కార్యాలయానికి వెళ్లినప్పుడు టీసీఎస్‌కి ఈ ప్రతిపాదనను మొదటగా వినిపించారు. తమ తదుపరి భారీ అభివృద్ధి కేంద్రం కోసం ఆంధ్రప్రదేశ్‌ను పరిగణించాలని టెక్ దిగ్గజాన్ని కోరారు.ఆ తర్వాత నెలల్లో, ఏపీ ప్రభుత్వం టీసీఎస్‌తో నిరంతరం చర్చలు జరిపింది. చివరికి సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ చర్య ద్వారా పరిశ్రమకు స్ట్రాంగ్ మెసేజ్ పంపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉన్నత స్థాయి సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, పోటీతత్వంతో ఉందని చాటి చెప్పాలని చూస్తోంది. ఈ నిర్ణయం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాటా మోటార్స్‌కు సనంద్‌లో 99 పైసలకు భూమిని కేటాయించిన పారిశ్రామిక వ్యూహంతో పోల్చి చూస్తున్నారు. ఈ చర్య రాష్ట్ర ఆటోమోటివ్ రంగాన్ని ప్రోత్సహించిందని అందరూ అంటారు. ఇప్పుడు ఏపీ కూడా అదే బాటలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించాలని చూస్తోంది“ఐటీ రంగానికి ఇది మా సనంద్ క్షణం” అని ప్రభుత్వ అధికారి అన్నారు. “ప్రతి టెక్ కంపెనీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉండాలని మేము కోరుకుంటున్నాము” అని ఆయన చెప్పారు. విశాఖపట్నంలో కార్యకలాపాల స్థాయికి సంబంధించి టీసీఎస్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, ఈ చర్యతో విశాఖ ఐటీ రంగంలో భారీ మార్పులు వస్తాయని అందరూ భావిస్తున్నారు. అప్పట్లో గుజరాత్‌లో నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధికి దోహదపడింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అదే తరహాలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం విశాఖపట్నానికి ఎంతవరకు లాభిస్తుందో చూడాలి. టీసీఎస్ దాదాపు రూ. 1,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది, 10,000 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఇది విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది.విశాఖపట్నాన్ని ప్రధాన ఐటీ కేంద్రంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇతర టెక్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా అనేది చూడాలి. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది.99 పైసలకే భూమి కేటాయించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంకేతాలు పంపుతోంది. పరిశ్రమలకు అనుకూల విధానాలతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందా అనేది చూడాలి. తెలంగాణ ప్రభుత్వం సైబర్ టవర్స్ వంటి భారీ ప్రాజెక్టులతో ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. ఏపీ ప్రభుత్వం టీసీఎస్ కు భూమి కేటాయించడం ద్వారా తెలంగాణకు గట్టి పోటీ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్ అవుతుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు విశాఖపట్నం ఐటీ రంగానికి ఒక కొత్త దిశను చూపుతున్నాయి.

# రేవంత్ రెడ్డి జపాన్ పర్యటన ప్రారంభం

హైదరాబాద్ ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రతినిధి బృందం జపాన్ పర్యటన ప్రారంభమయింది. బుధవారం నుంచి 22 వ తేదీ వరకు ఈ పర్యటన కొనసాగుతుంది. టోక్యో, మౌంట్ ఫ్యూజీ, ఒసాకా, హిరోషిమా తదితర నగరాల్లో పర్యటన సాగుతుంది.

తెలంగాణలో పెట్టుబడులను ఆకర్షించడం, పారిశ్రామిక సాంకేతిక రంగాల్లో సహకారం ప్రధాన ఉద్దేశంగా సాగుతున్న ఈ పర్యటనలో పలు సంస్థలతో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం చర్చలు జరుపుతుంది. అధికారుల బృందం ముఖ్యమంత్రి గారి పర్యటనలో ఉంటారు.

జపాన్కు చెందిన ప్రముఖ కంపెనీలు, పారిశ్రామిక వేత్తలు, ప్రతినిధులతో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం సమావేశమవుతుంది. ‘ఒసాకా వరల్డ్ ఎక్స్పో –2025’ లో తెలంగాణ పెవీలియన్ను ప్రారంభిస్తారు.

## స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా నిలిచిన మహా మనిషి సర్వేపల్లి రాధాకృష్ణన్

### -నేడు ఆయన వర్ధంతి



వృత్తి రీత్యా, వ్యక్తిత్వ రీత్యా, సంస్కార రీత్యా సర్వేపల్లి మహోన్నతుడు. పువ్వు పుట్టగానే పరిమళిస్తుందన్నట్టు చిన్నతనం నుంచి అసాధారణ ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించిన డాక్టర్ సర్వేపల్లి.. స్వశక్తితో ఉన్నత శిఖరాలకు ఎదిగి పలువురికి మార్గదర్శకంగా, తన వృత్తి ధర్మానికి మకుటంగా వెలిగారు. గురువులకే గురువుగా ఉపాధ్యాయవృత్తికే ఆదర్శంగా నిలిచారు ఆయన..

సర్వేపల్లి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 5, 1888 జన్మించి? ఏప్రిల్ 17, 1975 మరణించారు. భారతదేశపు మొట్టమొదటి ఉపరాష్ట్రపతి మరియు రెండవ రాష్ట్రపతి కూడా. అంతేకాదు భారతీయ తాత్వికచింతనలో పాశ్చాత్య తత్వాన్ని ప్రవేశ పెట్టినాడని ప్రతీతి. రెండు పర్యాయాలు ఉపరాష్ట్రపతి పదవి చేపట్టి, తరువాత రాష్ట్రపతిగా ఒక పర్యాయం పదవిని చేపట్టి, భారతదేశపు అత్యంత క్లిష్టకాలంలో(చైనా, పాకిస్తానులతో యుద్ధ సమయం) ప్రధానులకు మార్గనిర్దేశం చేశారు.

సర్వేపల్లి రాధాకృష్ణన్ 5-9-1888న మద్రాసుకు ఈశాన్యంగా 64 కి.మీల దూరమున ఉన్న తిరుత్తణిలో సర్వేపల్లి వీరస్వామి, సీతమ్మ దంపతులకు జన్మించాడు. వారి మాతృభాష తెలుగు. సర్వేపల్లి బాల్యము, విద్యాభ్యాసము ఎక్కువగా తిరుత్తణి మరియు తిరుపతిలోనే గడిచిపోయాయి. ప్రాథమిక విద్య తిరుత్తణిలో సాగింది. తిరుపతి, నెల్లూరు, మద్రాసు క్రిస్టియన్ కాలేజీ మున్నగుచోట్ల చదివి ఎం.ఏ పట్టా పొందాడు. బాల్యం నుండి అసాధారణమైన తెలివితేటలు కలవాడాయాన. 1906లో 18 సంవత్సరాల చిరుప్రాయంలో శివకామమ్మతో వివాహము జరిగింది. వీరికి ఐదుగురు కూతుళ్ళు, ఒక కుమారుడు కలిగారు.

వీళ్లది చాలాపేద కుటుంబం. ఉన్నత విద్య చదివించే స్తోమత లేదని తండ్రి వీరాస్వామి కొడుకును పూజారిగా చేయమన్నారు. కానీ రాధాకృష్ణన్‌కు చదువంటే ప్రాణం. అందుకే ఉన్నత పాఠశాల చదువుకోసం తిరుపతిలోని మిషనరీ పాఠశాలలో చేరారు. ఇక అప్పటినుంచీ ఈయన చదువంతా ఉపకారవేతనాలతోనే సాగిపోయింది. భోజనం చేసేందుకు అరిటాకు కూడా కొనలేని పరిస్థితుల్లో ఆయన నేలను శుభ్రపరచుకొని భోజనం చేసిన సందర్భాలు కూడా ఉన్నాయి.

మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తత్వశాస్త్రంలో ఎమ్మే పూర్తిచేసిన రాధాకృష్ణన్ ఇరవై ఏళ్ల వయసులోనే మద్రాసు ప్రెసిడెన్సీ కాలేజీలో బోధకుడిగా చేరారు. ఆయన పాఠం చెప్పే తీరు విద్యార్థుల్లో ఎంతో ఆసక్తి కలిగించేది. ఆయన రోజులో 12 గంటలపాటు పుస్తకాలు చదువుతూనే ఉండేవారు. ఎన్నో విలువైన వ్యాసాలు, పరిశోధన పత్రాలను రాసేవారు. రాధాకృష్ణన్ మైసూర్ విశ్వవిద్యాలయం, కోల్‌కతా విశ్వవిద్యాలయాల్లో ప్రొఫెసర్ పదవులు చేపట్టడమే కాదు, ఆంధ్రా యూనివర్సిటీ, బెనారస్ హిందూ విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతి (వైస్‌ఛాన్స్‌లర్) గా పనిచేశారు. రష్యాలో భారత రాయబారిగా కూడా పనిచేశారు. ఆయన రాసిన 'ఇండియన్ ఫిలాసఫీ' పుస్తకం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందింది. ప్రత్యేక ఆహ్వానంపై ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో ప్రసంగించారు. 'యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కమిషన్'లో సభ్యుడిగా ఉండి మన విద్యా వ్యవస్థ అభివృద్ధికి ఎన్నో విలువైన సలహాలు, సూచనలు ఇచ్చారు రాధాకృష్ణన్.

1952లో మన మొదటి ఉపరాష్ట్రపతిగా, 1962లో భారత రెండో రాష్ట్రపతిగా అత్యున్నత పదవులు చేపట్టారు. 1954లో భారతరత్న పురస్కారం దక్కింది. అయినా ఏనాడూ ఆడంబరాలకు పోలేదు.

రాష్ట్రపతిగా ఉన్నప్పుడు వచ్చే వేతనంలో కేవలం 25 శాతం తీసుకుని మిగతాది ప్రధాన మంత్రి సహాయ నిధికి తిరిగిచ్చేవారు.

1967లో రాష్ట్రపతి గా పదవీ విరమణ చేసిన తర్వాత డాక్టర్ సర్వేపల్లి మద్రాసులోని తన సొంత ఇంటికి వెళ్లిపోయారు. చివరి రోజుల్లో తాత్విక చింతన చేస్తూ గడిపారు. 1975 ఏప్రిల్ 17న ఆయన తుదిశ్వాస విడిచారు.

రాధాకృష్ణన్ ఉపాధ్యాయ వృత్తిలో ఉన్నప్పుడు విద్యార్థులకు శ్రద్ధగా బోధించడమే కాదు, వారిపై ప్రేమాభిమానాలు చూపేవారు. ఆయన మైసూరు నుంచి కలకత్తాకు ప్రొఫెసర్‌గా వెళ్లేప్పుడు గుర్రపు బండిని పూలతో అలంకరించి తమ గురువును కూర్చోబెట్టి రైల్వేస్టేషన్ వరకు విద్యార్థులే లాక్కుంటూ వెళ్లారట.రాధాకృష్ణన్ రాష్ట్రపతిగా ఉన్నప్పుడు ఆయన శిష్యులు, అభిమానులు పుట్టినరోజును ఘనంగా చేస్తామని కోరగా, దానికి బదులు ఆ రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా చేయాలని ఆయన కోరారట. ఆరోజు నుంచే ఆయన పుట్టినరోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం ఆనవాయితీగా మారింది.

## ట్రంప్ ఎఫెక్ట్... మేకిన్ ఇండియాకు లైఫ్...

ముంబై, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్)అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌విధిస్తున్న కొత్త సుంకాలతో ప్రపంచ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమైంది. అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా కుప్ప కూలే పరిస్థితి వచ్చింది. ఈ నేపథ్యంలో ట్రంప్ సుంకాల అమలును మూడు నెలలు వాయిదా వేశారు. అయితే చైనాపై మాత్రం సుంకాలు కొనసాగుతాయని ప్రకటించారు. ఇదే ఇప్పుడు భారత తయారీ రంగానికి బూస్ట్‌గా మారింది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధించిన కొత్త సుంకాలు (టారిఫ్‌లు) చైనా ఉత్పత్తులపై భారీగా ప్రభావం చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో భారత తయారీ రంగానికి అనూహ్యమైన అవకాశాలు ఏర్పడుతున్నాయి. చైనాపై అధిక సుంకాలతో పోలిస్తే, భారత్‌పై సాపేక్షంగా తక్కువ సుంకాలు విధించడం ద్వారా భారత్‌కు ట్రంప్ ఒక రకంగా గొప్ప రాజకీయ, ఆర్థిక అవకాశాన్ని అందిస్తున్నారు. ఈ అవకాశాన్ని భారత్‌సద్వినియోగం చేసుకుంటే, తయారీ రంగంలో చైనాకు గట్టి పోటీ ఇచ్చే స్థాయికి చేరే అవకాశం ఉంది.ఇటీవల ఒకే రోజు మూడు కార్గో విమానాలు భారత్‌లో తయారైన ఐఫోన్‌లతో అమెరికాకు బయలుదేరిన వార్త దేశవ్యాప్తంగా ఆసక్తిని రేకెత్తించింది. ట్రంప్ కొత్త సుంకాలు అమల్లోకి రాకముందే ఈ ఉత్పత్తులను అమెరికాకు చేర్చేందుకు ఆపిల్ సంస్థ వేగంగా వ్యవహరించింది. గత కొన్ని సంవత్సరాలుగా భారత్‌లో ఐఫోన్‌ల తయారీని ఆపిల్ విస్తరిస్తోంది. ప్రస్తుతం, ఆపిల్ ఉత్పత్తిలో 10?15% భారత్‌లో జరుగుతోంది, మరియు దీనిని 2025 నాటికి 25%కి పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.చైనాపై 104% సుంకాలు విధించిన ట్రంప్, భారత్‌పై కేవలం 26% సుంకాలు నిర్ణయించారు. దీనివల్ల చైనాలో తయారైన ఐఫోన్‌లతో పోలిస్తే, భారత్‌లో ఉత్పత్తి చేసిన ఐఫోన్‌లు అమెరికా మార్కెట్‌లో ధర పరంగా గణనీయంగా పోటీదారుగా నిలుస్తాయి. ఒక ఐఫోన్ తయారీ ఖర్చు 450 డాలర్లు అనుకుంటే, చైనాలో ఉత్పత్తి చేస్తే సుంకాలతో కలిపి అమెరికాలో దాని ధర 918 డాలర్లకు చేరుతుంది, అయితే భారత్‌లో తయారైనది కేవలం 567 డాలర్లకే అందుబాటులో ఉంటుంది. ఈ ధరల వ్యత్యాసం ఆపిల్‌ను భారత్‌లో ఉత్పత్తిని విస్తరించేలా ప్రోత్సహిస్తోంది.చైనా?అమెరికా మధ్య వాణిజ్య యుద్ధం రోజురోజుకూ తీవ్రమవుతోంది. ఇరు దేశాలు ఒకరిపై ఒకరు అధిక సుంకాలు విధిస్తూ, వాణిజ్య ఆంక్షలను కఠినతరం చేస్తున్నాయి. ఈ పరిస్థితి చైనా ఉత్పత్తులకు అమెరికా మార్కెట్‌లో డిమాండ్‌ను గణనీయంగా తగ్గిస్తోంది. ఈ ఖాళీని భర్తీ చేయడానికి భారత్ అనువైన గమ్యస్థానంగా మారుతోంది.కరోనా మహమ్మారి తర్వాత, చైనాపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ప్రపంచవ్యాప్తంగా అనేక సంస్థలు 'చైనా+1' వ్యూహాన్ని అనుసరించాయి. ఈ వ్యూహంలో భాగంగా, భారత్‌లో తమ తయారీ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఆసక్తి చూపాయి. అయితే, ఊహించిన స్థాయిలో ఈ అవకాశాలను భారత్ సద్వినియోగం చేసుకోలేకపోయిందని పరిశ్రమ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. ఇప్పుడు, ట్రంప్ సుంకాల విధానం ద్వారా భారత్‌కు కొత్త అవకాశాలు తలుపులు తెరుస్తోంది. ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్, ఆటోమొబైల్ భాగాలు, మరియు ఇతర తయారీ రంగాల్లో భారత్ ఈ అవకాశాలను అందిపుచ్చుకోవచ్చు.

ట్రంప్ సుంకాలు భారత్‌కు అవకాశాలను తెచ్చిపెట్టినప్పటికీ, కొన్ని సవాళ్లు కూడా ఎదురవుతాయి. భారత్‌పై విధించిన 26% సుంకాలు, చైనాతో పోలిస్తే తక్కువైనప్పటికీ, ఇతర ఆసియా దేశాలైన జపాన్(24%) మరియు దక్షిణ కొరియా (25%)తో పోలిస్తే ఇది ఎక్కువే. ఈ సుంకాలు భారత ఎగుమతులపై కొంత ప్రభావం చూపవచ్చు, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, ఆభరణాలు, మరియు ఇంజనీరింగ్ వస్తువుల వంటి రంగాల్లో. అయినప్పటికీ, భారత్‌కు ప్రస్తుతం ఉన్న సాపేక్ష ప్రయోజనాన్ని సద్వినియోగం చేసుకోవడానికి కొన్ని కీలక చర్యలు అవసరం.

మౌలిక సదుపాయాల అభివృద్ధి: తయారీ కేంద్రాల స్థాపనకు అనువైన లాజిస్టిక్స్, విద్యుత్ సరఫరా, మరియు రవాణా సౌకర్యాలను మెరుగుపరచాలి.

వ్యాపార సౌలభ్యం: విదేశీ పెట్టుబడులను ఆకర్షించేందుకు బిజినెస్ ఈజ్ ఆఫ్ డూయింగ్‌ను మెరుగుపరచడం ద్వారా, అడ్మినిస్ట్రేటివ్ ఆటంకాలను తగ్గించాలి.

ప్రోత్సాహకాల విస్తరణ: ప్రస్తుతం ఉన్న ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాలను మరింత విస్తరించి, ఎక్కువ రంగాలను చేర్చాలి.

నైపుణ్య శిక్షణ: తయారీ రంగంలో అవసరమైన నైపుణ్యాలను అందించేందుకు శిక్షణా కార్యక్రమాలను బలోపేతం చేయాలి.

భారత ప్రభుత్వం చొరవ: ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడంలో భారత ప్రభుత్వం చొరవ కీలక పాత్ర పోషిస్తుంది. గతంలో చైనా+1 వ్యూహంలో భాగంగా వచ్చిన అవకాశాలను పూర్తిగా వినియోగించుకోలేకపోయిన నేపథ్యంలో, ఇప్పుడు తీసుకునే నిర్ణయాలు భవిష్యత్తును నిర్ణయిస్తాయి. అమెరికాతో ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం చర్చలను వేగవంతం చేయడం, విదేశీ సంస్థలకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను అందించడం, మరియు దేశీయ తయారీ సామర్థ్యాన్ని పెంచడం వంటి చర్యలు అత్యవసరం. అదే సమయంలో, చైనా ఉత్పత్తులకు ప్రత్యామ్నాయంగా భారత్‌ను ఎంచుకునే సంస్థలు, దీర్ఘకాలికంగా ఇక్కడే పెట్టుబడులు పెట్టేలా చూడాలి. ఇందుకోసం, భారత్ తన ఆర్థిక విధానాలలో స్థిరత్వాన్ని కొనసాగించాలి. తద్వారా భారత్ తయారీ రంగంలో కొత్త శకాన్ని ప్రారంభించవచ్చు.

## ట్రంప్..తిరోగమనం...



ఏది ఏమైనప్పటికీ తమ దేశం నుంచి అధిక సుంకాలను వసూలు చేస్తున్న ప్రపంచ దేశాల నుంచి అదే స్థాయిలో టారిఫ్‌లను వసూలు చేస్తామని ప్రగల్భాలు పలికిన అమెరికా అధ్యక్షుడు ఇప్పుడు మడమ తిప్పుతున్నారు. ట్రంప్ టారిఫ్‌లు కేవలం ఆర్థిక సమస్యలతోనే కాకుండా, అంతర్జాతీయ సంబంధాలపై కూడా ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. కెనడా, మెక్సికో, యూరోపియన్ యూనియన్ వంటి సన్నిహిత మిత్ర దేశాలు కూడా ఈ సుంకాల బారిన పడ్డాయి. ఈ దేశాలు ట్రంప్ చర్యలకు ప్రతీకార చర్యలుగా అమెరికన్ ఉత్పత్తులపై సుంకాలు విధించే అవకాశం ఉందని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఈ పరిస్థితి వాణిజ్య యుద్ధాలకు దారితీసి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థను మరింత బలహీనపరిచే ప్రమాదం ఉందని అంటున్నారుతొలుత ప్రపంచ వ్యాప్తంగా ఏప్రిల్ 10 నుంచి అమల్లోకి రావాల్సిన ప్రతీకార సుంకాల ఆదేశాలను 90 రోజులపాటు నిలిపివేశారు. ఆ వెంటనే టారిఫ్‌ల నుంచి 20 సెక్టార్ల ఉత్పత్తులకు మినహాయింపు కల్పించారు. ట్రంప్ తీసుకున్న ఈ నిర్ణయాలను గమనిస్తే విషయం ఇట్టే అర్థమవుతున్నదివాస్తవానికి ఇతర దేశాల నుంచి అమెరికాకు దిగుమతి అవుతున్న వస్తువులపై భారీ టారిఫ్‌లను విధించడం వల్ల తమ దేశంలో స్వదేశీ వస్తువుల కొనుగోళ్లు పుంజుకుంటాయని ట్రంప్ భావించారు. అలాగే, అమెరికాలో ఇబ్బడిముబ్బడిగా పరిశ్రమలు పుట్టుకొచ్చి, తమ పౌరులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయనేది ట్రంప్ ఆలోచన. అందుకే ముందూవెనకా ఆలోచించకుండా ప్రపంచ దేశాలపై ప్రతీకార సుంకాలను ప్రకటించేశారు. ఈ క్రమంలోనే చైనాపైనా టారిఫ్‌లు వేశారు.ట్రంప్ దెబ్బకు ఇతర దేశాలన్నీ కాళ్లబేరానికి వస్తే, చైనా మాత్రం అమెరికా అధ్యక్షుడికి దీటుగా బదులిస్తూ రావడం, దీంతో ఆ దేశంపై అమెరికా మరింత పెద్ద మొత్తంలో సుంకాలు ప్రకటిస్తూ రావడం చకచకా జరిగిపోయాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తన 'అమెరికా ఫస్ట్ విధానంతో అనేక దేశాల నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై భారీ సుంకాలు (టారిఫ్‌లు) విధిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కలవరపెడుతున్నారు. ఈ చర్యలు అమెరికన్ ఉద్యోగాలను, స్థానిక పరిశ్రమలను కాపాడతాయని ట్రంప్ వాదిస్తున్నప్పటికీ, ఇవి గ్లోబలైజేషన్ యుగానికి ముగింపు పలుకుతున్నాయని పలు దేశాల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ టారిఫ్‌లు అంతర్జాతీయ వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతూ, దేశాలను స్థానిక ఉత్పత్తులపై ఆధారపడేలా మార్చుతున్నాయి.1991లో సోవియట్ యూనియన్ పతనం తర్వాత ప్రారంభమైన గ్లోబలైజేషన్ యుగం ఇప్పుడు ముగిసినట్లేనని బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ అభిప్రాయపడ్డారు. ట్రంప్ విధించిన టారిఫ్‌లు అనేక దేశాలను తమ దేశీయ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకోవడానికి దారితీస్తున్నాయని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో, అమెరికా కూడా తన స్థానిక వనరులపై ఆధారపడే అవసరం ఏర్పడుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. చైనా, భారత్, యూరోపియన్ యూనియన్ వంటి దేశాలు ఈ టారిఫ్‌లను ఎదుర్కొనేందుకు తమ ఆర్థిక విధానాలను సవరించుకుంటున్నాయి.ట్రంప్ తన టారిఫ్ విధానాన్ని సమర్థిస్తూ, అమెరికన్ పౌరులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలను కాపాడటమే తన లక్ష్యమని పేర్కొన్నారు. విదేశీ దిగుమతులపై అధిక సుంకాలు విధించడం ద్వారా స్థానిక తయారీ రంగాన్ని ప్రోత్సహించాలని, విదేశీ ఉత్పత్తుల ఆధిపత్యాన్ని తగ్గించాలని ఆయన భావిస్తున్నారు. అయితే, ఈ చర్యలు అమెరికన్ వినియోగదారులకు వస్తువుల ధరల పెరుగుదలకు దారితీస్తాయని, అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను దెబ్బతీస్తాయని విమర్శకులు హెచ్చరిస్తున్నారు. ఉదాహరణకు, చైనా నుంచి దిగుమతి అయ్యే ఎలక్ట్రానిక్స్, ఆటోమొబైల్ విడిభాగాలపై విధించిన సుంకాలు అమెరికన్ కంపెనీల ఉత్పత్తి ఖర్చులను పెంచుతున్నాయి.రెండు దేశాల మధ్య జరిగిన సుంకాల యుద్ధం పర్యవసానంగా ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలాయి. అమెరికా మార్కెట్లపైనా ఈ ప్రభావం కనిపించింది.అంతర్జాతీయంగా నెలకొన్న ఈ గందరగోళ పరిస్థితుల వల్ల మదుపరుల కోట్లాది సంపద ఆవిరైపోయింది. అమెరికాలో ద్రవ్యోల్బణం పెరగడంతోపాటు ఆర్థికమాంద్యం ఛాయలు కనిపించాయి. ట్రంప్ వైఖరిపై ఆయన మద్దతుదారులే బహిరంగంగా పెదవి విరిచారు. దీనికి యావత్ ప్రపంచం సాక్ష్యంగా నిలిచింది. ఇంతా జరిగిన తర్వాత ట్రంప్‌కు తత్వం బోధపడినట్టు అర్థమవుతున్నది.ప్రపంచ దేశాలు ముఖ్యంగా చైనాతో పంతానికిపోతే అమెరికాకే నష్టమన్న విషయాన్ని ట్రంప్ గ్రహించినట్టు తెలుస్తున్నది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్ల విషయంలో అమెరికాకు చైనా అతిపెద్ద సరఫరదారుగా ఉంది. గత ఏడాది లెక్కల ప్రకారం చైనా 88 బిలియన్ డాలర్ల విలువైన స్మార్ట్‌ఫోన్లను, కంప్యూటర్లను అమెరికాకు ఎగుమతి చేసింది. అమెరికన్లు ఉపయోగించే ప్రతి 10 స్మార్ట్‌ఫోన్లలో నాలుగు, అలాగే ప్రతి మూడు కంప్యూటర్లలో ఒకటి చైనాలో ఉత్పత్తి అయిందే.చైనాలోనే సుమారు 80 శాతం ఐఫోన్లు ఉత్పత్తవుతున్నాయి. వీటిలో 58 శాతం అమెరికాకే ఎగుమతవుతున్నాయి. దాదాపు 8 బిలియన్ డాలర్ల విలువైన ప్లాస్టిక్ కుర్చీలను చైనా నుంచే అమెరికా దిగుమతి చేసుకుంది. అలాగే, పిల్లల ఆటవస్తువులను కూడా అగ్రరాజ్యానికి పెద్దమొత్తంలో చైనా ఎగుమతి చేస్తున్నది. ఇటువంటి తరుణంలో ఆ దేశంపై పెద్ద మొత్తంలో టారిఫ్‌లు అమలు చేస్తే అంతిమంగా అమెరికన్ల జేబులకే చిల్లు పడుతుంది.ఇప్పటికిప్పుడు అమెరికాలో ఈ వస్తువుల ఉత్పత్తి సాధ్యపడదు. అందుకే ట్రంప్ టారిఫ్‌ల విషయంలో వెనక్కి తగ్గినట్టు అర్థమవుతున్నది. స్మార్ట్‌ఫోన్లు, కంప్యూటర్లు, చిప్‌లు, సోలార్‌సెల్, మెమోరీకార్డులు వంటి ఉత్పత్తులను టారిఫ్‌ల నుంచి అమెరికా మినహాయించింది. ఈ నిర్ణయంతో ఫెంటానిల్‌పై 20 శాతం సుంకం మినహా వేరే ఏ ఇతర సుంకాలు చైనాపై భారం మోపలేకపోయాయి.డొనాల్డ్ ట్రంప్ టారిఫ్‌లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో కొత్త ఒడిదొడుకులను సృష్టిస్తున్నాయి. గ్లోబలైజేషన్ యుగం ముగిసి, దేశాలు స్థానిక ఉత్పత్తులపై దృష్టి సారిస్తున్న ఈ సమయంలో, ట్రంప్ విధానాలు అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలను శాశ్వతంగా మార్చివేసే అవకాశం ఉంది. సోషల్ మీడియాలో హాస్యం, విమర్శల మధ్య, ఈ టారిఫ్‌లు ప్రపంచ ఆర్థిక వ్యవస్థ భవిష్యత్తును ఎలా రూపొందిస్తాయనేది ఆసక్తికరంగా మారింది.

## మే 1 నుంచి 15 బ్యాంకుల విలీనం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్) ఆంధ్రప్రదేశ్, ఉత్తరప్రదేశ్, బీహార్, పశ్చిమబెంగాల్, గుజరాత్, జమ్మూ మరియు కాశ్మీర్, కర్ణాటక, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఒడిస్సా మరియు రాజస్థాన్ రాష్ట్రాలలో దీని ప్రభావం కనిపించనుంది. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో మే ఒకటి నుంచి ఒక రాష్ట్రం ఒక ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు అనే విధానం అమలులోకి రానుంది. తాజాగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఈ ప్రతిపాదన ప్రకారం 11 రాష్ట్రాలలో 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనం కోసం ఒక నోటిఫికేషన్ను విడుదల చేసింది. ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ఏకీకరణలో ఈ విలీనం నాలుగవ దశ అని తెలుస్తుంది. ఆ తర్వాత దేశవ్యాప్తంగా రీజినల్ రూరల్ బ్యాంక్ ల సంఖ్య 43 నుండి 28కి తగ్గనుందని తెలుస్తుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తో పాటు అనేక ప్రభుత్వ బ్యాంకులతో ఈ బ్యాంకులు అనుబంధంగా ఉన్నాయి. ముఖ్యంగా ఇవి గ్రామీణ ప్రాంతాలలో బ్యాంకింగ్ సేవలను మరింత బలోపేతం చేస్తాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ప్రకారం దీని ప్రభావం మొత్తం దేశంలోని 11 రాష్ట్రాలలో కనిపించబోతుంది. ప్రస్తుతం ఈ రాష్ట్రాలలో ఉన్న ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులో ఒకే సంస్థగా త్వరలో విలీనం కానున్నాయి.ఈ విధంగా తాజాగా ప్రభుత్వం ఒక రాష్ట్రం ఒక రీజినల్ రూరల్ బ్యాంకు లక్ష్యాన్ని సాధించవచ్చు.వీటి విలీనం కోసం మే 1, 2025 గా నిర్ణయించడం జరిగింది. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇండియన్ బ్యాంకు స్పాన్సర్ చేసిన చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు అలాగే ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మరియు ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ విలీనం అయ్యి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా మే 1 నుంచి ఏర్పడతాయి. అలాగే ఉత్తరప్రదేశ్ మరియు పశ్చిమ బెంగాలలోని మూడు ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఒకే సంస్థగా విలీనం కాబోతున్నాయి.ఉత్తరప్రదేశ్లో ఉన్న బరోడా యూపీ బ్యాంకు, ఆర్య వర్క్ బ్యాంకు, ప్రథమ యుపి గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి ఉత్తరప్రదేశ్ గ్రామీణ బ్యాంకు గా ఏర్పడనున్నాయి. బ్యాంక్ ఆఫ్ బరోడా సహకారంతో దీని ప్రధాన కార్యాలయం లక్నోలో ఉంటుందని సమాచారం. అదేవిధంగా బంగీయ గ్రామీణ వికాస్ బ్యాంక్ మరియు పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంక్, ఉత్తర్బాంగ్ ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను విలీనం చేసి పశ్చిమ బెంగాల్ గ్రామీణ బ్యాంకును పశ్చిమ బెంగాల్లో ఏర్పాటు చేయనున్నారు.

### గచ్చిబౌలిలో డ్రగ్స్ స్వాధీనం

### పోలీసుల అదుపులో మాజీ ఉన్నతాధికారి కుమారుడు

హైదరాబాద్ గచ్చిబౌలి పోలీసు స్టేషన్ పరిధిలోని శరత్ సిటీ మాల్ వెనుక గల ఓ అపార్ట్మెంట్ లో రంగారెడ్డి జిల్లాటాస్క్ ఫోర్స్ పోలీసులు డ్రగ్సు స్వాధీనం చేసుకున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడు వద్ద నుంచి మాదకద్రవ్యాల స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించగా.. డీటీఎఫ్ టీమ్ తో వాగ్వాదానికి దిగారు. అతను ఎక్కడి నుంచి డ్రగ్స్ తీసుకువచ్చాడు. ఎవరికి డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడన్నదానిపై సంబంధిత అధికారులు ఆరా తీస్తున్నారు. ఉత్తరప్రదేశ్ మాజీ సీఎస్ కుమారుడు కావడంతో గోప్యంగా విచారణ జరుపుతున్నారు పోలీసులు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ధర్మపురి మండలం దమ్మన్నపేటలో విషాదం

## దుబాయ్ లో దమ్మన్నపేటకు చెందిన శ్రీనివాస్ హత్య

## కడసారి చూపు కోసం కన్నీటిపర్యంతమవుతున్న కుటుంబ సభ్యులు

## ప్రభుత్వం శవాన్ని అప్పగించాలని వేడుకోలు



జగిత్యాల ధర్మపురి మండలం దమ్మన్నపేటలో విషాదం అలుముకుంది. దమ్మన్నపేటకు చెందిన స్వర్గం శ్రీనివాస్ దుబాయ్ లో హత్యకు గురయ్యారు. ఓ బెకరీలో పని చేసే శ్రీనివాస్ తో పాటు నిజామాబాద్ కి చెందిన మరో వ్యక్తి అలుకుస్ ఏరియాలో బేకరీ షాప్ లో పని చేస్తుండగా పాకిస్తాన్ కు చెందిన వ్యక్తులు కత్తులతో దాడి చేసి హత్య చేసినట్లు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. శ్రీనివాస్ ఉపాధి కోసం 20 ఏళ్ళ క్రితం దుబాయ్ కి వెళ్ళారు. అతనికి భార్య ఇంటర్, డిగ్రీ చదివే ఇద్దరు కొడుకులు ఉండగా ప్రస్తుతం స్వగ్రామం లో కాకుండా వేరే చోట నివాసం ఉంటున్నారు. శ్రీనివాస్ కన్నతల్లి రాజవ్వ ఒక్కరే ప్రస్తుతం స్వగ్రామంలో ఉండగా కొడుకు ఇక లేడనే విషయం తెలిసి బోరున విలపించారు. కడసారి చూపుకోసం మృతదేహాన్ని తమకు అప్పగించాలని కన్నీటిపర్యంతమై వేడుకున్నారు. బందువులతో పాటు గ్రామస్తులు నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాస్ ను హత్య చేసిన వారిపై చర్యలు తీసుకుని శవాన్ని స్వస్థలానికి తెప్పించి ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

# నోరు తెస్తున్న తంటా...

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 16, బీఆర్ఎస్ నేతలు నోరు పారేసుకుంటున్నారు. వాళ్లు చేసే వ్యాఖ్యలతో పార్టీ పరువును దిగజారుస్తున్నారు. ప్రజల్లో మరింత పలుచన అవుతున్నారు. రాజకీయ విమర్శలు చేయడం వరకూ ఓకే కానీ, ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాన్ని పడగొడతామని చేస్తున్న వ్యాఖ్యలు ఆ పార్టీని మరింత డ్యామేజీ చేస్తాయని చెప్పక తప్పదు. పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ అప్పులు చేయడం మినహా ఏం చేసిందని కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. ప్రాజెక్టుల పేరుతో కోట్లాది రూపాయలు దోచుకోవడం మినహాయించి పేద ప్రజలకు చేసిందేమీ లేదని కాంగ్రెస్ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు. అలాంటి బీఆర్ఎస్ నేతలు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ను కూలదోసేందుకు ప్రయత్నాలు చేయడం ఎంత వరకూ సబబని ప్రశ్నిస్తున్నారు. కవిత వార్నింగ్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన మొదట్లోనే... గతంలోనే కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తమ పార్టీలోకి రావడానికి రెడీ గా ఉన్నారని, కేసీఆర్ ముఖ్యమంత్రి కావడం ఖాయమని పల్లా రాజేశ్వర్ రెడ్డి లాంటి నేతలు చేసిన వ్యాఖ్యలు అప్పట్లో కాక పుట్టించాయి. కట్ చేస్తే బీఆర్ఎస్ కు చెందిన పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ వైపునకు వెళ్లడం చూశాం. ఎన్నికల ఫలితాలు వచ్చిన వెంటనే చేసిన ఈ వ్యాఖ్యలు ప్రజా తీర్పును అగౌరవపర్చే విధంగా ఉన్నాయి. అప్పట్లోనే అనేకమంది ఈ వ్యాఖ్యలను తప్పుపట్టారు. తాజాగా మరో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు కూడా తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారాయి. అయితే ఆయన చేసిన వ్యాఖ్యలు రియల్టర్లకు, వ్యాపారులకు అండగా నిలిచేటట్లు ఉన్నాయన్న కామెంట్స్ వినపడుతున్నాయి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూల్చేయాలని వ్యాపారులు, రియల్టర్లు కోరుకుంటున్నారని, అవసరమైతే ప్రభుత్వాన్ని కూల్చి వేయడానికి తాము ఆర్థిక సహకారం అందిస్తామని చెప్పారని కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మంట రేపుతున్నాయి. కేసీఆర్ ఆత్మగా భావించే కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు ప్రభుత్వంపై కుట్ర జరగుతుందనడానికి నిదర్శనమని అన్నారు. మంత్రి వర్గ విస్తరణ జరిగితే ప్రభుత్వం కుప్పకూలడం ఖాయమని మరో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కూడా వ్యాఖ్యానించారు. అంటే రియల్టర్లకు, వ్యాపారులకు ప్రభుత్వభూములను అప్పగించి వారి వద్ద నుంచి డబ్బులు దండుకోవడానికి బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ప్రయత్నంలో భాగంగానే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. ఈ జిల్లాల్లో వర్షాలుబి : పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు... దీంతో కొత్త ప్రభాకర్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ కాంగ్రెస్ నేతలు తొగుట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. అయితే కాంగ్రెస్ నేతలు వరసపెట్టి కౌంటర్లు ఇవ్వడంతో పాటు ప్రజల్లో కూడా ఒకరకమైన కొత్త ప్రభాకర్ రెడ్డి మాట మార్చారు. తనను అడ్డుకున్నా, తనపై ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని, అవసరమైతే లై డిటెక్టర్ పరీక్షలకు కూడా సిద్ధమని కొత్త ప్రభాకర్ రెడ్డి అన్నారు. తాను అన్న మాటలను వక్రీకరించి చెబుతున్నారని అన్న ప్రభాకర్ రెడ్డి కాంగ్రెస్ పాలన చూసి ప్రజలు విసుగు చెందుతున్నారని అన్నారు. కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యల్లో నిజానిజాలు ఎంత ఉన్నప్పటికీ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రజాతీర్పును పక్క దోవ పట్టించే విధంగా ఉన్నాయన్న విశ్లేషణలు వినపడుతున్నాయి. ఇలాగే జరిగితే కారు గ్యారేజీకే పరిమితమవుతుందన్న కామెంట్స్

# కాంగ్రెస్ నేతలపై ఈడీ చార్జ్‌షీట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 16, (న్యూస్ పల్స్) నేషనల్ హెరాల్డ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలకు ఈడీ షాకిచ్చింది. సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో పాటు పలువురు కాంగ్రెస్ నేతలపై ఈడీ ఛార్జ్‌షీట్ దాఖలు చేసింది. ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఛార్జ్‌షీట్‌ను విచారించాలా లేదా అన్న విషయంపై ఈనెల 25వ తేదీన కోర్టు నిర్ణయిం తీసుకుంటుంది. ఇప్పటికే ఢిల్లీ , లక్నో , ముంబై లోని నేషనల్ హెరాల్డ్ ఆస్తుల స్వాధీనానికి ఈడీ నోటీసులు ఇచ్చింది. రూ. 700 కోట్ల ఆస్తులను సీజ్ చేయడానికి నోటీసులు అంటించారు.

నేషనల్ హెరాల్డ్ కేసులో 2021 నుంచి ఈడీ విచారణ జరుగుతోంది. ఛార్జ్‌షీట్‌లో కాంగ్రెస్ సీనియర్ నేతలు సుమన్ దూబే , శ్యామ్ పిట్రోడా పేరును కూడా చేర్చారు. సోనియా, రాహుల్‌పై మనీలాండరింగ్ చట్టం కింద కేసు నమోదు చేశారు. యంగ్ ఇండియా కంపెనీతో రూ.2000 కోట్ల నేషనల్ హెరాల్డ్ ఆస్తులను లాక్కునే కుట్ర జరిగిందని ఛార్జ్‌షీట్‌లో పేర్కొన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ ఛార్జ్‌షీట్‌పై కాంగ్రెస్ న్యాయ సలహాలను తీసుకుంటోంది. నేషనల్ హెరాల్డ్ కేసు డైయిరీ వివరాలు ఇవ్వాలని ఈడీని కోర్టు ఆదేశించింది. ఈడీ ఛార్జ్‌షీట్‌పై కాంగ్రెస్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రధాని మోదీ , అమిత్‌షా బెదిరింపు రాజకీయాలకు ఇది నిదర్శనమన్నారు కాంగ్రెస్ నేత జైరాం రమేశ్. కాంగ్రెస్ నాయకత్వం ఈ బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. ఆస్తుల స్వాధీనం పెద్ద కుట్ర అని ఆరోపించారు.మరోవైపు గుర్‌గ్రామ్ భూముల కేసులో ఈడీ విచారణకు హాజరయ్యారు

ప్రియాంకాగాంధీ భర్త రాబర్ట్ వాద్రా. గతంలో గురుగ్రామ్‌లో మూడున్నర ఎకరాల భూమిని రాబర్ట్ వాద్రా ఏడున్నర కోట్ల రూపాయలకు కొని, 58 కోట్లకు ఆఒఈకు అమ్మేశారు. ఈ వ్యవహారంలో 51 కోట్ల రూపాయల లబ్ధి వాద్రాకు చేకూర్చినట్లు ఇఆ ఆరోపించింది. ఈ కేసులో ఈనెల 8న విచారణకు గైర్హాజరయ్యారు వాద్రా. దీంతో మరోసారి నోటీసులు జారీ చేశారు ఈడీ అధికారులు. రాజకీయ ప్రతీకారంతోనే తనపై కేసు పెట్టారని వాద్రా ఆరోపించారు. ప్రజల తరపున నేను మాట్లాడిన ప్రతీసారి తన గొంతునొక్కే ప్రయత్నం చేస్తున్నారని ఆక్రోశం వ్యక్తం చేశారు. ఇఆ అడిగిన అన్ని ప్రశ్నలకు జవాబులు చెప్పినట్టు తెలిపారు.

# ముఖం చాటేస్తున్న మంత్రులు

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16,**కాంగ్రెస్ మంత్రులు గాంధీభవన్ ముఖం చూడటమే మానేశారు. ప్రతివారం ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉంటారని ప్రకటించిన షెడ్యూల్ మూడు రోజుల మురిపెంగా మిగిలింది.

ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కార మార్గం చూపాల్సిన మంత్రులు గాంధీభవన్‌కు రాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం అవుతోంది. ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఇటు కార్యకర్తలు అటు ప్రజలు గాంధీభవన్ చుట్టూ తిరుగుతూ ఇబ్బది పడాల్సి వస్తోందంట.. అసలు మంత్రుల షెడ్యూల్‌లో మార్పులు ఎందుకు వచ్చాయి? మళ్ళీ గాంధీభవన్‌కి మంత్రుల వస్తారా? పార్టీ వర్గాల్లో దానిపై జరుగుతున్న చర్చేంటి?ప్రజా పాలనలో ప్రజల సమస్యలు తెలుసుకోవాలి, ప్రజలకు దగ్గర కావాలి, ప్రజల సమస్యలను పరిష్కరించాలన్న ఉద్దేశంతో వారానికి ఇద్దరు మంత్రులు గాంధీభవన్‌లో అందుబాటులో ఉండేలా కాంగ్రెస్ పెద్దలు షెడ్యూల్ రూపొందించారు. సచివాలయంలో మంత్రులు తమ డిపార్టమెంట్ పనులతో బిజీబిజీగా ఉంటారు. కాబట్టి ప్రజలు సచివాలయానికి వెళ్ళినా మంత్రులను కలిసే అవకాశం పెద్దగా ఉండదు . సమస్యలు తెలుసుకునే అవకాశం ఉండదు.

అందుకే మంత్రులను కలిసే వెసులుబాటు ఉండాలి, ప్రజల సాధక బాధకాలు చెప్పుకునే సౌలభ్యం ఉండాలనే ఉద్దేశంతో గాంధీభవన్లో వారానికి ఇద్దరు మంత్రులు అందరికీ అందుబాటులో ఉంటారని పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ప్రకటించారు. వారంలో ఇద్దరు మంత్రులు పక్కాగా గాంధీభవన్‌కు వస్తారు,ప్రజల సమస్యలు తెలుసుకుంటారు, ప్రజలిచ్చే అర్జీలను తీసుకుంటారు, సమస్యలను పరిష్కరిస్తారనే ఉద్దేశంతో గాంధీభవన్‌లో ఆయన మంత్రుల ప్రోగ్రామ్స్ ను ఏర్పాటు చేశారు.వారంలో ప్రతి బుధవారం, శుక్రవారం గాంధీభవన్‌లో మంత్రులు అందుబాటులో ఉంటారని పీసీసీ ఛీఫ్ షెడ్యూల కూడా ఖరారు చేశారు. దానికి తగ్గట్లే ఆరంభంలో కొన్ని వారాలు వారానికి ఇద్దరు చొప్పున మంత్రులు వచ్చారు ప్రజల సమస్యలను విన్నారు. అర్జీలు స్వీకరించారు. సంబంధిత అధికారులు, అదేవిధంగా జిల్లా కలెక్టర్లతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. మొదట్లో వారానికి ఇద్దరు మంత్రులు వచ్చేవారు. అది కాస్త తర్వాత వారానికి ఒకే మంత్రి అయ్యారు. మంత్రులు వచ్చినప్పుడు గాంధీభవన్‌కు పెద్ద ఎత్తున ప్రజలు చేరుకొని తమ ఇబ్బందులు చెప్పుకునేవారు. మంత్రులు వాటి పరిష్కారానికి చొరవ తీసుకోవడంతో గాంధీభవన్ కి వెళ్తే సమస్యలు పరిష్కారం అవుతాయన్న నమ్మకం ప్రజల్లో ఏర్పడింది.తీరా చూస్తే కొన్ని వారాల నుండి మంత్రులు గాంధీభవన్‌కు రావడం లేదు. పీసీసీ అధ్యక్షుడు కూడా మంత్రులను గాంధీభవన్ కి తీసుకువచ్చే అంశంపై సీరియస్‌గా దృష్టి పెట్టడం లేదనే చర్చ జరుగుతుంది. స్వయంగా తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ప్రజల సమస్యలు పరిష్కారం అవుతాయనే ఉద్దేశంతో కార్యక్రమం మొదలుపెడితే.. కొద్ది కాలంగా మంత్రులు గాంధీభవన్‌కు రాకపోతుండటంతో ప్రజలు కూడా అటు వైపు రావడం మానేస్తున్నారు. ఇక సమస్యలు చెప్పుకుందామని సచివాలయానికి వెళ్తే తమ శాఖల పనుల మీద మంత్రులు బిజీగా ఉంటున్నారంట. లేకపోతే సంబంధిత మంత్రులు ప్రజలు వెళ్లిన సమయంలో అందుబాటులో ఉండడం లేదంట. కొన్ని సందర్భాల్లో మంత్రులు ఉన్నా మంత్రుల సిబ్బంది తమను కలవనీయకుండా అడ్డుకుంటున్నారని జనం విమర్శిస్తున్నారు.ఓ వైపు గాంధీభవన్ కు మంత్రులు రాకపోవడం.. మరోవైపు సచివాలయంకి వెళ్తే మంత్రులు దొరకకపోవడంతో.. సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కార్యకర్తలు, సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతున్నారట.

గాంధీభవన్‌కు మంత్రులు వచ్చేలా మరోసారి పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ చొరవ తీసుకొని, రెగ్యులర్‌గా వారానికి రెండు రోజులు మంత్రులు అందుబాటులో ఉండేలా చూస్తే సమస్యలు పరిష్కారం అవుతాయని పార్టీ వర్గాలు అంటున్నాయి. అంతేకాకుండా నెలారెండు నెలలకు ఒకసారైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గాంధీభవన్ కు వచ్చేలా మహేష్ కుమార్ గౌడ్ చొరవ చూపితే ప్రజా సమస్యలు వేగవంతంగా పరిష్కారం అవుతాయని రాజకీయ వర్గాల్లో టాక్ వినిపిస్తుంది.మొత్తానికి గాంధీభవన్‌కు మంత్రుల షెడ్యూల్ తప్పడంతో?కాంగ్రెస్ ఏ పని తలపెట్టినా ఆరంభ శూరత్వమే అవుతుందనే చర్చ పొలిటికల్ సర్కిల్లో జరుగుతుంది. మరి గాంధీభవన్ కు మళ్లీ మంత్రులను రప్పించి ఆ విమర్శలను పీసీసీ చీఫ్ తిప్పికొడతారా? కొన్ని వారాలుగా గాంధీభవన్‌లో దర్శనమివ్వని మంత్రులు మళ్లీ రీ ఎంట్రీ ఇస్తారా? అన్నది చూడాలి.

# కొండపై డ్రోన్ కలకలం

తిరుమల, ఏప్రిల్ 16,తిరుమల కొండలపై విమానాలు తరచూ ఎగురుతుండటం ఈ మధ్యకాలంలో సర్వ సాధారణమైంది.ఏకంగా శ్రీవారి ఆలయం సమీపంలోనే విమానాల రాకపోకలు సాగించడం భక్తుల కంటపడుతోంది.ఆనంద నిలయం పైనా ఎయిర్ క్రాఫ్ట్ ప్రయాణం భక్తులను కలవరపెడుతోంది. అయితే.. తిరుమల కొండపై విమానాలు ఎగరడం ఆగమ శాస్త్ర విరుద్ధమన్న చర్చ ఎప్పటినుంచో జరుగుతోంది. దీంతో తిరుమల హిల్స్ నో ఫ్లయింగ్ జోన్ గా ప్రకటించాలన్న డిమాండ్ కూడా ఎప్పటినుంచో వినిపిస్తోంది. తిరుమల కొండపై ఆకాశమార్గాన విమాన విహంగం అటుంచితే ఇప్పుడు డ్రోన్ ఎగరడం సంచలనంగా మారింది. ఏడాది క్రితం మాడ వీధుల్లో డ్రోన్ ఎగరడం ఆ తర్వాత వెలుగులోకి రావడంతో టీటీడీ చర్యలు చేపట్టింది.ఇప్పుడు తాజాగా ఓ యూట్యూబర్ తిరుమలలో డ్రోన్ కెమెరా తో చిత్రీకరించడం భద్రతా వైఫల్యాలను మరోసారి ఎత్తిచూపింది. రాజస్థాన్ కు చెందిన ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయ పరిసరాల ప్రాంతాల్లో 10 నిమిషాల పాటు నింగిలో డ్రోన్ తో షూట్ చేశాడు. వెంటనే సమాచారం తెలుసుకున్న విజిలెన్స్ అధికారులు.. యువకుడిని అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగుర వేసినట్లు విజిలెన్స్ అధికారులు గుర్తించారు.రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన అన్షుమన్ తరెజా అను ఓ యూట్యూబర్ శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న హరినామ సంకీర్తన మండపం వద్ద డ్రోన్ ఎగురవేసినట్లు టీటీడీ విజిలెన్స్ సిబ్బంది తెలిపారు. వెంటనే అతనిని అదుపులోకి తీసుకుని డ్రోన్ స్వాధీనం చేసుకుని పోలీసులకు అప్పగించినట్లు ప్రకటనలో తెలిపారు. కాగా, ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# తుంగతుర్తి ఎస్సీ బాలికల హాస్టల్ లో ఏసీబీ సోదాలు

సూర్యాపేట తుంగతుర్తిలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో అవకతవకలపై ఏసీబీ అధికారులు విచారణ ప్రారంభించారు. విచారణ వివరాలను ఏసీబీ డీఎస్పీ జగదీష్ చందర్ మీడియా ముందు వెల్లడించారు. హాస్టల్లో అవకతవకలు జరుగుతున్నాయని సమాచారం రావడంతో ఆకస్మిక తనిఖీ చేశాం. హాస్టల్ అడ్మిషన్ లో 51 విద్యార్థులను రిజిస్టర్ చేసి 25 మందికి భోజనం అందిస్తున్నారు. వసతి గృహంలో వార్డెన్, సిబ్బంది విద్యార్థులకు అందుబాటులో ఎల్లవేళలా ఉండాలి. అడ్మిషన్ రిజిస్టర్ సరిగా లేదు. మొత్తం అస్తవ్యస్తంగా ఉంది. విద్యార్థులకు అందించే భోజన వసతులు సరిగా లేవు. వసతి గృహానికి సంబంధించిన రిజిస్టర్లు, మెయింటెన్ రిజిస్టర్లు లేవు. వసతి గృహంలో వార్డెన్ మార్తమ్మ విధుల పట్ల నిర్లక్ష్యం వహించారని అన్నారు. -ప్రభుత్వ ఉద్యోగులు చేయవలసిన పనులకు డబ్బులు డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీనెంబర్ 1064కు ఫిర్యాదు చేయండి. ఫిర్యాదు చేసిన వారి పేర్లు గోప్యంగా ఉంటాయి. వార్డెన్ మార్తమ్మపై విచారణ పూర్తి చేసి తగు చర్యల నిమిత్తం ఏసీబీ డీజీపీకి నివేదికను పంపుతామని అన్నారు.

# మే 15 నుంచి సరస్వతి పుష్కరాలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధిఏప్రిల్ 16,**తెలంగాణలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం క్షేత్రంలో సరస్వతీ నది పుష్కరాలకు ఏర్పాట్లు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ పుష్కరాల కోసం దేవాదాయ శాఖ రూ.25 కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది. పుష్కరాలకు లక్షల మంది భక్తులు తరలివచ్చే అవకాశమున్నందున వారి కోసం స్నాన ఘట్టాల నిర్మాణం, రోడ్ల విస్తరణ, డ్రైనేజీల నిర్మాణం వంటి మౌలిక సదుపాయాలు కల్పించేలా ఏర్పాటు చేయాలని మంత్రి కొండా సురేఖ అధికారులకు సూచించారు. 2025 మే 15న సూర్యోదయంతో పుష్కర పుణ్యస్నానాలు ప్రారంభమవుతాయి.. మే 26 వరకు కొనసాగుతాయని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఏడాదికి ఓ నదికి పుష్కరాలు వస్తాయ్. 2025లో సరస్వతీ నదికి పుష్కరాలొస్తున్నాయ్.పూర్వం పుష్కరుడు అనే బ్రాహ్మణుడు శివుడి కోసం తపస్సు ఆచరించాడు. భక్తికి మెచ్చి ప్రత్యక్షమైన శివుడు ఏదైనా వరం కోరుకోమని అడిగాడు. ఓ దేవా జీవులు చేసిన పాపాలతో నదులన్నీ అపవిత్రమవుతున్నాయి. నదులు పునీతమైతే ప్రజలు సుభిక్షంగా ఉంటారు ఆ శరీర స్పర్శతో నదులు పునీతం అయ్యేలా వరం ఇమ్మని అడిగాడు. నువ్వు ఏ నదిలోకి ప్రవేశిస్తే ఆ నది పునీతం అవుతుందనే వరం ఇచ్చాడు శివుడు. అలా పుష్కరుడు ఏడాదికి ఓనదిలో ప్రవేశిస్తాడు. అది కూడా బృహస్పతి రాశి మారిన సమయంలో. ఏడాదికి ఓ రాశిలోకి పరివర్తనం చెందుతాడు బృహస్పతి. మొదటి 12 రోజులను ఆది పుష్కరాలుగా, చివరి 12 రోజులను అంత్య పుష్కరాలుగా నిర్వహిస్తారు. బృహస్పతి ఒక్కో రాశిలో ప్రవేశించినప్పుడు క్రమ పద్ధతిలో పుష్కరాలు జరిగేలా రూపొందించారు పండితులు. గురువు మేష రాశిలో ప్రవేశించినప్పుడు గంగానదికి, వృషభ రాశిలో ప్రవేశి స్తే నర్మదానది, మిథునంలో ప్రవేశిస్తే సరస్వతి, కర్కాటకంలో ఉన్నప్పుడు యమునానది, సింహరాశిలో ప్రవేశిస్తే గోదావరి నదికి..ఇలా ఒక్కో రాశిలో ప్రవేశించినప్పుడు ఒక్కో నదికి పుష్కరాలు జరుగుతాయి. అలా ఈ ఏడాది సరస్వతీ నది పుష్కరాలు మే 15 నుంచి 26 వరకు జరుగుతాయిముక్తీశ్వర లింగానికి వున్న నాసిక రంధ్రాల గుండా ఎంత నీరు పోసినా బయటికి రాకుండా భూమార్గంలో ప్రవహించి సరస్వతి నదిరూపంలో గోదావరి, ప్రాణహిత నదులతో కలిసి త్రివేణి సంగమంగా ఏర్పడిందని చెబుతారు. అందుకే సరస్వతీ నదికి గుప్త కామినీ అనే మరో పేరుంది. కాశీ క్షేత్రంలానే కాళేశ్వరం కూడా పిండ ప్రదానానికి ముఖ్యమైన క్షేత్రం అని చెబుతారు. కాశీ కి వెళ్ల లేని వాళ్ళు ఇక్కడ గోదావరి-ప్రాణహిత-సరస్వతి నదుల త్రివేణి సంగమ స్థానంలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. ప్రయాగ్‌రాజ్‌లోని త్రివేణి సంగమంలో గంగా, యమున మరియు సరస్వతి నదుల సంగమం ఉంది కానీ ఇక్కడ సరస్వతి నది అంతర్వాహిని. ఇంకా గుజరాత్ దగ్గర సిద్ధపూర్, మానా దగ్గర కూడా సరస్వతి పుష్కరాలు జరుగుతాయి. సరస్వతి నది హిమాచల్ ప్రదేశ్‌లోని శివాలిక్ కొండల నుంచి ప్రారంభమై, హర్యానా, రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల గుండా ప్రవహించి కచ్ సింధుశాఖ వద్ద అరేబియా సముద్రంలో కలుస్తుంది.

# సీజ్ చేసిన మద్యం ధ్వంసం

కరీంనగర్ మద్యాన్ని అనధికారికంగా తరలించే వారి నుంచి స్వాధీనం చేసుకున్న మద్యాన్ని పోలీసు అధికారుల సమక్షంలో ధ్వంసం చేశారు.కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండల పరిధిలో ఎన్నికల కోడ్ సమయంలో స్వాధీనం చేసుకున్న మద్యంతో పాటు, గత రెండేళ్ల కాలంలో వివిధ కేసుల్లో పట్టుబడిన మద్యాన్ని మంగళవారం గన్నేరువరం పోలీస్ స్టేషన్ వేనుకలో నేలపాలు చేశారు. గన్నేరువరం ఎస్సై తాండ్ర నరేష్ , ఎక్సైజ్ ఎస్సై శ్రీకాంత్ అద్వర్యంలో ద్వంసం చేశారు . ఈ సందర్భంగా ఎస్సై తాండ్ర నరేష్ మాట్లాడుతూ గత రెండేళ్లలో మండల పరిదిలో అక్రమ మద్యం తరలింపు కేసులు నమోదు చేసి, 478 మద్యం క్వాటర్ బాటిల్స్ ను సీజ్ చేసినట్లు తెలిపారు.

# సురానా సంస్థలపై ఈడీ దాడులు

సికింద్రాబాద్.. సురానా గ్రూప్స్ అధినత నరేంద్ర సురానా ఇంట్లో ఈ డి సోదాలు జరుపుతున్నారు.డైమండ్ పాయింట్లోని అరిహంత్ ఎంక్లేవ్ లోని ఆయన నివాసం వద్ద ఈడి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. ఉదయం నాలుగు గంటల నుండి నరేంద్ర సురాణా ఇంట్లో సోదాలు చేస్తున్నట్లు తెలుస్తుంది.సోలార్ వ్యాపారంలో ఉన్న సూరన గ్రూప్స్

మనీలాండరింగ్ కు పాల్పడినట్లు గుర్తించి సోదాలు నిర్వహిస్తున్నారు. బ్యాంకుల నుండి రుణాల చెల్లింపు ఎగవేతకు సంబంధించి సిబిఐ కేసు నమోదు చేసిన నేపథ్యంలో ఈడి అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు.

# పేదల కు సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరం

# ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర రెడ్డి

ఎమ్మిగనూరు ఏప్రిల్ 16 పేదలకు అపత్కాలంలో సీఎం రిలీఫ్ ఫండ్ ఓ వరమని కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు టీడీపీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే నివాసంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆసుపత్రు లలో చికిత్స పొందిన 15 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజురైన రూ.28లక్షల 73 వేల739 విలువ గల చెక్కులను ఆయన పంపిణీ చేశారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ వేలాది మంది పేద, మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయ నిధి ద్వారా ఆర్థిక చేయూతనందించడం జరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలలలో 32 మంది పేదలకు వైద్య సేవల కోసం సీఎం సహాయనిధి ద్వారా 50లక్షల చెక్కులు అందించినట్లు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు.

# కాక రేపుతున్న మంత్రి పదవులు

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16, కేబినెట్ విస్తరణ తెలంగాణ కాంగ్రెస్‌లో కాక రేపుతోంది. మంత్రి పదవులపై లుకలుకలు మొదలయ్యాయి. మాకంటే మాకంటూ కేబినెట్ బెర్త్ కోసం కర్చీఫ్ వేస్తున్నారు ప్రముఖులంతా. ఉగాదికే జాబితా వస్తుందనుకుంటే.. అది కాస్తా ఆలస్యం అవుతుండటంతో రచ్చ రాజుకుంటోంది. ఆ ఉక్కబోత భరించలేక ఆశావహులు ఒక్కొక్కరిగా నోరు జారుతున్నారు. బహిరంగంగానే బయటపడుతున్నారు. ఇప్పటికే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి.. మాజీ మంత్రి జానారెడ్డిని టార్గెట్ చేయగా.. లేటెస్ట్‌గా ప్రేమ్ సాగర్ రావు.. ఓ కుటుంబాన్ని కార్నర్ చేస్తూ సంచలన కామెంట్స్ చేశారు. కాంగ్రెస్‌లో కలకలం రేపారు.మంత్రి పదవిని అడ్డుకుంటూ.. తన గొంతు కోసేందుకు ఓ కుటుంబం ప్రయత్నిస్తోందంటూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. గొంతు కోస్తే ఊరుకోబోనని.. కుటిల యత్నాలను తిప్పికొడతానని హెచ్చరించారు. పార్టీని కష్టకాలంలో కాపాడిన వారికి అవకాశాలు కల్పించాలని.. ఉమ్మడి అదిలాబాద్ జిల్లాకు అన్యాయం చేయవద్దన్నారు. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కాంట్రవర్సీ కామెంట్స్ చేశారు. ప్రేమ్ సాగర్ రావు టార్గెట్ చేసింది ఎవరిననే చర్చ జరుగుతోంది తెలంగాణలో.రాజగోపాల్‌రెడ్డి గురించే ప్రేమ్‌సాగర్ అలా అన్నారని కొందరు అంటున్నా.. అది కరెక్ట్ కాదని తెలుస్తోంది. ఆయన మాట్లాడింది ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రాజకీయాల గురించేనని చెబుతున్నారు. ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామినే తన మంత్రి పదవికి చెక్ పెడుతున్నారనేది ప్రేమ్ సాగర్ వ్యాఖ్యల అంతరార్థం అంటున్నారు. వివేక్‌తో పాటు కుటుంబంలో ఆయన సోదరుడు వినోద్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నారు. కొడుకు వంశీ.. ఎంపీగా కొనసాగుతున్నారు. వివేక్ గతంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లారు. ఆ తర్వాత బీజేపీకి మారారు. ఇప్పుడు కాంగ్రెస్‌లో ఉన్నారు. అందుకే ఆయన్ను టార్గెట్ చేస్తూ.. అన్ని పార్టీలు తిరిగి వచ్చిన వారు మంత్రి పదవి అడుగుతున్నారంటూ కామెంట్స్ చేశారు. ఉమ్మడి జిల్లా కోటాలో కేబినెట్ రేసులో ప్రేమ్ సాగర్‌కు వివేక్ నుంచి పోటీ ఉంది. ఆ ఫ్యామిలీ గుత్తాధిపత్యం కోసమే.. తన కేబినెట్ బెర్త్ కన్ఫామ్ కాకుండా అడ్డుకుంటున్నారనేది ప్రేమ్ సాగర్ రావు అక్కసుగా తెలుస్తోంది.పెద్దలు జానారెడ్డిని రాజగోపాల్‌రెడ్డి టార్గెట్ చేసిన మరుసటి రోజే ప్రేమ్ సాగర్ రావు సైతం బహిరంగ ఆరోపణలు చేయడం కాంగ్రెస్ పార్టీలో కాస్త కుదుపు వచ్చినట్లైంది. కేబినెట్ విస్తరణ లేట్ అవుతున్నా కొద్దీ.. ఇలాంటి పరిస్థితులే తలెత్తుతాయని.. అందుకే వీలైనంత తొందరగా ఆ పని పూర్తి చేయాలని అధిష్టానానికి మెసేజ్‌లు వెళ్తున్నాయట. నల్గొండలో రాజగోపాల్‌రెడ్డి బలమైన నాయకుడు. ఆదిలాబాద్ జిల్లాలో ప్రేమ్ సాగర్ రావు తిరుగులేని నేత. వారికి మంత్రి పదవులు ఇవ్వడంపై పార్టీ పెద్దలెవరికీ అభ్యంతరం ఉండకపోవచ్చు. జానారెడ్డి ప్రస్తుతం రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఆయన కుమారుడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆయన ఈయన్ను అడ్డుకోవడం అనేది టీ కప్పులో తుఫాను లాంటి వివాదమే తప్ప అంత పెద్దగా చూడాల్సిన అవసరం లేదని అంటున్నారు. ఆదిలాబాద్‌లో మాత్రం ప్రాబ్లమ్ కాస్త సీరియస్ గానే ఉన్నట్టుంది. ప్రేమ్ సాగర్ రావు ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాంగ్రెస్‌కు పెద్ద దిక్కుగా ఉన్నారు. ఆయన్ను సంతృప్తి పరచాల్సిన అవసరం ఎంతైనా ఉందంటున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఇంకా ఎవరికీ మంత్రి పదవి దక్కలేదు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, చెన్నూర్‌ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు మంత్రి పదవుల రేసులో ఉన్నారు. ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దాదాపు 14 సంవత్సరాలుగా పార్టీని అంటి పెట్టుకుని ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో అందరూ కాంగ్రెస్ పార్టీని వీడిపోయినా ఆయన మాత్రం పార్టీ కోసం ఉన్నారు. ఉమ్మడి జిల్లాలో పార్టీ సజీవంగా ఉందంటే అది ప్రేంసాగర్‌రావు కృషి వల్లనే అని కాంగ్రెస్ క్యాడర్ భావిస్తారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో 66వేలకుపైగా భారీ మెజార్టీతో విజయం సాధించారు. కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు ప్రధానంగా గడ్డం వివేక్ నుంచి పోటీ వస్తోంది. ఆయన ఎస్సీ నేత కావడంతో ప్లస్ గా మారింది. అయితే పలుమార్లు పార్టీ మారి వచ్చారు. ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలచిన వెడ్మ బొజ్జు కూడా గిరిజన కోటాలో తనకు పదవి వరిస్తుందనే ఆశతో ఉన్నారు.సామాజిక సమీకరణాలతో తన సీనియార్టీని.. పార్టీకి చేసిన సేవలను గుర్తించకపోతే ఊరుకునేది లేదని ప్రేమ్ సాగర్ రావు బహిరంగంగానే చెబుతున్నారు. మరో వైపు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కూడా తనకు మంత్రి పదవి ఇవ్వాల్సిందేనని అంటున్నారు. తనకు పదవి రాకుండా.. చేసేందుకు జానారెడ్డి ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తున్నారు.తెలంగాణ మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు అయిపోయిందని అనుకులోనేలోపే కొత్త కొత్త అడ్డంకులు వచ్చేశాయి. ఉగాది రోజున సీఎం రేవంత్ రెడ్డి గవర్నర్ ను కలవడంతో మూడో తేదీన మంత్రి వర్గ విస్తరణ ఉంటుందని అందరూ మానసికంగా రెడీ అయిపోయారు.

ఎవరెవరికి బెర్తులన్నదానిపై కాంగ్రెస్ లో చర్చోపచర్చలు జరిగాయి. కానీ ఆ మూడో తేదీ దాటి పది రోజులు అయినా హైకమాండ్ నుంచి ఎలాంటి సమాచారం రావడం లేదు. ఈ లోపు పార్టీ నేతుల ఎవరికి వారు తమకు పదవులు ఇవ్వాల్సిందేనన్న డిమాండ్లపై తెరపైకి వస్తున్నారు. ఒకరికి పదవి ఇచ్చి మరొకరికి ఇవ్వకపోతే అసంతృప్తి పెరిగి పుట్టి మునిగిపోతుందని అసలు మంత్రి వర్గ విస్తరణనే కాంగ్రెస్ హైకమాండ్ ఆలస్యం చేస్తోందన్న

# ఉద్యోగులకు ఇంకా అందని జీతాలు

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16, తెలంగాణలో ప్రభుత్వ ఉద్యోగులకు జీతాల చెల్లింపులో ఆలస్యం అవుతోంది. ఫలితంగా చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొందరు బ్యాంక్ ఈఎంఐలు కట్టడానికి ప్రైవేట్ ఫైనాన్సర్ల దగ్గర అధిక వడ్డీకి డబ్బులు తెచ్చుకుంటున్నారు. గత పదేళ్లుగా జీతాలు రావడం చాలా ఆలస్యం అవుతోందని ఉద్యోగులు చెబుతున్నారు. తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోందని.. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల వ్యాఖ్యానించారు. రాష్ట్రానికి వచ్చే ఆదాయం ఖర్చులకు సరిపోవడం లేదని, దీనివల్ల జీతాలు చెల్లించడంలో ఆలస్యం జరుగుతోందని చెప్పారు. ఇటు ఎన్నికల హామీలను నెరవేర్చడానికి, సంక్షేమ పథకాలకు నిధులు కేటాయించాల్సి రావడంతో ప్రభుత్వంపై ఆర్థిక భారం పెరిగింది.గతంలో ప్రభుత్వం తీసుకున్న భారీ రుణాల వల్ల ఇప్పుడు వాటి వాయిదాలు, వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ఇది రాష్ట్ర ఖజానాపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ముఖ్యంగా రైతు రుణమాఫీ, ఇతర పథకాల కోసం తీసుకున్న రుణాలు చెల్లింపులకు ఆటంకం కలిగిస్తున్నాయికొన్నిసార్లు కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి రావాల్సిన నిధులు ఆలస్యం అవుతున్నాయి. ఇది కూడా ఉద్యోగుల జీతాల చెల్లింపుపై ప్రభావం చూపుతుందని అధికారులు చెబుతున్నారు..రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య పెరగడం, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు పెన్షన్లు చెల్లించాల్సి రావడంతో.. జీతభత్యాల కోసం ఎక్కువ నిధులు అవసరమవుతున్నాయి. ఇటీవల పదవీ విరమణ వయస్సు పెంచినప్పటికీ, రాబోయే సంవత్సరాల్లో పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పదవీ విరమణ చేయనుండటంతో పెన్షన్ల భారం మరింత పెరిగే అవకాశం ఉంది.ఉద్యోగులకు వేతన సవరణ (ఖఖీఅ), కరువు భత్యం (ఆం) పెంపుదల వంటి అంశాలు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని అమలు చేస్తే జీతాల చెల్లింపులకు మరింత ఎక్కువ నిధులు అవసరమవుతాయి. ఇది రాష్ట్ర ఖజానాపై మరింత ప్రభావం చూపే అవకాశం ఉంది.కొన్నిసార్లు నిధుల నిర్వహణలో సరైన ప్రణాళిక లేకపోవడం లేదా ఇతర కారణాల వల్ల కూడా జీతాల చెల్లింపులో ఆలస్యం జరుగుతోందని తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో తెలంగాణ ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులను అధిగమించడానికి ప్రయత్నిస్తోంది. ఉద్యోగులకు జీతాలు సకాలంలో చెల్లించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది..ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఉద్యోగులకు అన్ని వాస్తవాలు తెలియజేసి, ఆర్థిక పరిస్థితులపై వారితో చర్చించడానికి సిద్ధంగా ఉన్నట్లు ఇటీవల తెలిపారు.జూన్ 2021 నాటి సమాచారం ప్రకారం.. తెలంగాణలో దాదాపు 9.21 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఇందులో రెగ్యులర్, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, పెన్షనర్లు ఉన్నారు..తెలంగాణలో విద్యాశాఖ, హోంశాఖ, వైద్యారోగ్య శాఖ, రెవెన్యూ శాఖల్లో ఎక్కువ మంది ప్రభుత్వ ఉద్యోగులు ఉన్నారు. ఈ శాఖల ఉద్యోగుల జీతాల కోసం ఎక్కువ నిధులు ఖర్చు అవుతున్నాయి.

# వరి ఉత్పత్తిలో తెలంగాణ టాప్
# 50 లక్షల టన్నుల బియ్యం మిగులు

హైదరాబాద్‌ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16, ఈ ఏడాది దేశంలోనే వరి ఉత్పత్తిలో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలిచిందని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. ఈ సంవత్సరం దాదాపు 280 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి జరిగిందని, ఇది ఒక రికార్డు అని ఆయన తెలిపారు. ఈ ఘనతకు రైతుల కృషి, అనుకూలమైన వాతావరణ పరిస్థితులు, ప్రకృతి సహకారం, కొత్త వరి రకాలు అందుబాటులో ఉండటం కారణమని చెప్పారు. రైతాంగానికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, సన్న రకాలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్‌తో పాటు ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రాష్ట్ర ప్రజల స్థానిక అవసరాలకు ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సన్న బియ్యం పంపిణీ కోసం ఉద్దేశించిన బియ్యం, కేంద్ర నిల్వల కోసం 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం కేటాయించిన తర్వాత కూడా, రాష్ట్రంలో ఇంకా 50 నుంచి 60 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం మిగులు ఉంటుందని మంత్రి వెల్లడించారు. ఈ మిగులు ధాన్యాన్ని మార్కెట్ చేయడానికి అన్వేషణలో భాగంగా, ఆగ్నేయ ఆసియాలోని ఫిలిప్పీన్స్‌కు తెలంగాణ బియ్యాన్ని ఎగుమతి చేయడానికి ఆ దేశ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా ఏడాదికి 10 లక్షల మెట్రిక్ టన్నుల దొడ్డు బియ్యాన్ని ఎగుమతి చేసే అవకాశం ఉందని ఆయన పేర్కొన్నారు. దొడ్డు రకాలలో ముఖ్యమైన ఎంటియు-1010 మరియు ఐఆర్-64 రకాలను రాష్ట్రంలో విస్తృతంగా సాగు చేస్తున్నారని, వీటికి ఫిలిప్పీన్స్‌లో అధిక డిమాండ్ ఉందని ఆయన తెలిపారు.వరి సాగులో ఇటీవల రైతులు ఆదరిస్తున్న నేరుగా విత్తే పద్ధతి, రోజు విడిచి రోజు నీరు పెట్టే విధానం, తక్కువ రసాయనాలు కలిగిన వరి రకాలను ఉత్పత్తి చేయడంపై రైతులను ప్రోత్సహించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలకు మంత్రి సూచించారు. ఆధునిక బియ్యం మిల్లులను ఒక డెమో రూపంలో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసి రైతులకు, యువతకు శిక్షణ ఇచ్చి ఆధునిక పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ.. ఫిలిప్పీన్స్ దేశం ఎప్పటికీ దిగుమతి చేసుకునే దేశమేనని, ఆ దేశాన్ని తెలంగాణ బియ్యానికి అనుకూలమైన మార్కెట్‌గా గుర్తించి చర్యలు తీసుకుంటే తెలంగాణలో పండుతున్న బియ్యం నిల్వలకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని చెప్పారు. ప్రభుత్వం వరి ధాన్యం సేకరణ కేంద్రాల నుంచి బియ్యం ఔత్సాహిక ఎగుమతిదారులకు సరఫరా చేస్తే ప్రభుత్వానికి అయ్యే ఖర్చుకు సమానంగా ఔత్సాహికదారులకు ఇచ్చినట్లయితే ప్రభుత్వంపై ఎలాంటి ఆర్థిక భారం పడకుండానే ఎగుమతులను ప్రోత్సహించే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

## ఏపీ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గా అంజనీ కుమార్ నియామకం

సీనియర్ ఐపీఎస్ అధికారి అంజనీ కుమార్ కు కీలక పదవి దక్కింది ఆంధ్రప్రదేశ్ జైళ్ల శాఖ డైరెక్టర్ జనరల్ గా నియామకం అయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ఇటీవల ఏపీకి వచ్చారు సీనియర్ ఐపీఎస్ అధికారి అంజనీ కుమార్.అయితే ఈ నేపథ్యంలోనే తెలంగాణ నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వెళ్లిన సీనియర్ ఐపీఎస్ అంజనీ కుమార్ కు పోస్టింగ్ ఇచ్చింది చంద్రబాబు నాయుడు సర్కార్. ఏపీ జైల శాఖ డైరెక్టర్ జనరల్ గా అంజనీ కుమార్ నియామకం అయ్యారు. ఏపీ రోడ్ సేఫ్టీ అథారిటీ చైర్మన్ గా అభిలాష బిష్త్ ను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# రేషన్ కార్డ్ స్టేటస్ ఇలా చెక్ చేసుకోండి

నల్గొండప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16,తెలంగాణలో కొత్త రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం జారీ చేయడానికి అన్ని ఏర్పాట్లు చేసింది. ఇప్పటికే అర్హత గల వారి నుంచి దరఖాస్తులను స్వీకరించింది. తొలుత గ్రామ సభల్లోనూ, ఆ తర్వాత మీ సేవా కేంద్రాల ద్వారా తెలుపు రంగు రేషన్ కార్డు కోసం లక్షలాది మంది ప్రజలు దరఖాస్తు చేసుకున్నారు. కానీ దరఖాస్తు చేసుకుని నెలలు గడుస్తున్నా దాని స్టేటస్ మాత్రం తెలియక ప్రజలు ఆందోళన చెందుతున్నారు. తమకు తెలుపు రంగు కార్డు ఈ ప్రభుత్వంలోనైనా వస్తుందా? రాదా? అన్న అనుమానంతో ప్రజలు ఉన్నారు. సంక్షేమ పథకాలు దక్కాలంటే తెలుపు రంగు రేషన్ కార్డు అవసరం కావడంతో వీటికి తెలంగాణ వ్యాప్తంగా అత్యధిక డిమాండ్ ఏర్పడింది. గత పదేళ్ల నుంచి కొత్త రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో లబ్దిదారుల సంఖ్య కూడా భారీగా పెరిగింది. అందిన సమాచారం మేరకు ఆరు లక్షల మందికి పైగానే తెలుపు రంగు రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిసింది. తెలుపు రంగు రేషన్ కార్డు వస్తే విద్య, వైద్యం విషయాల్లో నిర్భయంగా ఉండటమే కాకుండా ఉచిత విద్యుత్తు పాటు ఐదు వందల రూపాయలకే గ్యాస్ సిలిండర్ కూడా లభిస్తుందని ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్నారు. తమ రేషన్ కార్డుల పరిస్థితిని తెలుసుకునేందుకు ప్రజలు తిరిగి మీ సేవా కేంద్రాల వద్ద క్యూకడుతున్నారు. కానీ వారి నుంచి ఎలాంటి సమాచారం అందకపోవడంతో నిరాశతో వెనుదిరుగుతున్నారు అయితే రేషన్ కార్డు స్టేటస్ ను తెలుసుకోవడానికి ప్రభుత్వం సులువైన పద్ధతిని ప్రవేశపెట్టింది. ఇంట్లో ఉండే రేషన్ కార్డు స్టేటస్ ను తెలుసుకునే వీలుంది. ఫోన్ ద్వారానే స్టేటస్ ను తెలుసుకునే వీలుంది. ఫోన్ లో తెలంగాణ ఫుడ్ సెక్యూరిటీ అధికారిక వెబ్ సైట్ అయిన ష్ట్రబిబిజూబ://వజూటబ.బివశ్రీజీనిణజీనిజీ.ఐనీల.తిని/ఈనీనీటూవఇ‌బీతీతిబిఎంఇ‌బి/ ను ఓపెన్ చేయాల్సి ఉంటుంది. స్క్రీన్ మీద కనిపించే రేషన్ కార్డు ఆప్షన్ పై క్లిక్ చేసిన వెంటనే అనేక ఆప్షన్లు కనిపిస్తాయి. అందులో ఈూఅ ంజూజూశ్రీతిఇ‌జీబితినీని ూవజీతీఇ‌ష్ట్ర చేస్తే మీ రేషన్ కార్డు స్టేటస్ తెలుస్తుంది. మీ సేవా అప్లికేషన్ నసెర్చ్ విండో ఓపన్ అవుతుంది. అందులో ముందుగా మీ జిల్లాను సెలెక్ట్ చేసుకుని మీ సేవా బాక్స్ పై అప్లికేషన్ నెంబర్ టైప్ చేసి క్లిక్ చేస్తే మీరు చేసిన దరఖాస్తు పరిశీలనలో ఉందా? లేదా రిజెక్ట్ అయిందా? అన్నది తెలుసుకోవచ్చు.

# నేతలకు రేవంత్ ఫుల్ క్లాస్
# పార్టీలో క్రమశిక్షణపై దృష్టి..

హైదరాబాదప్రజాబలం ప్రతినిధి, ఏప్రిల్ 16, తెలంగాణ కాంగ్రెస్‌లో మంత్రివర్గ విస్తరణ చుట్టూ కొన్ని రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. పార్టీలో అంతర్గత చర్చలపై కొందరు నేతలు బహిరంగంగా ప్రకటనలు చేస్తున్నారు. అధిష్టానానికే వార్నింగ్ ఇస్తున్నారు. చేసులో తనకు పోటీగా ఉన్న సహచర ఎమ్మెల్యేలపై విమర్శలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈ ప్రకటనలపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితీవ్రంగా స్పందించారు. శంషాబాద్‌లోని నోవాటెల్ లో సీఎల్పీ అత్యవసర సమావేశం నిర్వహించారు. ఇందులో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డికి సీఎం క్లాస్ పీకారు.తెలంగాణలో మంత్రివర్గ విస్తరణ చర్చలు ఊపందుకున్న నేపథ్యంలో, కొందరు నాయకులు మంత్రి పదవుల కేటాయింపుపై బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి కొందరు నాయకులను మంత్రులుగా ప్రకటిస్తూ వ్యాఖ్యలు చేశారు. ఈ వ్యవహారం సీఎల్పీ సమావేశంలో చర్చనీయాంశంగా మారింది. ఇలాంటి చర్యలు పార్టీలో గందరగోళాన్ని సృష్టిస్తాయని, నాయకులందరూ క్రమశిక్షణతో వ్యవహరించాలని రేవంత్‌రెడ్డి హెచ్చరించినట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు సంబంధించిన నిర్ణయాలు కాంగ్రెస్ హైకమాండ్ తీసుకుంటుందని సీఎం స్పష్టం చేశారు. మంత్రి పదవుల ఎంపికలో హైకమాండ్ ఇప్పటికే కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుందని వెల్లడించారు. ఈ నేపథ్యంలో, ఎవరిని మంత్రులుగా నియమించాలనే విషయంలో హైకమాండ్ సూచనల మేరకు చర్యలు ఉంటాయని స్పష్టం చేశారు. అందరూ ఈ నిర్ణయాన్ని గౌరవించాలని రేవంత్‌రెడ్డి నాయకులకు సూచించినట్లు సమాచారం. ఈ వ్యాఖ్యలు చామల కిరణ్ కుమార్‌రెడ్డి వంటి నాయకులకు స్పష్టమైన సందేశంగా భావిస్తున్నారు.మంత్రివర్గ విస్తరణ చుట్టూ జరుగుతున్న చర్చలు, అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నాయకుల వ్యాఖ్యలు పార్టీ ఐక్యతను దెబ్బతీసే అవకాశం ఉందని రేవంత్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో, అనవసరమైన ప్రకటనలు, ఊహాగానాలు నాయకులు ఆపాలని, పార్టీలో క్రమశిక్షణ కాపాడాలని ఆయన సూచించారు. తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలో ఉన్న నేపథ్యంలో, ప్రభుత్వం, పార్టీ ఇమేజ్‌ను కాపాడటం అందరి బాధ్యత అని రేవంత్ రెడ్డి నొక్కి చెప్పినట్లు తెలుస్తోంది.సీఎల్పీ సమావేశంలో మంత్రివర్గ విస్తరణతోపాటు, పార్టీలో అంతర్గత విభేదాలను సామరస్యంగా పరిష్కరించేందుకు చర్చలు జరిగాయి. ఈ సమావేశానికి మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు. రాష్ట్రంలో ప్రభుత్వ పనితీరును మెరుగుపరచడం, పార్టీని బలోపేతం చేయడం వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. రేవంత్‌రెడ్డి ఈ సందర్భంగా, అందరూ ఒక్కతాటిపై ఉండి ప్రభుత్వ లక్ష్యాలను సాధించడంలో సహకరించాలని కోరినట్లు తెలుస్తోంది.రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కాంగ్రెస్ పార్టీలో క్రమశిక్షణను నొక్కి చెప్పే ప్రయత్నంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

మంత్రివర్గ విస్తరణ సమయంలో నాయకుల మధ్య అసంతృప్తి, వర్గ పోరు తలెత్తే అవకాశం ఉందని, దీనిని నియంత్రించేందుకు రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని అంటున్నారు. హైకమాండ్ నిర్ణయాలను గౌరవించడం ద్వారా పార్టీ ఐక్యతను కాపాడాలని భావిస్తున్నారని, ఈ సందేశం చామల కిరణ్ కుమార్ రెడ్డితోపాటు ఇతర నాయకులకు కూడా గట్టిగా చేరిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

## 16 వ ఆర్థిక సంఘానికి స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు

అమరావతి రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద స్వయంగా స్వాగతం పలికారు. సచివాలయం మొదటి బ్లాక్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం ? బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఎగ్జిబిషన్ ఏర్పాటు చేసారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వివరిస్తూ వీడియో ప్రదర్శించి ఆర్థిక సంఘం బృందానికి సీఎం వివరించారు. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అందాల్సిన ప్రత్యేక సాయం వంటి అంశాలపై ఫైనాన్స్ కమిషన్ బృందానికి ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు వివరించారు. విభజన అనంతరం రాష్ట్రం ఎదుర్కొన్న ఆర్థిక కష్టాలు, తదనంతర పరిణామాలను కుడా వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం చేయాలని కోరారు. కేంద్రం తగు విధంగా కేటాయింపులు చేసేలా ప్రతిపాదనలు ఇవ్వాలని 16వ ఆర్థిక సంఘాన్ని కోరారు.

# రేవంత్ సర్కారును పడగొట్టేటందుకు సుపారి.?

**హైదరాబాద్‌తెలంగాణ పాలిటిక్స్ లో కొత్త దుమారం**

**హాట్ టాపిక్ గా దుబ్బాక ఎమ్మెల్యే వ్యాఖ్యలు**

**కొత్త కామెంట్స్ పై మంత్రుల ఆగ్రహం**

**ఆ మాటల వెనుక కేసీఆర్ ఉన్నారని విమర్శలు,**

ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు రియల్ ఎస్టేట్ వ్యాపారులు పారిశ్రామిక వేత్తలు డబ్బులు ఇచ్చేందుకు కూడా సిద్ధంగా ఉన్నారంటూ దుబ్బాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నేత కొత్త ప్రభాకర్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు హాట్ టాపిక్?గా మారాయి. ప్రజాస్వామ్య బద్ధంగా ఓటింగ్ ప్రక్రియ ద్వారా ఎన్నికైన ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడంపైనా ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు డబ్బుల అంశాన్ని ఎవరూ ప్రస్తావించలేదు. అయితే కొత్త ప్రభాకర్ రెడ్డి మాత్రం వ్యాపారులు డబ్బులిచ్చేందుకు సిద్ధంగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేయడం కలకలం రేపింది. ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కాంగ్రెస్ ఎమ్మెల్యేలను కొనుగోలు చేసే కుట్ర జరుగుతోందా? అన్న చర్చ మొదలైంది.

అప్పుడు జాతర ఇప్పుడు పాతర,

ఫిరాయింపులను ప్రోత్సహించటంలో కేసీఆర్?కు ఘన చరిత్రే ఉంది. పదేండ్లు అధికారంలో ఉన్నపుడు టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు, నలుగురు ఎంపీలను ప్రలోభాలకు గురిచేసి ఒత్తిడి పెట్టి ఏదో ఒక రూపంలో బీఆర్ఎస్?లోకి లాక్కున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. తాము అధికారంలో ఉన్నపుడు ఎలాంటి పనులుచేసినా చట్టబద్దమే, అంతా న్యాయబద్దంగా చేసినట్లేనని, అదేపనిని తాము ప్రతిపక్షంలో ఉన్నపుడు అధికార పార్టీ చేస్తే రాజ్యాంగవిరుద్ధం, చట్టవ్యతిరేకం, ప్రజాస్వామ్యానికి పాతర అనే విషయాలు గుర్తుకొస్తాయనే విమర్శలున్నాయి. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారిన విషయంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావు చేస్తున్న వ్యాఖ్యలు ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమ పార్టీలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలు చేరినప్పుడు జాతర చేసుకున్న గులాబీ నేతలు.. ఇప్పుడు ప్రజాస్వామ్యానికి పాతరంటూ గగ్గోలు పెడుతుండటం గమనార్హం.

ఎమ్మెల్యేలను కొంటరా:

కొత్త ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారన్న ఆరోపణలు కాంగ్రెస్ వైపు నుంచి వినిపిస్తున్నాయి. ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఎమ్మెల్యేల బలం కేవలం 28 మాత్రమే. అధికారంలోకి రావాలంటే ఇంకా 33 మంది ఎమ్మెల్యేలు కావాలి. ప్రభుత్వాన్ని పడగొట్టడం కాదు కాదా.. కనీసం అవిశ్వాస తీర్మానం పెట్టడానికి సరిపోయేంత బలం కూడా లేదనేది నిష్టుర సత్యం. కానీ పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్ మాత్రం ఈ వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ఉన్నారనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. మొట్టమొదటి సారి డబ్బుల అంశం తెరపైకి రావడం కొత్త దుమారంగా మారింది.

# సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసినమంత్రి పొన్నం ప్రభాకర్

## హుస్నాబాద్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్షా 116 చొప్పున 60 మందికి చెక్కుల పంపిణీ

సైదాపూర్ మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసినమంత్రి పొన్నం ప్రభాకర్
హుస్నాబాద్ కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులకు లక్షా 116 చొప్పున 60 మందికి చెక్కుల పంపిణీ



అనంతర విశాల సహకార పరపతి సంఘం లి. సైదాపూర్ మండలం ఆధ్వర్యంలో సైదాపూర్ లో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన మంత్రి పొన్నం ప్రభాకర్.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ లక్ష్మి కిరణ్, సైదాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంత సుధాకర్, విశాల సహకార పరపతి సంఘం మండల అధ్యక్షుడు కొత్త తిరుపతి రెడ్డి, ఆర్డీవో రమేష్ , ఇతర అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.

ఒకటో తేదీ పోతారం గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించాం.

ఎక్కడైనా అవసరముంటే అదనంగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఇస్తున్నాం.

గత పంట కు సంబంధించిన సన్న వడ్లకు బోనస్ పెండింగ్ బిల్లులు లేవు ఎవరికైనా పేమెంట్ కాకపోతే జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకురండి

ఇప్పుడు కూడా సన్న వడ్లకు 500 బోనస్ ఇస్తున్నాం.

ఎవరు బయట అమ్ముకోవద్దు

అవే వడ్లు సన్న బియ్యం రూపంలో మనకు వస్తున్నాయి.

దేశంలోనే మొదటిసారి తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తుంది.

200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్ అందిస్తున్నాం

రైతులకు రుణమాఫీ పూర్తి చేశాం.

168 కళ్యాణ లక్ష్మి చెక్కులు ఈ మండలానికి వచ్చాయి

గురుకుల పిల్లలకు మెస్ చార్జీలు కాస్మొటిక్ చార్జీలు పెంచడం జరిగింది.

ధాన్యం కొనుగోలు లో ఎక్కడ అదనపు తూకం ఉండదు

రైతులకు ఏ కష్టం రాకుండా చర్యలు తీసుకుంటున్నాం

సన్న బియ్యం పంపిణీ అద్భుతంగా జరిగింది.

మా పైసలతో అంటున్న కేంద్ర ప్రభుత్వం మరి బీజేపీ పాలిత రాష్ట్రాల్లో సన్న బియ్యం ఎందుకు ఇవ్వడం లేదు

సన్న బియ్యం మీ ఇళ్లలోకి వచ్చి భోజనం చేస్తా.

నీళ్ల కొరత ఉంటే చెప్పండి

ధరణి స్థానంలో భూ భారతి చట్టం తెచ్చాం

రెవెన్యూ పరమైన భూపంచాయతీ ఉండద్దు భూమి అంటే ఆత్మగౌరవం అలాంటి పంచాయతీ లు ఇక ఉండదు

ఎస్సీ వర్గీకరణ పై చారిత్రక నిర్ణయం తీసుకున్నాం దేశంలోనే మొదటిసారి చట్టం తెచ్చాం.

బీసీ కుల గణన చేశాం రిజర్వేషన్ల పెంపు చట్టం తెచ్చాం.

ఇందిరమ్మ ఇళ్ల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా జరుగుతుంది

ఇందులో రాజకీయ జోక్యం ఉండదు ఇళ్లు లేని పేదలకు ఇళ్లు మొదటి దశలో 3500 నియోజకవర్గంలో ఉంటుంది.

# రామగుండం పోలీస్ కమిషనరేట్ లో మెగా హెల్త్ క్యాంప్...

## ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించాలి
## రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

గోదావరిఖనినిరంతరం విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి ఎదురయ్యే ఆరోగ్య సమస్యల పట్ల శ్రద్ధ వహించి తగు జాగ్రత్తలు తీసుకోవాలి అని రామగుండం పోలీస్ కమిషనర్ సూచించారు.

రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారులు, సిబ్బంది, హోంగార్డ్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులు, విశ్రాంతి పోలీస్ ఉద్యోగుల కోసం ప్రత్యేక ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కమిషనరేట్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరానికి పోలీస్ కమిషనర్ ముఖ్య అతిధిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.రేని హాస్పిటల్ కరీంనగర్, కేర్ హాస్పిటల్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ హాస్పిటల్ గోదావరిఖని, మాక్స్ విజన్ వరంగల్ ల, మంచిర్యాల ప్రభుత్వం హాస్పిటల్ డాక్టర్ సునీల్, సైకియాట్రిస్ట్ సౌజన్యంతో ఏర్పాటు ఈ ఉచిత మెగా హెల్త్ క్యాంపులో జనరల్ ఫిజిషియన్, కార్డియాలజీ, గైనకాలజీ, ఆర్థోపెడిక్, న్యూరాలజీ, గైనకాలజిస్ట్, సిపిఆర్ స్పెషలిస్ట్, ఆప్తాల్మాలజిస్ట్, కంటి విభాగాలకు చెందిన వైద్య నిపుణులు పోలీస్ సిబ్బందితో పాటు వారి కుటుంబ సభ్యులకు వైద్య పరీక్షలను నిర్వహించారు. అవరమైన సిబ్బంది డాక్టర్ల సూచన మేరకు షుగర్, ఈసిజీ, 2డిఇకో, సిఎఫ్టి, కంటి, దంతలకు సంబందించిన పరీక్షలు నిర్వహించారు. అత్యవసర పరిస్థితులలో ప్రథమ చికిత్స అయిన సిపిఆర్ విధానాన్ని ఎలా చేయాలి అనేది స్పెషలిస్ట్ డాక్టర్లు సిబ్బందికి తెలియజేయడం జరిగింది. సిపి కూడా స్వయంగా సిపిఆర్ చేసే విధానాన్ని చేశారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ కమిషనర్ సైతం కంటి పరీక్షలను నిర్వహించుకున్నారు.× ఈ శిబిరానికి వచ్చిన పోలీస్ సిబ్బందిలో ఎలాంటి వ్యాధులతో భాధపడుతున్నారు. వారు ఎలాంటి జాగ్రత్తలను తీసుకోవాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ వైద్యులను అడిగితెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..... ఈ వైద్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకున్న పోలీస్ సిబ్బంది కేవలం పరీక్షలతో సరిపెట్టుకోకుండా డాక్టర్లు సూచించిన సలహాలను పాటిస్తూ సమయానికి మందులను తీసుకుంటూ సిబ్బంది ఆరోగ్యంగా వుండాలని, ముఖ్యంగా సిబ్బందికి విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్ళు వున్న ఆరోగ్యం కోసం నిరంతరం వ్యాయామం, యోగ చేయడంతో పాటు రోజు వారి జీవితంలో ఆహరపు అలవాట్లలో మార్పు అవసరమని, పోలీస్ సిబ్బంది ఆరోగ్యంగా వుంటే శాంతి భద్రతలు పరిరక్షణతో పాటు, ప్రజలకు మరింత మెరుగైన సేవలందించగలమని, సిబ్బంది రక్షణ, ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అధికారులకు ఉందని , ఈ వైద్య శిబిరంలో సహకరించిన రేని కరీంనగర్, కేర్ హైదరాబాద్, శ్రీకాంత్ డెంటల్ కరీంనగర్, మాక్స్ విషన్ వరంగల్ హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ అభినందనలు తెలిపారు.

ఈ సమావేశంలో అడిషనల్ డిసిపిలు అడ్మిన్ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, ట్రాఫిక్ ఏసీపీ నరసింహులు, ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్ తో పాటు ఎసిపిలు, ఆర్.ఐ లు, ఇన్స్పెక్టర్లు, రామగుండం పోలీస్ కమిషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం, ఆర్.ఎస్.ఐలు ఎస్.ఐలు ఇతర పోలీస్ సిబ్బంది, రెనీ హాస్పిటల్ – కరీంనగర్ డాక్టర్ రవి కుమార్ – సీటీవీఎస్ సర్జన్, డాక్టర్ లతీష్ రెడ్డి – క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్, డాక్టర్ కె. సునీల్ కుమార్ – సైకియాట్రిస్ట్, డాక్టర్ థరోన్ అత్యవసర వైద్యుడు, కార్డియోపల్మోనరీ రిససిటేషన్ సీసీపీర్, కేర్ హాస్పిటల్ డాక్టర్స్ డాక్టర్ ముఖేష్ – కార్డియాలజిస్ట్, డాక్టర్ రమేష్ – న్యూరాలజిస్టు, డాక్టర్ మధు – ఆర్థోపెడిక్ సర్జన్, డాక్టర్ ఫరూక్ – జనరల్ ఫిజిషియన్, డాక్టర్ ఫరియా – గైనకాలజిస్ట్, మిస్టర్ లక్ష్మణ్ – సి పి ఆర్ స్పెషలిస్ట్, మిస్టర్ కిరణ్ – , కేర్ హాస్పిటల్, డెంటల్ హాస్పిటల్ – గోదావరిఖని డాక్టర్ శ్రీకాంత్ – డెంటల్ స్పెషలిస్ట్, మాక్స్ విజన్ – వరంగల్ డాక్టర్ నవీన్ – ఆప్తాల్మాలజిస్ట్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో పిల్లల పై విష ప్రయోగయత్నం..
## తప్పిన పెను ప్రమాదం

ఆదిలాబాద్ ఇచ్చోడ మండలం ధరంపూరి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పిల్లల పై విష ప్రయోగయత్నం కలకలం రేపింది.. విద్యార్థులు త్రాగే నీరు ట్యాంకులో విషం కలిపి, మధ్యాహ్న భోజనపు వంట సామాగ్రికు పురుగుల మందును గుర్తు తెలియని దుండగులు పూసారు.పురుగుల మందు వాసన రావడం మరియు పురుగుల మందు డబ్బా పాఠశాల ఆవరణలో పడి ఉండడంతో అప్రమత్తమైన ప్రధానోపాధ్యాయురాలు పిల్లలను త్రాగు నీరు నల్లాల వైపు వెళ్లనివ్వకపోవడం, మధ్యాహ్న భోజనం వండకపోవడంతో తప్పిన పెను ప్రమాదం విష ప్రయోగం నుండి 30 మంది విద్యార్థులు క్షేమంగా బయట పడడంతో ఊపిరి పీల్చుకున్న తల్లిదండ్రులు, గ్రామస్థులు పాఠశాల ప్రధానపోధ్యాయురాలు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విషం ఎవరు కలిపారు అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అఘోరీ శ్రీనివాస్‌పై సంచలన ఆరోపణలు.
## తనను పెళ్లి చేసుకున్నాడంటూ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు.




హైదరాబాద్‌తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన అఘోరీ శ్రీనివాస్‌పై తెలంగాణ మహిళా కమిషన్‌కు ఫిర్యాదు అందింది. హైదరాబాద్ రాణిగంజ్ బుద్ధ భవన్‌లో ఉన్న మహిళా కమిషన్ కార్యాలయానికి వెళ్లిన కరీంనగర్‌కు చెందిన ఓ మహిళ ఫిర్యాదు చేసింది. అఘోరి శ్రీనివాస్ తనను పెళ్లి పేరుతో వాడుకుని వదిలేశాడంటూ కమిషన్ ఎదుట భాదితురాలు వాపోయింది. తన జీవితాన్ని నాశనం చేశాడని, వర్షిణి అనే మరో యువతిని వివాహం చేసుకున్నాడని ఫిర్యాదులో పేర్కొంది.

అమాయక మహిళల జీవితాలతో చెలగాటం ఆడుతున్న అఘోరీపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరింది. పెళ్లైన విషయం ఎవరికైనా చెప్తే చంపేస్తానని అఘోరీ బెదిరిస్తున్నాడని వాపోయింది. తనలాంటి మహిళలు చాలా మందిని అతను మోసం చేశాడని, అందరూ ధైర్యంగా బయటకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఆమె కోరింది. తన వద్ద డబ్బులు తీసుకుని మానసికంగా హింసించాడని చెప్పింది. నగ్నపూజలు చేయిస్తానని చెప్పి నగదు తీసుకుని మోసం చేశాడని బాధితురాలు చెబుతోంది. కాగా, రూ.9.08 లక్షలు తీసుకుని మోసం చేశాడంటూ సదరు మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు సైబరాబాద్ మోకిలా పోలీసులు కేసు నమోదు చేశారు. 308, 301, 351, 352 బీఎన్ఎస్ సెక్షన్ల కింద కేసు పెట్టారు.

మరోవైపు వర్షిణి తల్లిదండ్రులు, అన్నలు మహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేశారు. వర్షిణిని అఘోరి శ్రీనివాస్ నమ్మించి మోసం చేసి పెళ్లి చేసుకున్నాడని ఆరోపించారు. అతని చెర నుంచి తమ కుమార్తెను ఎలాగైనా కాపాడి అప్పగించాలని బాధితులు కోరారు. కాగా, ప్రస్తుతం మధ్యప్రదేశ్‌లో అఘోరీ శ్రీనివాస్ ఉన్నట్లు పోలీసులు చెబుతున్నారు. ఏదేమైనా అతని ఆగడాలను అరికట్టాలని పలువురు తెలుగు రాష్ట్రాల ప్రజలు రెండు ప్రభుత్వాలను కోరుతున్నారు.

# తెలంగాణ భూభారతి పోర్టల్ ద్వారా ల్యాండ్ రికార్డ్స్ ఎలా చెక్ చేయాలో తెలుసుకుందాం

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన భూభారతి పోర్టల్ ల్యాండ్ రికార్డ్స్ వ్యవస్థలో ఒక విప్లవాత్మకమైన మార్పు తెచ్చేందుకు సిద్ధమైంది. ఈ పోర్టల్ ను సీఎం రేవంత్ రెడ్డి ఏప్రిల్ 14వ తేదీ శిల్పకళా వేదికలో అధికారికంగా ప్రారంభించారు.

ఫీచర్స్ ఏంటో ఇప్పుడు మనం తెలుసుకుందాం:

భూమి రికార్డుల డిజిటలైజేషన్ భూభారతి పోర్టల్ ద్వారా సులభతరం అవుతుంది ముఖ్యంగా భూమికి సంబంధించిన రికార్డులన్నింటినీ డిజిటల్ రూపంలో భూ యజమానుల వివరాలను సైతం తెలుసుకునే అవకాశం ఈ పోర్టల్ ద్వారా కలుగుతుంది.జిపిఎస్ ఆధారిత సర్వే నిర్వహించడం ద్వారా భూముల సరిహద్దులను ఖచ్చితంగా గుర్తించే అవకాశం కలుగుతుంది. తద్వారా భూముల వివాదాలను తగ్గించే వీలు ఉంటుంది.భూధార్ నెంబర్ నెంబర్ ద్వారా భూమిలో వివరాలను సులభంగా గుర్తించే అవకాశం లభిస్తుంది.ఇకపై భూముల రిజిస్ట్రేషన్ లో మ్యుటేషన్లు, అప్పీల్స్, సమీక్షలు, వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చుకోవడము, నాలా రిజిస్ట్రేషన్ వాటి సేవలన్నింటికీ ఇది ఒకే ప్లాట్ ఫారంగా పని చేయనుంది. తద్వారా పలు రకాల భూ సంబంధిత సేవలు సులభతరం కానున్నాయి.

భూమి సంబంధిత వివాదాల వాటి పరిష్కారాలు న్యాయస్థానాలకు వెళ్లకుండానే రెవెన్యూ శాఖ ద్వారా పరిష్కరించేందుకు అప్పీల్స్ వ్యవస్థను కూడా ఇందులో ఏర్పాటు చేయనున్నారు. తద్వారా భూమి వివాదాలు పరిష్కారం అవుతాయి.ప్రస్తుతం భూభారతి పోర్టల్ సేవలు రాష్ట్రంలోని నాలుగు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు విజయవంతమైన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేయనున్నారు.భూభారతి పోర్టల్ ద్వారా ల్యాండ్ రికార్డ్స్ ఎలా చెక్ చేయాలో తెలుసుకుందాం:

భూభారతి పోర్టల్ ద్వారా ఇప్పుడు మీ భూమికి సంబంధించిన వివరాలు తెలుసుకోవడం అనేది చాలా సులభతరం అవుతుంది ముఖ్యంగా. భూభారతి అధికారిక పోర్టల్ ద్వారా మీరు ఈ వివరాలను మీ పట్టా పుస్తకం ద్వారా తెలుసుకోవచ్చు. అయితే ప్రస్తుతం వెబ్సైట్ ఇంకా పైలట్ ప్రాజెక్టులో ఉన్న నేపథ్యంలో పూర్తిస్థాయిలో తెలుసుకునేందుకు కాస్త సమయం పట్టే అవకాశం ఉంటుంది.

స్టెప్ బై స్టెప్ గైడ్: భూభారతి పోర్టల్‌లో ల్యాండ్ రికార్డ్స్ చెక్ చేయడం

స్టెప్ 1: ముందుగా భూభారతి కి సంబంధించిన అధికారిక వెబ్ సైట్లోకి వెళ్ళండి.

భూభారతి పోర్టల్ అధికారిక వెబ్‌సైట్ ఇదే.

h__p‹://bh;bhJrJ_Ü_elJ“DJ“J.Dú\Ü“

స్టెప్ 2: ఇప్పుడు సైట్ ఓపెన్ అయిన అనంతరం. మీకు అందులో హోమ్‌పేజ్ లో ల్యాండ్ డీటెయిల్స్, ఆప్షన్ కనిపిస్తుంది. దీనిని క్లిక్ చేయాలి.

స్టెప్ 3: ల్యాండ్ డీల్స్, ఆప్షన్ క్లిక్ చేసిన అనంతరం మీ భూమి ఎక్కడ ఉందో ఆ జిల్లా, మండలం, గ్రామం ఎంచుకోవాలి. లేదంటే, పట్టాదారు పాసుబుక్ నెంబర్, ఎంటర్ చేయడం ద్వారా కూడా మీ లాండ్ రికార్డ్స్ వివరాలు తెలుసుకోవచ్చు.

స్టెప్ 4: ఇప్పుడు మీ పట్టా నంబర్ లేదా సర్వే నంబర్ ఎంటర్ చేసి సెర్చ్ చేయవచ్చు.

మీ దగ్గర ఉన్న భూమి వివరాల ప్రకారం మీకు అనుకూలమైన ఆప్షన్ ఎంచుకుని, వివరాలు నమోదు చేయండి.

స్టెప్ 5: మీరు అందజేసిన వివరాల మేరకు మీకు సమాచారం లభిస్తుంది.

భూమి వివరాల్లో – యజమాని పేరు, భూమి పరిమాణం, లొకేషన్ విలేజి, మండల, డిస్టిక్, భూధార్ నంబర్, రిజిస్ట్రేషన్ వివరాలు, మ్యూటేషన్ స్టేటస్ వివరాలు కనిపిస్తాయి. మీరు దీనిని ప్రింట్ చేసుకోవచ్చు.

భూభారతి ప్రస్తుతం నాలుగు మండలాల్లో మాత్రమే పైలెట్ ప్రాజెక్టుగా అమలు అవుతోంది. కనక పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చిన అనంతరం మీకు వివరాలు కనిపించే అవకాశం ఉంది.

## కొలిమిగుండ్లలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు...

కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత బ్రీడ్స్ యూత్ అధ్యక్షుడు రవికుమార్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను బుధవారం నాడు నిర్వహించారు. ఈ వ్యాసరచన పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి బ్రీడ్స్ యూత్ సభ్యులు వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉసేనయ్య, బ్రీడ్స్ యూత్ సభ్యులు రవికుమార్, రామాచారి, కుమార్, వెంకటేష్, అన్వేష్, రాజేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ రెవెన్యూ సహాయకుల సమస్యలు పరిష్కారం చేయాలి
## జాయింట్ కలెక్టర్ ,వినతిపత్రం అందజేసిన వీఆర్ఏలు



బద్వేలు 2014 సంవత్సరం నుంచి గ్రామ సేవకులకు వేతనాలు పెంచలేదని వేతనాలు పెంచాలని వీఆర్ఏ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు మనోహర్ ,యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నాగేంద్ర వెంకటపతి , జిల్లా కోశాధికారి అశోక్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమణ, శివ,వెంకటసుబ్బయ్య లు విజ్ఞప్తి చేశారు. ఇచ్చే వేతనం ఏ మూలకు సరిపోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు .కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన వీఆర్ఏల సమస్య లు ఏ ఒక్కటి పరిష్కారం కాలేదు. రాష్ట్రంలో మంత్రులు ముఖ్యమంత్రులు మారుతున్నారు కానీ, వీఆర్ఏల కష్టాలు సమస్యలు తీర్చేవారు లేరని తెలిపారు.ప్రక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో వీఆర్ఏలకు పేస్కేలు ఇచ్చి ప్రభుత్వం ఆదుకుంటుంది. ఇక్కడ మన రాష్ట్రంలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని మంత్రులు అధికారులు చుట్టూ ప్రదక్షణాలు చేస్తున్న కనికరించడం లేదు. . చదువుకున్న వీఆర్ఏలు ఎప్పటికైనా వీఆర్వో ప్రమోషన్ వస్తుందని ఆశగా ఎదురు చూస్తున్నారని, ప్రభుత్వం మాత్రం ప్రమోషన్లు ఇవ్వకుండా నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. నామినీలుగా గా పని చేస్తున్న వారిని వీఆర్ఏలుగా గుర్తించడం లేదు. ప్రమోషన్ల కోసం ఎదురుచూస్తున్న వీఆర్ఏలకు వయోభారం పెరుగుతుంది. దళిత గిరిజన మైనార్టీ బడుగు బలహీన వర్గాలకు వీఆర్ఏల కుటుంబాలను ఆకలి బాధల నుండి ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాం. పెరిగిన ధరలకు అనుకూలంగా వీఆర్ఏలకు పేస్కేలు అమలు చేయాలని, అటెండర్ నైట్ వాచ్మెన్ ప్రమోషన్ల శాతాన్ని 70 శాతం కు పెంచాలని, అక్రమ డ్యూటీలను రద్దుచేసి, అర్హులైన వీఆర్ఏలకు అటెండర్ నైట్ వాచ్మెన్ గా ప్రమోషన్లు ఇవ్వాలని కోరారు.

# లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలి :: వైద్య ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్

జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలి
ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధిక ప్రసవాలు జరిగేలా కార్యాచరణ
ఆసుపత్రులలో వైద్య సిబ్బంది కొరత లేకుండా చూడాలి
టి.డయాగ్నస్టిక్ , టి.హబ్ సెంటర్ ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించాలి
సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పై రివ్యూ నిర్వహించిన ఆరోగ్యశాఖ కమిషనర్





**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్-16 (ప్రజాబలం ప్రతినిధి)** సిరిసిల్ల జిల్లా పరిధిలో లింగ నిర్ధారణ చేసే స్కానింగ్ సెంటర్ లపై కఠిన చర్యలు తీసుకోవాలనీ ఆరోగ్య శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ జిల్లా కలెక్టర్ మరియు వైద్య ఆరోగ్యశాఖ అధికారికి ఆదేశాలు జారీ చేశారు. బుదవారం ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ రాజన్న సిరిసిల్ల జిల్లా సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, సిరిసిల్ల వైద్య ఆరోగ్య శాఖ పని తీరు పై వైద్య అధికారులతో రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆరోగ్యశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, జిల్లాలోని స్కానింగ్ కేంద్రాల పనితీరు నిరంతరం పర్యవేక్షించాలని, ఆడపిల్లలు భ్రుణ హత్యలు జర్గకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పి.సి.ఎన్.బి యాక్ట్ సంబంధించి ఎప్పటికప్పుడు జిల్లా అడ్వైజర్ కమిటీ సమావేశాలు నిర్వహించాలని అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రులలో అత్యధికంగా ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అత్యవసరమైన పక్షంలోనే సి సెక్షన్ ఆపరేషన్లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో నూతన ఆసుపత్రుల ఏర్పాటుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో మాత్రమే జరగాలని అన్నారు. పి.సి.ఎన్.బీ యాక్ట్ అమలు జిల్లాలో కట్టుదిట్టంగా నిర్వహించాలని, నూతన స్కానింగ్ సెంటర్లు, పరీక్ష కేంద్రాల ఏర్పాటుకు కమిషనర్ అనుమతి తప్పనిసరని అన్నారు.జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్య సిబ్బంది మరియు మందుల కొరత రాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో అవసరాలకు అనుగుణంగా స్పెషలిస్ట్ డాక్టర్లను ఎప్పటికప్పుడు నియమించుకోవాలని, ప్రతి వ్యాధికి సంబంధించి అవసరమైన మందులు పూర్తి స్థాయిలో ప్రభుత్వం వద్ద అందుబాటులో ఉన్నాయని, అన్నారు.ప్రభుత్వ ఆసుపత్రుల వద్ద అందుబాటులో ఉన్న డ్రగ్స్ వివరాలపై వైద్య సిబ్బందికి అవగాహన కలిగి ఉండాలని, అందుబాటులో ఉన్న డ్రగ్స్ ను మాత్రమే రోగులకు ప్రిస్క్రైబ్ చేయాలని, రోగులు అనవసరంగా బయట ప్రైవేటుగా మందులు కొనాల్సిన అవసరం రావద్దని సంచాలకులు తెలిపారు. డ్రగ్స్ స్టాక్ వివరాలు కట్టుదిట్టంగా నిర్వహించాలని సంచాలకులు అధికారులను ఆదేశించారు.జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్స్ సేవల వివరాలను తెలుసుకున్నారు. ప్రతి ప్రభుత్వ ఆసుపత్రి నుంచి శాంపిల్స్ సేకరించి డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రేడియాలజీ విభాగానికి సంబంధించి కూడా పరీక్షల నివేదికలు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. ప్రతి ల్యాబ్ టెక్నీషియన్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉంటూ అవసరమైన సేవలు సమర్ధవంతంగా అందించేలా చూడాలని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.రజిత, డా. లక్ష్మీ నారాయణ, డా. పెంచలయ్య, ప్రోగ్రాం ఆఫీసర్లు ,వైద్య అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఎన్ టి ఎస్ ఓ లో వేములవాడ శ్రీ చైతన్య విద్యార్థుల హవా.




**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహించిన ఐ ఎన్ టి ఎస్ ఓ పరీక్షలలో వేములవాడ శ్రీ చైతన్య విద్యార్థులు ప్రతిభ కనబరిచారు వారిలో 1) మొదటి బహుమతి ఆకుల వరుణ్ కార్తికేయ ( థర్డ్ క్లాస్ ),2) రెండవ బహుమతి మామిడిపల్లి హంసిని ( ఆరవ తరగతి), మరియు గంప మన్విత్ సాయి ( 9వ తరగతి ),3) మూడో బహుమతి ఆరేటి సరయు ( నాలుగవ తరగతి ),4) నాలుగో బహుమతి అన్నాడి నిత్య ( ఐదవ తరగతి ), పబ్బ శ్రావ్య( 8వ తరగతి ), మరియు ఆకుల హేమంత్( ఏడవ తరగతి),5) ఐదవ బహుమతి కొట్టాల మేధా రెడ్డి,( ఆరవ తరగతి), పల్లపు సృజన( 9వ తరగతి ), మరియు ముసుకు అశ్విక,( ఏడవ తరగతి), ఈ కార్యక్రమంలో శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాజు, అకాడమీ కోఆర్డినేటర్ ప్రవీణ్, ప్రిన్సిపాల్ సుధేష్ కుమారి, డిన్ అంజయ్య, సి బ్యాచ్ ఇంచార్జ్ అరుణ్, ప్రైమరీ ఇన్చార్జి ప్రవల్లిక, రజిత, ఫ్రీ ప్రైమర్ ఇన్చార్జ్ హరీష్, పి ఈ టి సుధాకర్, మారుతి, ఏవో సుదీర్, మరియు ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.

# వారంలోపు డీఎస్సీ నోటిఫికేషన్

విజయవాడ, ఏప్రిల్ 16, ఏపీలో ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ నోటిఫికేషన్ పై విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కీలక ప్రకటన చేశారు. మరో 5 రోజుల్లో ఆూఅ నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని మంత్రి లోకేష్ వెల్లడించారు. రాష్ట్ర వ్యాప్తంగా టీచర్ పోస్టుల కోసం ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న అభ్యర్థులకు 16,347 పోస్టుల ఆూఅ నోటిఫికేషన్ విడుదలపై మంత్రి లోకేష్ కీలక ప్రకటన చేశారు. సాధ్యమైనంత త్వరగా మెగా డీఎస్సీ నోటిఫికేషన్ రిలీజ్ చేస్తామన్నారు. ూఅ వర్గీకరణ ప్రక్రియ పూర్తైన తర్వాతే డీఎస్సీ నోటిఫికేషన్, టీచర్ పోస్టుల భర్తీపై ముందుకెళ్లామని ఆగడంతోనే ఆలస్యమైందని నారా లోకేష్ చెప్పారు. ఎస్సీ కమిషన్ రిపోర్టుపై ఏపీ క్యాబినెట్ ఆమోదం తెలిపిందని, 2 రోజుల్లో ఆర్డినెన్స్ ఇచ్చి ఆ తర్వాత నోటిఫికేషన్ ఇస్తామని మంత్రి లోకేష్ వెల్లడించారు.

2,260 కొత్త టీచర్ పోస్టులకు ప్రభుత్వం అనుమతి

స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ పోస్టుల నియామకానికి సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్తగా 2,260 పోస్టులను క్రియేట్ చేస్తూ ఉత్తర్వులు సైతం జారీ చేసింది. 1,136 స్పెషల్ గ్రేడ్ టీచర్ (ఎస్జీటీ) పోస్టులు, 1,124 స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది ఈ ఖాళీలను డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ (ంఖ ఆూఅ) ద్వారా భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయం ద్వారా ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి దోహదం చేయనుంది. ఆటిజం, మానసిక వైకల్యం వంటి ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థులకు ఈ ప్రత్యేక ఉపాధ్యాయులు టీచింగ్ చేయనున్నారు. విద్యను బోధించడానికి వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా శిక్షణ సైతం ఇస్తుంది.

| జిల్లాలు | ఎస్‌జీటీ | స్కూల్ అసిస్టెంట్ పోస్టులు |
|---|---|---|
| అనంతపురం | 101 | 100 |
| చిత్తూరు | 117 | 82 |
| తూర్పుగోదావరి | 127 | 151 |
| గుంటూరు | 151 | 98 |
| వైఎస్ఆర్ కడప | 57 | 49 |
| కృష్ణా | 71 | 89 |
| కర్నూలు | 110 | 130 |
| నెల్లూరు | 63 | 44 |
| ప్రకాశం | 74 | 50 |
| శ్రీకాకుళం | 71 | 109 |
| విశాఖపట్నం | 59 | 52 |
| విజయనగరం | 45 | 66 |
| పశ్చిమ గోదావరి | 90 | 105 |

వైసీపీ హయాంలో ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదన్న లోకేష్

గత వైసీపీ పాలనలో ఒక్క డీఎస్సీ నోటిఫికేషన్ వేయలేదని, ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని మంత్రి నారా లోకేష్ ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాలలో పేర్కొన్నారు. గత 30 ఏళ్లలో టిడిపి హయాంలో 13 డిఎస్సీ నోటిఫికేషన్లు ఇచ్చి, వాటి ద్వారా ఏకంగా 1,80,272 టీచర్ పోస్టులను భర్తీచేసినట్లు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ లో సైతం 2014-19 కాలంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వంలో సైతం మూడు డిఎస్సీలు నిర్వహించి 16,701 టీచర్ పోస్టులను భర్తీచేసినట్లు పేర్కొన్నారు.

# గిన్నిస్ బుక్ రికార్డ్ సాధించిన సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థి



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 16** జమ్మికుంట పట్టణం లోని సెయింట్ జోసెఫ్ హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి జోయల్ మైక్ అరుదైన గౌరవం గిన్నిస్ బుక్ లో దక్కింది వివరాలలోకి వెళితే డిసెంబర్ 1, 2024లో నిర్వహించిన పియానో వాయించడంలో పోటీల్లో పాల్గొనడం జరిగింది. ప్రపంచ స్థాయిలో మ్యూజిక్ ప్రదర్శనలు లో భాగంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ లో స్థానం సంపాదించుకున్నారు. కీబోర్డ్ యొక్క సంగీత కళాకారుల బృందం గంటలో 1046 వీడియోలు అప్లోడ్ చేశారు. ప్రపంచ రికార్డు సాధించిన ఈ బృందంలో జోయల్ మెక్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా సెయింట్ జోసెఫ్ స్కూల్ కరస్పాండెంట్ సునీల్ కుమార్ మాట్లాడుతూ పట్టుదలతో కృషితో ఇటువంటివి సాధించవచ్చని చెప్పారు. జోయల్ మేక్ మాట్లాడుతూ పియానో వాయించడంలో ఎంతో కృషితో, పట్టుదలతో అలాగే మా తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సహకారంతో ఇది సాధించానని తెలియజేశారు.ఖ

# డిజిటల్ అరెస్ట్ అంటూ మహిళని మోసం

**హైదరాబాద్ప్రజాబలం ప్రతినిధి** ఏప్రిల్ 16,డిజిటల్ అరెస్టు పేరుతో రోజురోజుకు మోసాలు పెరిగిపోతున్నాయి. నీ మీద డ్రగ్స్ కేసులు నమోదయ్యాయి, చీటింగ్ కేసులన్నాయి. ఈడీ, సీబీఐ కేసు నమోదయింది అంటూ ఏదో ఒక సాకు చెప్పి సైబర్ నేరగాళ్లు లక్షల నుంచి కోట్ల రూపాయలు కొట్టేస్తున్నారు. ఓ మహిళా ప్రొఫెసర్ ను డిజిటల్ అరెస్ట్ పేరుతో భయపెట్టి ఆమె వద్ద నుంచి ఏకంగా కోటి 60 లక్షల రూపాయలు కొట్టేశారు. హైదరాబాదులో జరిగిన ఈ ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మల్కాజ్గిరికి చెందిన 78 ఏళ్ల రిటైర్డ్ మహిళ ప్రొఫెసర్ కు ఇటీవల వాట్సాప్ వీడియో కాల్ వచ్చింది. తాము ఢిల్లీ సైబర్ క్రైమ్ పోలీసులమని పరిచయం చేసుకున్న సైబర్ నేరగాళ్లు.. మనీలాండరింగ్ అభియోగాలతో నీమీద కేసు నమోదయింది అని చెప్పారు. తనకు అలాంటి వాటితో సంబంధం లేదని చెప్పినా వాళ్లు వినలేదు. ఈడీ కేసులో అనుమానితుల జాబితాలో మీ పేరు ఉంది, సిబిఐ అధికారులు మీకు ఫోన్ చేస్తారని చెప్పి ఫోన్ పెట్టేశారు. ఆ తర్వాత మరో వ్యక్తి మహిళా ప్రొఫెసర్ కు కాల్ చేసి, తను సీబీఐ అధికారిని పరిచయం చేసుకున్నాడు. ఇంటర్నేషనల్ మనీలాండరింగ్ లో ఈడీ కేసులో అనుమానితుల జాబితాలో మీ పేరు ఉందని త్వరలో పాస్‌పోర్టు రద్దు చేస్తాం. మీరు విదేశాలకు వెళ్లే అవకాశం ఉండదని రిటైర్డ్ మహిళా ప్రొఫెసర్ ను తను బెదిరించాడు. బ్యాంకు వివరాలు, ఆధార్, పాన్ కార్డు వివరాలు ఇస్తే లావాదేవీలు చెక్ చేసి.. సంబంధం లేదని తేలితే కేసు నుంచి పేరు కలిగిస్తామని చెప్పారు. వారి మాటలు నమ్మిన రిటైర్డ్ ప్రొఫెసర్ అన్ని వివరాలు ఇచ్చారు. తనకు కోటి రూపాయలు ఇస్తే పునర్తాధికారులతో మాట్లాడి ఎఫ్ఐఆర్ నుంచి ఆమె పేరు తొలగిస్తామని, లేకపోతే పాస్పోర్టు రద్దు అవుతుంది. అరెస్టు తప్పదని బెదిరించారు. తన బ్యాంకు ఖాతాలో ఉన్న కోటి రూపాయలను సైబర్ నేరగాడు చెప్పిన అకౌంట్ కు బదిలీ చేశారు. వరుస ఫోన్లో రావడంతో ఆమె ఇతరుల వద్ద 60 లక్షల రూపాయలు అప్పుగా తీసుకొని నెలరోజుల వ్యవధిలో ముట్టజెప్పారు.

ఇంత చేసినా తనమీద కేసుకొట్టి వేశారో లేదో.. వాళ్లు నిజంగా అధికారులేనా.. తాను మోసపోయానని గ్రహించి ఆమె సైబరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించారు. మనీ లాండరింగ్ కేసు నమోదయిందని బెదిరించి తన వద్ద నుంచి ఒక కోటి 60 లక్షల రూపాయలు సైబర్ నేరగాళ్లు వసూలు చేశారని ఫిర్యాదు చేశారు. సిబిఐ డబ్బు డిమాండ్ చేసిందని బయట ఎవరికి చెప్పకూడదని, లేకపోతే కేసు తీవ్రత పెరుగుతుందని బెదిరించినట్లు రిటైర్డ్ మహిళా ప్రొఫెసర్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

## ఇన్ఫినిటీ మాల్ లో గేమ్ ఆన్ ప్లే జోన్ ప్రారంభం
## హాజరైన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ

**శేరిలింగంపల్లిప్రజాబలం ప్రతినిది** ఏప్రిల్ 16 : చిన్నారుల ఆటవిడుపు కోసం విభిన్న రకాల, వినోద భరితాన్ని పంచే ఆటలతో ఏర్పాటు చేసిన గేమ్ ఆన్ ప్లే ఏరియాను ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ముఖ్యఅతిథిగా హాజరై, స్థానిక ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, నిర్మాత రాక్ లైన్ వెంకటేష్, కార్పొరేటర్ ఉప్పల పాటి శ్రీకాంత్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వేసవి సెలవుల్లో పిల్లలకు ప్రత్యేక వినోదాన్ని అందించేందుకు గేమ్ ఆన్ ప్లే జోన్ ను చందానగర్ లో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తక్కువ ఛార్జీలతో అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉండేలా ప్లే జోన్ ను కొనసాగించాల్సిందిగా నిర్వాహకులను కోరారు. అనంతరం నిర్వాహకులు అభిలాష్, శ్రావ్యలు మాట్లాడుతూ.. చిన్న, పెద్ద వయస్సుతో సంబంధం లేకుండా అందరూ సందడిగా గేమ్స్ ఆడుకునేందుకు వీలుంది. వర్చువల్ గేమ్స్, బౌలింగ్, సాఫ్ట్ ప్లే, క్రికెట్, హ్యూమన్ క్లా, కార్నివాల్ గేమ్స్, డాషింగ్ కార్స్ గేమ్స్ అందుబాటులో ఉన్నాయి. వీటితోపాటు పుట్టినరోజు వేడుకలు, రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటాయి. ఈ కార్యక్రమంలో గేమ్ ఆన్ నిర్వాహకులు, డైరెక్టర్ బాబీ, నటులు సామ్రాట్, రోల్ రైడా, గాయత్రి భార్గవి, జనార్దన్ మహర్షి, తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపూర్- కొండ గావ్ అడవుల్లో ఎన్ కౌంటర్ ?

రాయిపూర్ ఏప్రిల్ 16 చత్తిస్ ఘడ్ రాష్ట్రంలోని నారాయణ పూర్ - కొండగావ్ అడవుల్లో ఈరోజు ఉదయం భారీ ఎన్కౌంటర్ జరిగినట్లు సమాచారం. నారాయణపూర్ సరిహద్దు అటవీ ప్రాంతంలో మావో యిస్టులు సంచరిస్తున్నట్లు పోలీసులకు సమాచారం అందింది, దీంతో భద్రత సిబ్బంది గాలింపు చేపట్టారు. అక్కడ మావోయి స్టులను గుర్తించిన పోలీ సులు కాల్పులు జరిపా రు.ఈ ఘటనలో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. కూంబింగ్ చేపడుతున్న భద్రత బలగాలపై మావో యిస్టులు కూడా ఎదురు కాల్పులకు దిగటంతో.. ఆ ప్రాంతం కాల్పుల మోతతో దద్దరిల్లి పోయింది. అయితే ప్రస్తుతం ఇంకా గాలింపు చర్యలు సాగుతున్నాయని బస్తర్ ఐజి సుందరరాజ్ తెలిపారు.

## యావత్ పోలీసు సిబ్బందికి సీఎం రేవంత్ రెడ్డి అభినందనలు

**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**అత్యుత్తమ పనితీరుతో తెలంగాణ పోలీసు శాఖ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి యావత్ పోలీసు సిబ్బందికి అభినందనలు తెలిపారు. 'ఇండియా జస్టిస్ రిపోర్ట్-2025' ప్రకారం, కోటి కంటే ఎక్కువ జనాభా ఉన్న 18 రాష్ట్రాలలో పోలీసింగ్ విషయంలో తెలంగాణ పోలీసు శాఖ మొదటి స్థానంలో నిలిచింది. టాటా ట్రస్ట్, సెంటర్ ఫర్ సోషల్ జస్టిస్, కామన్ కాజ్ వంటి ప్రఖ్యాత సంస్థలు రూపొందించిన ఈ నివేదికలో తెలంగాణకు గొప్ప గుర్తింపు దక్కడం రాష్ట్ర పోలీసుల కృషికి దక్కిన గౌరవమని, ఈ ఘనత రాష్ట్ర ప్రజలందరికీ గర్వకారణమని ముఖ్యమంత్రి అన్నారు.శాంతిభద్రతలు కాపాడడం, నేరాలను నియంత్రించడం, నేరస్థులపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు కేసుల నమోదులో పారదర్శకత చూపడం ద్వారా తెలంగాణ పోలీసులు రాష్ట్రంలో శాంతి, న్యాయం నిలబెట్టడంలో విజయవంతమయ్యారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. రాజీలేని కర్తవ్య నిర్వహణతో పోలీసులు ప్రజల్లో నమ్మకాన్ని పెంచారని, ప్రజా పాలనలో ఈ విజయం పోలీసు శాఖ సమిష్టి కృషి ఫలితమని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో మరిన్ని ఇలాంటి విజయాలను తెలంగాణ పోలీసులు సాధించాలని ఆయన ఆకాంక్షించారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా.



**అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అదిలాబాద్ జిల్లా బుదవారం భోరజ్ మండలం పూసాయి గ్రామంలో ఏర్పాటు చేయనున్న భూ భారతి రెవెన్యు సదస్సులో రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొననున్న సందర్భంగా బుధవారం మంత్రి పర్యటన ఏర్పాట్లను జిల్లా పాలనాధికారి రాజర్షి షా పరిశీలించారు.

రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ ను అందుబాటులోకి తీసుకువచ్చిన సందర్భంగా మంత్రి చే ప్రారంభించే భూభారతి సదస్సుకు అన్ని ఏర్పాట్లను పూర్తిచేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలనీ ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేస్తున్న కార్యక్రమానికి అన్ని మౌళిక వసతులు కల్పించాలని, పోలీస్ బందోబస్తు, తదితర ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలనీ అధికారులను ఆదేశించారు.



వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

భూ భారతి ఆర్ ఓ ఆర్ చట్టం అమలు పై %బ్రా% ద్వార ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అందుకు ప్రొజెక్టర్, స్క్రీన్ ఏర్పాట్లు, అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చర్యలు చేపట్టాలని అన్నారు.

కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, రెవెన్యూ డివిజనల్ అధికారి వినోద్ కుమార్, తహసిల్దార్, ఎంపిడిఓ, తదితరులు ఉన్నారు.

జిల్లా పౌర సంబంధాల అధికారిణి అదిలాబాద్ గారి చే జారీ చేయనైనది.

## మంత్రి సీతక్క జిల్లాలో పలు కార్యక్రమాలను ప్రారంభించనున్న సందర్భంగా ఏర్పాట్లను పర్యవేక్షించిన జిల్లా పాలనాధికారి రాజర్షి షా, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిణి ఖుష్బూ గుప్తా, అదనపు కలెక్టర్ శ్యామలాదేవి.



**అదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** అదిలాబాద్ జిల్లా బుధవారం ఈ సందర్భంగా మొదటగా ఇంద్రవెల్లి అమరవీరుల సభ ఏర్పాట్లను పరిశీలించారు.

1981లో జరిగిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన అమరవీరులకు ఏప్రిల్ 20 న ఏర్పాటు చేయనున్న అమరవీరుల సభ సందర్భంగా

అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

అనంతరం పోస్ట్ మెట్రిక్ బాలికల వసతిగృహం లో సైన్స్ ల్యాబ్ లంచ్ ఏర్పాట్లను పరిశీలించారు.

మావల గ్రామ పంచాయితీ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులను పరిశీలించి అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ASP కాజల్, సబ్ కలెక్టర్ యువరాజ్, ee, ట్రైబల్, ఛైర్మెన్ నాగోరావ్, అధికారులు, తదితరులు ఉన్నారు.

## నివాసులు తెలిపిన కో కొల్లలుగా సమస్యల వెల్లువ



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 16 ఏప్రియల్ 2025** గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున లాలమ్మ గార్డెన్స్ పరిసర ప్రాంతాలలో సందర్శించడం జరిగింది. స్థానిక మాజీ ప్రజా ప్రతినిదులేమో సమస్యలు లేవని చెపుతుండగా, ఈ సందర్భంగా స్థానిక నివాసులు కో కొల్లలుగా సమస్యల వెల్లువ వివరాలు వెల్ల బుచ్చినారు. అందులో భాగంగా ఆస్తి పన్ను కట్టడానికి ఎవరూ వ్యతిరేకం కాదు కానీ పెంచిన విధానాన్ని ప్రతి ఒక్కరు దుయ్యబడు తున్నారు, ఈ మధ్య కాలంలో ప్రజలకు నేరుగా కానీ వార్త పత్రికల ద్వారా కాని తెలియ పరుచకుండా కనీసం కౌన్సిలర్ల ద్వారా కౌన్సిల్లో చర్చ చేయకుండా ఇంటి పన్ను పెంచడం దారుణమని ఇట్టి విధానాన్ని ప్రతి ఒక్కరూ ప్రశ్నిస్తున్నారు. పైగా సరియైన సమాచారం ఇవ్వక పోగా ఏ ఆధారము పరిగణలోకి తీసుకొని కొంత మందికి ఆస్తి పన్ను పెంచి మరి కొంత మందికి అసలు పెంచక పోవడం విడ్డూరమని వివరణ అడిగితే మున్సిపాలటి అధికారుల నుంచి అసలు స్పందనే లేదని ఆవేదన పడ్డారు. రోడ్ల నిర్మాణం చేపట్టినప్పుడు డ్రైనేజీ వ్యవస్థ ఇంజనీర్ అజమాయిషీలో జరగాలి అందుకు భిన్నంగా కేవలం కాంట్రాక్టర్ల బాగు కోసం వేసినట్టు, వారికి లబ్ధి చేకూరే విధముగా అజమాయిషీ లేకుండా డ్రైనేజీ వ్యవస్థ పైపులైన్ కొత్తగా వేయడం జరిగినదనీ, సరియైన పద్ధతి ప్రకారం వేయలేదని, భిన్న రీతిలో ఏర్పరిచిన కారణంగా రోడ్డు నంబర్ 4 లోని ఇందు ఆర్కేడ్ అపార్ట్మెంట్ కూడలి వద్ద చిన్న పాటి వర్షానికే వరద నీరు ఇండ్లలోకి వస్తున్నవని తద్వారా లిఫ్ట్ గుంతలలోకి కూడా నీరు చేరి నివాసితులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదనతో తెలియ పరచినారు. ఈ ప్రాంతంలో మంచి నీటి సరఫరా ఒక సమయానికి పద్ధతి ప్రకారం విడుదల చేయడం లేనందున తీవ్రంగా నీటి ఎద్దడి ఉన్నదనీ మరియు వీరికి హైదరాబాద్ వాటర్ వర్క్స్ వారి ట్యాంకర్స్ సదుపాయం కూడా సరిగ్గా లేదని తెలుపుతు ఈ కారణంగా ప్రైవేట్ ట్యాంకర్ల మీద ఆధార పడుతున్నామని తెలిపారు. సన్నపాటి ఇరుకు సందుల్లోనీ ఇండ్లకు తగులుతూ 11 కే.వి విద్యుత్ శక్తి వైర్లు వెళ్ళడం వలన ప్రమాదాలు జరుగక ముందే ప్రత్యాయముగ బంచ్ కేబుల్ వేసి ప్రజలకు మేలు చేయాలని, వేళా పాలా లేకుండా కరెంట్ కట్టింగ్లతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారని వివరించినారు. ఇకపోతే వీధి కుక్కలతో పిల్లలు పెద్దలు భయ బ్రాంతులకు గురౌతున్నారని కావున వాటికి స్టెరిలైజేషన్, వాక్సినేషన్ చేయడం వలన కొంత మేర ఉపశమనం కలుగుతుందని తెలిపినారు. వీధిలో వ్యర్థ పదార్థాలను సమయానికి తీసుకెళ్ళ నందువలన కుప్పి తొట్టిల్లా జమ కూడి దోమలతో పిల్లలు పెద్దలు అనారోగ్యాలతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్టు తెలిపినారు. పై విషయాలలో సంబంధిత అధికారులు స్పందించి స్థానికుల సమస్యలను పరిష్కరించాలని భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, గుట్ట మీది నరేందర్, అందే లక్ష్మణ్ రావు, బుద్ధోలు బాబు, సంఘం శ్రీకాంత్, శ్రీనివాస్ చారి, యాలాల కిరణ్, భాను చందర్, సుమనళిని, బొడ్డు శ్రీధర్, రాజు తదితరులు కోరడమైనది.

## కంకర వేశారు రోడ్డు వేయడం మరిచారు

## ఈ రోడ్డుపై ప్రయాణించాలంటే జంకుతున్న జనం



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 16,(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం లోని పలు మండల గ్రామాలకు వెళ్లాలంటే ఆ రహదారుల వెంబడి ప్రయాణికులు ప్రయాణించాలంటే రహదారులన్నీ అనంతలో కలకనే చెప్పుకోవచ్చు, ఎందుకంటే గత (బిఆర్ఎస్ )ప్రభుత్వం పదేళ్లు తెలంగాణ రాష్ట్ర పరిపాలన చేసినప్పటికీ, ఈ నియోజకవర్గంలోని ఎక్కడ కూడా రోడ్ల పరిస్థితి పట్టించుకున్న పాపాన పోలేదు, ఎన్నో పత్రికలలో ఎన్నోసార్లు రోడ్ల గురించి వార్తలు వచ్చిన, అప్పటి ఎమ్మెల్యే రోడ్ల గురించి పట్టించుకున్న పాపాన పోలేదు, దీంతో వాహనదారులు ప్రయాణికులు చాలా ఇబ్బందులకుగురి కావాల్సి వచ్చింది, ముఖ్యంగా జాతీయ రహదారి 161, నుండి సంగుపేట ఇటిక్యాల ముదిమాణిక్యం మీదుగా పోచారం వెళ్లాలంటే రోడ్లు మొత్తం గుంతల మయమై వాహనదారులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సి వచ్చింది, తర్వాత ఇప్పుడు ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం, ఆందోల్ నియోజకవర్గం నుంచి ప్రాతినిథ్యం వహిస్తున్నటువంటి విద్యా వైద్య ఆరోగ్య సంక్షేమ శాఖ మంత్రి, దామోదర రాజనర్సింహ చొరవతో, ఈ నియోజకవర్గంలోని వివిధ మండలల గ్రామాలకు వెళ్లే రహదారులకు నిధులు కేటాయించి, పనులు ప్రారంభించారు, కానీ ఈ జాతీయ రహదారి 161, సంగుపేట్ పోతిరెడ్డిపల్లి చౌరస్తా ఇటిక్యాల ముది మాణిక్యం నుండి పోచారం వైపు వెళ్లే రహదారి గుంతల మయంగా ఉన్నా రోడ్డును, జెసిబి తో లెవెల్ చేస్తూ నాలుగు ఐదు నెలల క్రితం కంకర వేసి రోడ్డు రోలర్లతో తొక్కించి వదిలేశారు, ఈ కంకర మీద డాంబర్ రోడ్డు వేయక పోవడంతో ముది మాణిక్యం గ్రామానికి చెందిన సుద్ద లారీలు ఇటిక్యాల గ్రామ శివారులోఉన్నటువంటి ఎమ్మెస్ స్పిరిట్ కంపెనీ యొక్క భారీ లోడుతో ఉన్న వాహనాలు, ఈ రహదారి వెంబడి వెళ్తుంటే ఈ భారీ వాహనాల వెనుక రోడ్డుపై ఉన్నటువంటి డస్ట్ ( దుమ్ము) విపరీతంగా రోడ్డు కనిపించకుండా వాహనాల వెనుక వస్తుండడంతో ఆటోలో ప్రయాణించే ప్రయాణికులు, బైకులపై వెళ్లే ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతూ ఈ వాహనాలు వెళ్లేటప్పుడు రోడ్డు కనిపించక రోడ్డుపైన ఉన్నటువంటి కంకర రాళ్లు వచ్చి తగలడంతో ఈ దుమ్ము కలలోకి పోయి కిందపడి ప్రయాణికులు గాయాలపాలై ఆసుపత్రులకు లక్షలువెచ్చించుకుంటున్నారు రోడ్డుపైన కంకర వేసి నాలుగైదు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు డాంబర్రోడ్డువేయకపోవడంతో ఈ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కావున ఇప్పటికైనా దీనికి సంబంధించిన(ఆర్ అండ్ బి) అధికారులు మంత్రి దామోదర్ రాజనర్సింహ వెంటనే స్పందించి ఈ రోడ్డు వేయించాలని వాహన చోదకులు ప్రయాణికులు వివిధ గ్రామాల ప్రజలు కోరుతున్నారు...

## కళ్యాణ లక్ష్మి షాదీముబారక్ చెక్కుల పంపిణీ



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 16( ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా,అందోల్ నియోజకవర్గం లోని మునిపల్లి మండల కేంద్రంలో, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఆదేశానుసారం, 30 గ్రామాల 44 మంది లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి, మరియు షాదీ ముబారక్, చెక్కులను, రాయకోడు, మునిపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్, మంతూరి సుధాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిల్లోడి సతీష్, వీరి ఆధ్వర్యంలో ఎమ్మార్వో గంగాభవాని, సమక్షంలో చెక్కులను అందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రామ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి పాండు, కాంగ్రెస్ పార్టీ యువజన కాంగ్రెస్ నాయకులు, వివిధ గ్రామాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు....

## మంచిర్యాల ఐటీ ఆఫీస్ వద్ద ధర్నా

### కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఉండీ ద్వారా సోనియాగాంధీ మీద కక్షపూరితంగా ఇబ్బంది పెడుతున్నారని డిసిసి అధ్యక్షురాలు కోక్కిరాల సురేఖ ప్రేమ్ ప్రేమ్ సాగర్ రావు








**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 16 :** ఏఐసీసీ,టీపిసిసి పిలుపు మేరకు మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు ఆదేశాల మేరకు నేషనల్ హెరాల్డ్ విషయంలో కక్ష పూరితంగా ఏఐసీసీ అగ్ర నేతలు సోనియా గాంధీ,రాహుల్ గాంధీ పేర్లను ఛార్జ్ షీట్ లో చేర్చడాన్ని నిరసిస్తూ బుధవారం రోజున మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని ఐటీ ఆఫీస్ వద్ద మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ,కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు ధర్నా చేయడం జరిగింది.బుధవారం ఈ సందర్భంగా జిల్లా డీసీసీ అధ్యక్షురాలు సురేఖ మాట్లాడుతూ...కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఈడీ ద్వారా సోనియా గాంధీ,రాహుల్ గాంధీ మీద బీజేపీ నాయకులు రాజకీయ కక్షపూరితంగా ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి,జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర ప్రాంతియ రవాణా సంస్థ మెంబర్ అంకతి శ్రీనివాస్,డిసిసి ఉపాధ్యక్షుడు చింతల అశోక్,మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్,లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్,మండల అధ్యక్షుడు పింగళి రమేష్,మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ తోట మోహన్,మాజీ సర్పంచ్ లు, వార్డ్ మెంబర్,మాజీ కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,మహిళా నాయకురాలు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు..

## ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 16 :** మంచిర్యాల నియోజకవర్గం లోని మంచిర్యాల కార్పోరేషన్ పరిధిలోని ఎమ్మెల్యే నివాసం వద్ద మంచిర్యాల నియోజకవర్గంలోని ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది.బుధవారం ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మంచిర్యాల నియోజకవర్గంలోని కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు 253 మంది లబ్ధిదారులకు 2,54,04,435/- రూపాయల చెక్కులను మరియు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు 345 మంది లబ్దిదారులకు1,17,22,500/- రూపాయల చెక్కులను అందజేసినట్లు తెలుపారు. ఈ కార్యక్రమంలో టి.పి.సి.సి,జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర ప్రాంతియ రవాణా సంస్థ మెంబర్ అంకతి శ్రీనివాస్,డిసిసి ఉపాధ్యక్షుడు చింతల అశోక్,మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్,లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్,మండల అధ్యక్షుడు పింగళి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు,మాజీ ఎంపీటీసీ ముత్యాల శ్రీనివాస్ తోట మోహన్,మాజీ సర్పంచ్ లు,వార్డ్ మెంబర్,మాజీ కౌన్సిలర్స్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్యకర్తలు సంబంధిత అధికారులు,నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్ని ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు.. మాధవరం కృష్ణారావు



**కూకట్పల్లి (ప్రజా బలం)ఏప్రిల్ 16 :** కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు క్యాంప్ కార్యాలయానికి నియోజకవర్గానికి చెందిన మహిళలు వచ్చి తమ గోడు వెళ్ళబోసుకున్నారు. ముఖ్యంగా నియోజకవర్గంలో మంచినీరు అందక చాలా ఇబ్బంది పడుతున్నామని గత పదేళ్ల కాలంలో మంచినీటికి ఎప్పుడు ఇబ్బంది పడిన దాఖలాలు లేవని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు బిందెలతో ఏ విధంగా ఎదురు చూడాల్సిన పరిస్థితి ఉందో ఇప్పుడు అలాగే ఉందని. అంతేకాకుండా ప్రభుత్వం మంచినీరు సరఫరా చేయక, తమ బోరులు వేసుకుంటే అవి కూడా తీసుకెళ్లిపోయి అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తున్నారని తాము ఎలా బతకాలని విలపించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రజలకు కనీసం మంచినీళ్లు కూడా అందనీయకుండా వారిపై ఈ విధంగా అక్రమంగా కేసులు పెట్టి వేధించడం ఎంతవరకు సబబుఅని వారికి మంచినీరు ఇవ్వక వారు వేసుకున్న బోర్లను తీసుకెళ్లిపోయి మీరేమో నీళ్ల ట్యాంకులను బయటకు అమ్ముకుంటారని అధికారులు పై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇదే పరంపర కొనసాగితే మంచినీటి సరఫరా కార్యాలయం ముందు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాల్సిన పరిస్థితి వస్తుందని తక్షణమే ఇటువంటి చర్యలు ఉపసంహరించుకోవాలని ప్రజలకు ఏమాత్రం ఇబ్బంది కలిగినా ఊరుకునే ప్రసక్తే లేదని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హెచ్చరించారు.

## హనుమాజీపేటలో కళ్యాణ లక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** బుధవారం రోజున వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ చేయడం జరిగింది. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక పేద మధ్య తరగతి కుటుంబాలకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ లబ్ధిదారులకు ఇంత తొందరగా చెక్కుల పంపిణీ చేయడం, ఎల్ ఓ సి లు ఇప్పించడం, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కె దక్కిందని వేములవాడ రూరల్ మండలం ప్రజల తరఫున ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎల్ఓసి తొందరగా అందుకున్న లబ్ధిదారులు రేకులపల్లి సిద్ధార్థ రెడ్డి, తీపి రెడ్డి రామ్ రెడ్డి, వికృర్తి కవిత, గొర్రె రఘు అనే లబ్ధిదారులకు తొందరగా చెక్కులు మంజూరు చేసి పంపిణీ చేయడం జరిగింది అని వేములవాడ రూరల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళావరణం శ్రీనివాస్, తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. జిల్లా ఉపాధ్యక్షులు సంఘ స్వామి యాదవ్, బీసీ సెల్ అధ్యక్షులు వంగపల్లి మల్లేశం, మండల ఉపాధ్యక్షులు బత్తిని ఎల్ల గౌడ్, డైరెక్టర్ మానుపాటి పరుశరాములు, సోషల్ మీడియా చిలుక ప్రభాకర్, మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అదిల్ పాషా, బాలసాని శ్రీనివాస్ గౌడ్, కాతం శారదా కిరణ్, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## హబ్సిగూడ కాంగ్రెస్ నేత విజ్ఞప్తి: రాజీవ్ యువ వికాసంలో బీసీలకు ప్రాధాన్యత కల్పించాలి



హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరిపే పవన్ కుమార్ వంజరి మంగళవారం బీసీ కార్పొరేషన్ ఫైనాన్స్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు రాజీవ్ యువ వికాసం కార్యక్రమంలో బీసీ వర్గాలకు మరింత ప్రాధాన్యత కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

పవన్ కుమార్ వంజరి మాట్లాడుతూ, రాష్ట్రంలోని బీసీ యువత ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి రాజీవ్ యువ వికాసం వంటి పథకాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అయితే, ఈ పథకంలో బీసీలకు కేటాయింపులు పెంచితే మరింత మంది నిరుద్యోగయువతకు లబ్ధి చేకూరుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బీసీల సంక్షేమం కోసం ఇలాంటి పథకాలు తీసుకురావడం ఎంతో సంతోషాన్ని కలిగిస్తోందని పవన్ కుమార్ పేర్కొన్నారు. పాల్గొన్న సభ్యులు కరిపే మల్లేష్ వంజరి, రాఘవేంద్ర, శ్రీకాంత్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభ వాల్ పోస్టర్ వేసిన ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ కి ప్రజల ఆశీర్వాదం ఉంది సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి లో ఈ నెల 27వ తేదీన జరిగే రజతోత్సవ భారీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ ను సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ వేశారు,సంగారెడ్డి జిల్లా నుంచి గులాబీ దండు వేలాదిగా కదం తొక్కలని బిఆర్ఎస్ పార్టి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పిలుపునిచ్చారు,కేసీఆర్ బహిరంగ సభతో దేశ రాజకీయాల్లో చర్చ జరుగుతుంది,అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తుంది,ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన బి అర్ ఎస్ సిద్ధంగా ఉంది బిఆర్ఎస్ ను ఆశీర్వదించడానికి ప్రజలు కూడా సిద్ధంగా ఉన్నారు అని అన్నారు,కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, చింత సాయినాథ్, పట్టణ కార్యదర్శి నర్సింలు, మండల అధ్యక్షులు చక్రపాణి, విఠల్ ,కార్యదర్శి గోవర్ధన్, మల్లేశం, మల్ల గౌడ్, శ్రవణ్ రెడ్డి, ప్రేమనందం, విఠల్, షఫీ తదితరులు పాల్గొన్నారు.

## సాధ్యం కాని అమీలు ఇచ్చి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తుంది

ఎద్దు ఏడిసిన వ్యవసాయం రైతు ఏడిసిన రాజ్యం ఎక్కడ పరాం ముట్టలేదు

చివరి గింజ వరకు మద్దతు ధర ఇచ్చి ప్రభుత్వం కొనుగోలు చేయాలి

సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 16(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇస్మాయిల్ ఖాన్ పెట్ లో యాసంగి (రబి) వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంగారెడ్డి శాసనసభ్యులు చింతా ప్రభాకర్ ప్రారంభించారు,అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కేసీఆర్ ప్రాణాలు సైతం లెక్క చేయకుండా తీసుకొచ్చిన తెలంగాణను సాధ్యం కాని అమీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం మొండి చెయ్యి చూపిస్తుంది,కాంగ్రెస్ ప్రభుత్వం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని ఊరించి ఉసూరుమనిపించింది,ఆంక్షలు లేకుండా పూర్తి స్థాయిలో రైతు రుణమాఫీ చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండ చర్యలు చేపట్టి ధాన్యం కొనుగోళ్ళు చేయాలని,ఒక ధాన్యం గింజ తడవకుండా వారికి అవసరైన టార్పాలిన్లు, ధాన్యం సేకరణకు అవసరమైన గోనె సంచులు అందుబాటులో ఉంచాలి,అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వరి ధాన్యానికి మద్దతు ధరతో పాటు క్వింటాలుకు అదనంగా 500 రూపాయలు ఇస్తామని ప్రకటించింది ప్రకటించిన విధంగానే దొడ్డు రకం ధాన్యానికి కూడా బోనస్ ఇవ్వాల్సిందే కాంగ్రెస్ పార్టీ తాము అధికారంలోకి వస్తే కౌలు రైతులకు సైతం రైతు భరోసా పథకాన్ని వర్తింపజేసి ఎకరానికి 7,500 చొప్పున ఏడాదికి రూ.15 వేలు అందజేస్తామని ప్రకటించిందని ప్రకటించిన విధంగానే వెంటనే కౌలు రైతులకు భరోసా అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు,కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ పట్నం మాణిక్యం, మాజీ సిడిసి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి,యాదగిరి, మాజీ జడ్పీటీసీలు కొండల్ రెడ్డి, మనోహర్ గౌడ్,గోనెల రఘు, మండల పార్టీ అధ్యక్షులు చక్రపాణి, విఠల్, డైరక్టర్ లు ఉన్నారు.

### ఆటో బోల్తా..మహిళా కూలీ మృతి

సూర్యాపేట జిల్లా, ఆత్మకూర్ మండలంలోని కోటపహాడ్ వద్ద రోడ్డుప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో ఒక మహిళ స్పాట్ లోనే మృతి చెందగా.., పలువురికి గాయాలు అయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్ లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు

# బిజేపీ పార్టీని గద్దె దించడం కాయం: వి. హనుమంత్ రావు



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:**బుధవారం నాడు హైదరాబాద్ లోని బషీర్‌బాగ్‌లోని ఇ డీ ఆఫీస్ ముందు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మాజీఎంపీ కాంగ్రెస్ సీనీయర్ నాయకులు వి. హనుమంత్ రావు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గోన్న కుటుంబం భారతదేశం కోసం ప్రాణాలనర్పించిన కుటుంబం పై ప్రభుత్వం కక్షగట్టి ఈడీ సీబీఐ పేరిట వేదించడం ప్రజలు గమనిస్తున్నారు.త్వరలోనే బిజేపీ పార్టీని గద్దె దించడం కాయం అని అన్నారు.

ఈ కార్యక్రమం లో తెలంగాణా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు సునీతరావ్ మాజీఎంపీ



కాంగ్రెస్ సీనీయర్ నాయకులు వి. హనుమంత్ రావు , కార్పొరేటర్ విజయ రెడ్డి గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు బద్దం సతీష్ గౌడ్. సుభాష్ లడ్డు, నగేష్, ఇఫతేఖర్, ఆరీఫ్, చెతనే, బద్రీనాథ్. శ్రీకాంత్ యాదవ్, చిట్టీ మరియు పెద్ద ఎత్తున పార్టీ నాయకులు పాల్గొన్నారు

## ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ, మహేష్ బి గితే. పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించి బాధితులకు నమ్మకం, భరోసా కల్పించాలి.





**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఇల్లంతకుంట, ( ప్రజా బలం),** బుధవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ను ఎస్పీ సందర్శించి, పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్కు సంబంధించిన రికార్డులను, పోలీస్ స్టేషన్ పరిధి గ్రామాలతో పాటు గతంలో జరిగిన సంఘటనల వివరాలు, ఎలాంటి సమస్యలు ఉన్నాయి, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న కేసుల వివరాలు, పెండింగ్ కేసుల వివరాలతో పాటుగా సిబ్బంది నిర్వహించే విధుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎంత మంది రౌడీషీటర్లు ఉన్నారు, వారిని ఎలా తనిఖీ చేస్తారని అడిగి తెలుసుకున్న జిల్లా ఎస్పీ.

అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల ఫిర్యాదులపై తక్షణమే స్పందించి, వారి సమస్యలను తెలుసుకొని, చట్ట పరిధిలో సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పెట్రోలింగ్ సమయంలో తప్పనిసరిగా రౌడీ, హిస్టరీ షీటర్ లతోపాటు అనుమానిత వ్యక్తులను తనిఖీ చేస్తూ వారి ప్రస్తుత స్థితిగతులపై ఆరా తీయాలని, మత్తు పదార్థాలపై, సైబర్ నేరాలపై ముమ్మరంగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతూ కట్టడి చేయాలన్నారు. అధికారులకు, సిబ్బందికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అని, ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ఎస్పీ సూచించారు.

ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్ ఆవరణలో వివిధ రకాల పండ్ల మొక్కలు ఏర్పాటు చేసిన తోటకు బిందు సేద్యం ప్రారంభించి, ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, మొక్కలు మానవ జీవకోటికి ప్రాణాధారమని, ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా నాటిన మొక్కలను కచ్చితంగా రక్షించాలని తెలిపారు.

ఎస్పీ వెంట డిఎస్పి చంద్రశేఖర్ రెడ్డి, సీఐ మొగిలి, ఎస్సై శ్రీకాంత్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఉద్యమకారుల ప్లీనరీ సమావేశమును విజయవంతం చేయండి, రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి,



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** తెలంగాణ ఉద్యమకారుల, ఉద్యమ కళాకారుల వివిధ విభాగాల రాష్ట్ర స్థాయి ప్లీనరీ సమావేశం 21-04-2025 సోమవారం రోజున సికింద్రాబాద్ సీతాఫల్ మండి జిహెచ్ఎంసి ఫంక్షన్ హాల్ నందు జరుగు ప్లీనరీ సమావేశంలో 33 జిల్లాల ఉద్యమకారుల, ఉద్యమ కళాకారులు అందరు పాల్గొని విజయవంతం చేయగలరని రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి, ఉత్తర తెలంగాణ ఉద్యమకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డురాములు తెలియజేశారు. రాష్ట్ర కన్వీనర్ ఎల్ల పోశెట్టి మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరం అధ్యక్షుడు డాక్టర్ చీమ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు 33 జిల్లాల అధ్యక్షులు, కన్వీనర్ల, కో కన్వీనర్ల, కోఆర్డినేటర్ల, మండల అధ్యక్షులు, కన్వీనర్లు పట్టణాల గ్రామ అధ్యక్షులు కన్వీనర్లు, కో కన్వీనర్లు మహిళా కళాకారునిలు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అలాగే జిల్లాలోని కళాకారులు అందరితో కలిసి ప్లీనరీ గోడ పత్రికలను ఆవిష్కరణ చేసి అన్ని జిల్లాలలోని కళాకారులు పాల్గొన చేసి సమావేశం నిర్వహించి రాష్ట్రస్థాయి ప్లీనరీ సమావేశం విజయవంతం చేయుటకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు.




## కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.





**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** పేదల సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని ప్రభుత్వవిప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం రోజున వేములవాడ మండల పరిషత్ కార్యాలయంలో వేములవాడ అర్బన్, టౌన్, వేములవాడ రూరల్ మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ఎల్ ఓ సి చెక్కులను లబ్ధిదారులకు వేములవాడ శాసనసభ్యుల చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ఎవరు ఊహించని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు, పేద, ధనిక అనే తేడా లేకుండా అందరికీ సన్న బియ్యం అందజేస్తుంది అన్నారు. పేదలకు సన్నబియ్యం అందిస్తుంటే బిజెపి నాయకులు కేంద్రం ద్వారా ఇస్తున్నామని గొప్పలకు పోతున్నారని, కేంద్రం ద్వారా సన్నబియ్యం అందిస్తే ఇతర రాష్ట్రాల్లో ఎందుకు సన్న బియ్యం ఇవ్వడం లేదని ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బిజెపి నాయకులను ప్రశ్నించారు. బిజెపి నాయకులు గొప్పలు చెప్పడం అని అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, అర్బన్ మండల అధ్యక్షుడు పిల్లి కనకయ్య, వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు వకులాభరణం శ్రీనివాస్, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వేములవాడ అర్బన్ ఎంపీడీవో మల్హోత్రా తో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న తెలంగాణ స్టేట్ ప్రెస్ అకాడమీ చైర్మన్, శ్రీనివాస్ రెడ్డి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని బుధవారం రోజున తెలంగాణ స్టేట్ ప్రెస్ అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి, టి యు డబ్ల్యూ జే స్టేట్ ( ఐజేయు ) అధ్యక్షులు విరాహత్ అలీలు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి రాజన్న ఆలయ అర్చకులు ఘనస్వాగతం పలికినారు. స్వామివారి దర్శనం అనంతరం అర్చకులు అద్దాల మండపంలో ఆశీర్వదించగా, రాజన్న ఆలయ ఈవో కె.వినోద్ రెడ్డి, స్వామివారి లడ్డు ప్రసాదం అందజేశారు.

వీరి వెంట స్థానిక జర్నలిస్టులు, మరియు ఆలయ ఏఈవోలు బ్రహ్మన్న గారి శ్రీనివాస్, జి.అశోక్ కుమార్, పర్యవేక్షకులు శ్రీనివాస్ శర్మ, ఆలయ ఇన్స్పెక్టర్ రాజేందర్, గొట్టం గిరి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com